21st March, 1980.
(Friday)
1 Chaitra, 1902 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS


| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 375 |
| Short Notice Question and Answer. | .. 389 |
| Matters Under Rule 329 : | |
| re : (1) Construction of a permanent Bridge on a Channel of Bhima River connecting Pedamuttevi and Vemulamada Villages of Divi Taluk. | .. 390 |
| re : (2) Suspension of Class-IV Employees (Security guards) by the Vigilance and Security Authorities of APSEB. | .. 391 |
| Calling Attention to Matters of Urgent Public Importance : | |
| re : (1) Non-Payment of Salary to the Staff of Local fund Dispensary of Peddapuram Samithi. | .. 395 |
| re : (2) Non-lifting of Sugar Quota for the month of January and February by the Dealers of Fair Price Shops of Bhongir. | .. 397 |
| re : (3) Appointment of illiterates as adult Education Teachers at Obulayapalle and other villages in Srikakulam District. | .. 400 |
| re : (4) Dharna notice by the Andhra Pradesh Engineering Workers Union | .. 401 |
| Papers Laid on the Table. | .. 404 |
| Government Resolutions : | |
| re : Election of representatives from State Legislature to serve on Railway Users' Consultative Committees. | .. 404 |


[Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1981

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker: | Sri D. Kondaiah Chowdary. |
| Deputy Speaker: | Sri K. Prabhakar Reddy. |
| Panel of Chairmen | 1. Smt. D. Indira. |
| | 2. Sri A. Eswara Reddy. |
| | 3. Sri K. Govinda Rao. |
| | 4. Sri N. Ganapati Rao. |
| | 5. Sri P. Goverdhan Reddy. |
| | 6. Sri K. B. Siddaiah. |
| Secretary: | Sri B. Sadasiva Reddy. |
| Joint Secretary: | Sri D. L. Narasimham. |
| Deputy Secretary: | Sri M. Ramanandha Sastry. |
| Assistant Secretaries | 1. Sri S. Purnananda Sastry. |
| | 2. Sri Md. Ghouse Khan. |
| | 3. Sri T. L. Balaram. |
| | 4. Sri M. Viswanatham. |
| | 5. Sri J. V. Ramana Murthy. |
| | 6. Sri P. Bashaiah. |
| | 7. Sri A. V. G. Krishna Murthy. |
| Chief Reporter | Sri Habeeb Abdur Rahman. |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.
# OFFICIAL REPORT

Twenty- Seventh Day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday the 21st March, 1980.

The House met at Half-past Eight of the Clock
(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS.

### Supply of Pure Murrah Calves to the Cattle Breeders

301—

*5760. (O) Q.— Sarvasri Nallapareddi Srinivasul Reddi (Venkatagiri) and B. Sitaramaiah (Shujatanagar):—Will the Minister for Animal Husbandry be pleased to state:

(a) whether it is a fact that pure Murrah calves are not available in Andhra Pradesh ;

(b) whether it is also a fact that the authorities of Aray Milk Colony at Bombay have refused to supply pure murrah calves to the cattle breeders in Andhra Pradesh ; and

(c) the steps taken by the Government of Andhra Pradesh and the A. P. Dairy Development Corporation to supply pure murrah calves to the cattle breeders on payment of cost ?

పశుసంవర్ధన శాఖ మంత్రి (శ్రీ బి. రామ్‌దేవ్):—(ఎ) కాదండీ.

(బి) అవునండీ.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

(సి) మన రాష్ట్రంలో ఏడు ప్రభుత్వ పశు సంవర్ధన క్షేత్రాలలో అసలైన ముర్రా జాతి బర్రెల పెంపకం జరుగుతున్నది. మిగులుగా వున్న ఆ జాతి బర్రె దూడలు నిర్ణీత వెలకుగాని, నియతకాలికంగా బహిరంగంగా జరిగే వేలం ద్వారా గాని రైతులకు సరఫరా అవుతున్నాయి. శ్రేణీకరింబడినవి, స్వచ్ఛమైనవి అయిన ముర్రా జాతి బర్రె దూడలను రైతుల నుండి కొని ప్రభుత్వ పశు సంవర్ధన క్షేత్రాలలో పోషించడం జరుగుతున్నది. అవి ఈడుకి వచ్చినపుడు రైతులకు సరఫరా అవుతాయి. పట్టణ ప్రాంతాలలో కూడ, రైతులకు చెందిన మంచి పాడి బర్రెలకు పుట్టిన మేలురకం దూడలు, వాటిని బాగా పోషించటంలో ఆసక్తి వున్న రైతులకు సరఫరా అవుతున్నాయి. సంకరజాతి కాని అసలైన బర్రెలను పెంపొందించే నిమిత్తం, ఆ జాతి దున్నల వీర్యం రాష్ట్రంలోని అన్ని కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలకు సరఫరా అవుతున్నది. వాటి తల్లుల పాలుకంటె ఎక్కువ పాలు ఇవ్వగల మేలురకం దూడలు కలగటానికి ఈ బర్రెలు ఉపయోగపడతాయి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— ఇప్పుడు వారు చెప్పే సెంటర్లలో గ్రేడెడ్ ముర్రా దూడలను యిస్తున్నారు. ప్యూర్ ముర్రా దొరకడం లేదు. డిపార్టుమెంటు యిచ్చిన ఇన్ఫర్మేషన్ సరియైనది కాదనుకొంటాను. నేను డిపార్టుమెంటు వారితో చర్చించాను. గ్రేడెడ్ ముర్రా దూడలను కూడ కేటిల్ బ్రీడర్స్‌కి వారికి వున్న 7 సెంటర్లలో యివ్వడంలేదు. ఈ దూడలు ఎవరికి అందుబాటు కావడములేదు. పాలు ఎక్కువ త్రాగుతాయని ఆ దూడలను చంపివేయడం జరుగుతున్నది. అందువల్ల ప్యూర్ ముర్రా సప్లయి చేస్తారా?

శ్రీ బి. రామదేవ్:—వారు చెప్పిన విషయం తెలుసుకొంటాను, మనవాసీ కేంద్రములో ప్యూర్ ముర్రాస్ వుంటాయి. గౌరవ సభ్యులు డిపార్టుమెంటు వారిని కలిసినట్లు తెలసినది. వారు సలహా యిస్తే వారితో మాట్లాడుతాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఆరే మిల్క్ కాలనీ నుంచి తయారు చేయించడం జరుగుతున్నది. తెలంగాణా, ఆంధ్ర, రాయలసీమ మూడు ప్రాంతాలలో ముర్రా దూడలను ప్రొడ్యూస్ చేసే సెంటర్లను స్టార్టుచేసే ఏర్పాటు చేస్తారా?

శ్రీ బి. రామ్‌దేవ్:— ఆరే మిల్క్ కాలనీ వారు మన డైరెక్టరుగారి లెటరుకు వ్రాసినది చదువుతాను. Reference your letter dated 31-8-1976 on the subject referred above. In this connection I am to state that this offiice used to supply the buffalo calves to different States under the schemes sponsored by the Government of India. The allocation of such calves was finalised by the Ministry of Agriculture, Government of India. The scheme is discontinued since the year 1971 and since then no buffalo calf was supplied to any State from Array Milk Colony. The Government of Maharashtra has now initiated a scheme to distribute buffalo calves to the milk producers co-operatives in the State. As such, it will not be possible to supply buffalo calves to Andhra Pradesh from Bombay.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (ఉయ్యూరు):—ఆరే మిల్క్ కాలనీ కాక పోతే కర్నూల్ నుంచి తెప్పించవచ్చు. ఎక్కడనుంచైనా సరే మంచి బ్రీడ్ తెప్పించి సప్లయి చేస్తారా ?

శ్రీ బి. రామ్‌దేవ్ :— పరిశీలన చేస్తాము.

Mr. Speaker:—Question No. 302 is postponed.

## Scarcity of Drinking Water in Mahabubnagar Town

303—

*5765 (Y)-Q-Sri K. Venkateswara Rao (Kollpur):— Will the Minister for Municipal Administration, Information & Public Relations be pleased to state:

(a) whether the Government have formulated any special scheme to meet the scarcity of drinking water in Mahabubnagar town;

(b) whether necessary arrangements for survey have been made; and

(c) whether funds will be allotted to implement the scheme?

మున్సిపల్ పరిపాలన, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి (శ్రీమతి బి. సరోజినీపుల్లారెడ్డి:)—(ఎ) కోయిలసాగరు రిజర్వాయరు వనరుగా, ప్రస్తుత వ్యవస్థను అభివృద్ధిపరచే పథకానికి తుదిరూపం ఇవ్వబడుతున్నది.

(బి) సర్వే పనులు పూర్తి అయ్యాయి.

(సి) ఈ పథకం 1978-83 మధ్యకాలిక ముసాయిదా ప్రణాళికలో చేర్చబడింది.

శ్రీ. కె. వెంకటేశ్వరరావు:—1971 జనాభా లెక్కల ప్రకారం మహబూబ్ నగర్ టౌన్ పోర్షపర్ జనాభా 63,795. ఫ్లోటింగ్ పాప్యులేషన్ 25 వేలు. మొత్తము లక్ష జనాభాకు ఆ పట్టణములో నీటి సప్లయి అవసరం. ప్రస్తుతము అందుబాటులో వున్న చెరువు కెపాసిటీ 7 లక్షల గాలన్లు మాత్రమే. ప్రస్తుత జనాభాను దృష్టిలో పెట్టుకొన్నపుడు 14 లక్షల గ్యాలన్ల నీటి కొరత ఏర్పడింది. ప్రతి సంవత్సరం వేసవిలో త్రాగునీటికి కటకట ఏర్పడుతున్నది. త్రాగునీటి తీవ్రతను గుర్తించకుండా ఇంకా సర్వే పనులు పూర్తి అయినాయి అని చెబుతున్నారు. కోయిల్‌సాగర్‌కి బదులు వేరే పథకం పరిశీలనలో వుందా?

శ్రీమతి బి. సరోజినీపుల్లారెడ్డి:—కోయిల్‌సాగర్ తప్ప వేరే పథకము కష్టము. మొన్ననే అంజనేయులుగారు యింకొక స్కీము యిచ్చారు. దానిని పరీక్ష చేయిస్తున్నాము. కోయల్‌సాగర్‌కి 4 కోట్లు అవుతుంది. మహబూబ్ నగర్ మునిసిపాలిటీ ఆర్థిక పరిస్థితి కష్టముగా వుందనే మాట వారికి తెలిసిన

విషయమే. 80 లక్షల గ్యాలన్ల నీరు వస్తుందని ఆంజనేయులుగారు చెప్పారు. ఇంతవరకు పరీక్ష చేయించినదానినిబట్టి 8 లక్షల గ్యాలన్ల నీరు వస్తుందని మా ఇంజనీర్లు చెప్పారు. పరీక్ష చేయిస్తున్నాము. మునిసిపాలిటీ ఎంత యివ్వగలదనేది ఒక తీర్మానమును పాస్ చేసి పంపించాలి. మునిసిపాలిటీ పంపితే ఎగ్జామిన్ చేయిస్తాను. వేసవిలో యిబ్బంది ఏర్పడుతున్నది. 2 లక్షల రూపాయలు యిచ్చాము. Even some bore-wells are going to be taken up. మున్సిపాలిటీలో ఫండ్స్ డెఫిషియెన్సీ వుంది. There is very little water available.... We are trying to put all efforts. Experts are trying to see what best can be done. హఠాత్తుగా నాలుగు కోట్ల రూపాయలు కావాలంటే గవర్నమెంటు ఇవ్వాలన్నా, ఎల్.ఐ.సి. ఇవ్వాలన్నా వారి తాహతు బట్టి ఆలోచించాలి. We have got to take all this into consideration. Government is seriously thinking. Only preliminary survey is being done.

8-40 a. m. శ్రీ కె. వెంకటేశ్వరరావు:—డిటైల్డ్ ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయించి త్వరితగతిని దీనిని పరిష్కరించటానికి ప్రభుత్వం వద్ద పథకం ఏమైనా వున్నదా?

Smt. B. Sarojini Pulla Reddy:—That is exactly what we are trying to do, but money is the problem.

Sri K. Venkateswar Rao:—You must find finances for the solution of the problem.

శ్రీ ఆంజనేయులు (మహబూబ్‌నగర్):—నేను ఇంతకుముందు మంత్రిగారికి ఒక మెమొరాండం సబ్‌మిట్ చేశాను. నేను ఇచ్చిన స్కీము ద్వారా రోజుకు 22 లక్షల గ్యాలన్‌ల నీరు సప్లయి అవుతుంది కనుక దానిపై చర్య తీసుకుంటారా?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి:—మొట్టమొదట వారి విషయమే చెప్పాను. The hon. Member, I think, has made a mistake there. That is why we have sent an Engineer. నిన్న మళ్లీ పంపించారు. ఇదివరకు ఒక ఇంజనీరును పంపిస్తే 8 లక్షల గ్యాలన్‌ల నీరు దొరుకుతుంది అని చెప్పారు. Again I am getting it examined thoroughly. We will see what amount of water will be available.

Certainly we will take action. If it is feasible, certainly we shall not leave it. After all, people's needs are more important to us.

(Question No. 304 Postponed.)

### Irregularities committed by Ex-Chairman of Chittoor Janata Bazar

305—

*5838 Q.—Sri N. P. Venkateshwara Choudary (Chittoor):—Will the Minister for Co-operation be pleased to state:

(a) whether any complaint was received by the Government regarding the grave irregularities in drawing T. A. bills by the ex-Chairman of Chittoor Janata bazar;

(b) whether it is also a fact that the Chairman and another Director have drawn T.A. for 30th February 1976 even though February does not have 30 days; and

(c) if so, the action taken by the Government in the matter?

సహకార శాఖ మంత్రి (శ్రీ ఎన్. అమరనాధ రెడ్డి):—

(ఎ) అవునండీ.

(బి) అవునండీ.

(సి) ఆంధ్రప్రదేశ సహకార సంఘాల చట్టపు 51వ విభాగం క్రింద విచారణకు ఉత్తరువు చేయబడింది.

శ్రీ ఎస్.పి. వెంకటేశ్వర చౌదరి:— మొదటి ప్రశ్నకు అవునని చెప్పారు. ప్రభుత్వ దృష్టికి ఎప్పుడు తీసుకురాబడింది? విచారణ ఎప్పటికి పూర్తి అవుతుంది? ప్రభుత్వ దృష్టికి వచ్చిన తరువాత ఎందుకు ఇంత ఆలస్యం అయింది?

శ్రీ ఎన్. అమరనాధ రెడ్డి:—ప్రభుత్వ దృష్టికి రాలేదు కాని అగష్టు 77లో రిజిష్ట్రారుకు ఒక పిటిషన్ పంపించారు. వారు ప్రిలిమినరి ఎంక్వయిరి చేసిన తరువాత దానిలో కొంత వాస్తవం వుందని తెలిసిన తరువాత చట్టం ప్రకారం 51 క్రింద ఎంక్వయిరికి ఆర్డర్ వేయడం జరిగింది. 21—1—80 న అంతకుముందు ప్రిలిమినరి ఎంక్వయిరి పై ఆర్డర్ వేయడం జరిగింది. విచారణ పూర్తి కాగానే ఫైనల్ డెసిషన్ తీసుకుంటాము.

శ్రీ ఎస్. పి. వెంకటేశ్వరచౌదరి:—ప్రభుత్వ దృష్టికి రాలేదన్నారు. నేను పోయిన బడ్జెటు సమావేశంలో ఈ విషయం తెలియజేశాను. పాత రికార్డులు చూస్తే తెలుస్తుంది. ప్రభుత్వ దృష్టికి రాలేదని చెప్పడం సరికాదు. ఎన్నో అక్రమాలు చేశారు. ఫిబ్రవరి 30 తేదీ అని వ్రాశాడు. మద్రాసు పోకుండా పోయినట్లు టి. ఎ. డ్రా చేశాడు. అదే రోజు హైదరాబాదు వచ్చినట్లు కూడా టి. ఎ. డ్రా చేశాడు. వెంటనే విచారణ జరిపి చర్య తీసుకుంటారా?

Sri N. Amaranatha Reddy —I never said it was not brought to the notice of the Government. I said the petition was sent to the Registrar and not to the Government. This petition was received in 1977. పిటిషన్ రిజిష్ట్రారుగారికి ఇచ్చారు, రిజిష్ట్రారుగారు ప్రిలిమినరి ఎంక్వయిరికి ఆర్డర్ చేశారు. ఆడిట్ పార్టీ వెళ్లింది. ప్రైమాఫేసి కేసు వుందని తెలిసింది. 51 క్రింద విచారణకు ఆర్డర్ చేశారు. ఆ ఫైనల్ రిపోర్టు వచ్చిన తరువాత తుది నిర్ణయం తీసుకోబడుతుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :—రిజిష్ట్రారుకు వచ్చింది ప్రభుత్వానికి రాలేదని చెప్పడం హాస్యాస్పదంగా వుంది. రిజిష్ట్రారుగారికి 77లో పిటిషన్ వస్తే 51 క్రింద 80లో విచారణకు ఆర్డర్ చేశారు. డిపార్టుమెంటు ఇట్లాగే నడుస్తున్నదా?

Sri N. Amarnatha Reddy:—It is running very well. In a very smooth manner, in a proper way we are running the Department.

Sri M. Venkaiah Naidu:—If the Minister feels that he is very much proud of the Department for taking action after 2 1/2 years, then God only must help him. I can not help him. ఇక్కడ కాసిన సభ్యులు చెప్పి కూడా సంవత్సరం అయింది, టి.ఎ. బిల్లుకు సంబంధించి ఎంక్వయిరి చేయడానికి ఇంతకాలం ఎందుకు పట్టింది?

Sri N. Amarnatha Reddy:—It is not only a T.A. bill. If it only T.A., I can make it within half-an-hour. It is a question of 51 enquiry for the last 10 years.పది సంవత్సరాల నుండి జరిగిన కార్యక్రమాలు, జరిగిన నష్టానికి కారణాలు ఇవన్నీ సెక్షన్ 51 క్రింద విచారణ చేయాలి.

శ్రీ ఎ. ఈశ్వర రెడ్డి(తిరుపతి):—మాజీ అధ్యక్షుడు అన్నారు. ఆయన పేరు ఏమిటి? ఇంత జాప్యం జరగడానికి కారణం ఏమిటి? Is the Minister shielding such an individual?

Sri N.Amarnatha Reddy:—I am not shielding anybody. It is an Ex-MLA Mr.Srinivasual Naidu, who was in this house in the last Assembly. We are not shielding anydody.టి.ఎ. 172 రూపాయల కోసం we are not going to shield anybody.

శ్రీ ఎన్. పి. వెంకటేశ్వర చౌదరి:—ఎంత డబ్బు ఇన్‌వాల్వ్ అయినదన్నది ప్రశ్న కాదు. గవర్నమెంటును, ప్రజలను ఏవిధంగా చీట్ చేశాడన్నది ఇక్కడ ప్రశ్న. ఇంటర్నల్ ఆడిట్ అయినదా లేదా?

(సమాధానం లేదు)

శ్రీ వి.శోభనాద్రీశ్వరరావు:—తప్పు జరిగినప్పుడు తప్పు చేసినవారు నాన్ అఫిషియల్ అయినప్పుడు వెంటనే ప్రొసీడింగ్స్ తీసుకోవాలి కదా, ఎందుకు తీసుకోలేదు?

8-50 a. m. శ్రీ ఎన్.అమరనాథ రెడ్డి:—సెక్షన్ 51 విచారణ లోనే నజెస్టు చేస్తారు. According to that they will proceed.

శ్రీ ఎన్.ఎస్.ఎన్.రెడ్డి( విశాఖపట్నం ):—అధ్యక్షా, సకాలములో చర్యలు తీసుకోకపోవడంవల్ల చాలా పెద్దమనుష్యులు సహకార సంఘాలను మ్రింగి వేస్తున్నారు. మూడు సంవత్సరాలు అయినా చర్య తీసుకోలేదు. రూలు 51 క్రింద ఎంక్వయిరీ ఎప్పుడు పూర్తి చేస్తారు?

శ్రీ ఎన్.అమరనాథ రెడ్డి:—త్వరలోనే. ఎంక్వయిరి ఆఫీసరు ఎప్పుడు చేస్తారనేది చెప్పలేను.

శ్రీ ఎస్.జయపాల్ రెడ్డి:—సెక్షను 51 క్రింద 1980లో వేశారు. రెండున్నర సంవత్సరాల క్రింద కంప్లైంటు వస్తే ఏమి చేశారు? రెండవది, సెక్షను 51 క్రింద ఎంక్వయిరీ అంటే అంతకుపూర్వం పది సంవత్సరాలుగా వున్న విషయాలు

అన్ని ఎంక్వయిరీ పరిధిలోకి వస్తాయి. అంటే పది సంవత్సరాలకు సంబంధించిన విషయాలు వుంటాయి గాబట్టి ఎంక్వయిరీ చేయడానికి పది సంవత్సరాలు పడుతుంది అంటారా? ఈ సమయములో పూర్తి చేస్తామని ఎస్యూరెన్సు ఇవ్వలేని మంత్రి గారు తమ డిపార్టుమెంటు బ్రహ్మాండంగా నడుస్తుందని చెబితే ఎట్లా?

Sri N.Amarnatha Reddy:—I will definitely give the assurance. I will complete it within six months.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:—1977లో కంప్లేంటు వచ్చింది. హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు అయిన రిజిస్ట్రారుగారికి వచ్చింది. 1977లో వస్తే 80 జనవరివరకు ప్రిలిమినరీ ఎంక్వయిరీ చేయలేదు. అంత టైము ఎందుకు పట్టింది, అది విచారిస్తారా?

Sri N. Amarnatha Reddy:—He did not catch my point. In August 1977 the petition was received by the Registrar; on 7-9-1977 the Registrar sent the special audit party; on 3-8-78 the audit party gave a preliminary report--there is prima facie case--orders were issued after the correspondence with the District Co-operative Officer and the Divisional Co-operative Officer

Mr. Speaker:—The machinery is moving so slowly.

## Checking of the Benami Accounts of Talavaram Co-operative Credit Society, Palakonda Taluk.

306—

*5871 Q-Sarvasri S. Vijaya Rama Raju (Nagur) and K.Raja Ratnam (Palakonda):—Will the Minister for Co-operation be pleased to state:

(a) the amount of loan sanctioned to the Talavaram Co-operative Credit Society in Palakonda taluk, Srikakulam district by the Vijayanagaram Central Bank during the last four years.

(b) Whether it is a fact that benami accounts have been shown for the said sanctioned loan, if so, the amount and with whom the said amount is lying ;

(c) Whether a special officer has been deputed to check the benami accounts and the records and the contents of the report submitted by him ;

(d) Whether loan has been sanctioned by the Vijayanagaram Central Bank to the said society before the issue of benami accounts is finalised, if so, the rules under which the loan is sanctioned and whether the loanees have received the amounts properly ; and

(e) if not, the reasons for silence by officials ; the action that will be taken in this regard by the Government and whether the details of the action taken will be placed on the Table of the House.

(అ) 5 లక్షల 80 వేల 8 వందల 60 రూపాయలు.

(ఆ) తలవరం సహకార పరపతి సంఘం అధ్యక్షులు శ్రీ సి.హెచ్. జగన్నాథ నాయుడు గారి వివరణ ప్రకారం, వారు, ఇతర డైరక్టర్లు శ్రీ డి. సూర్యనారాయణ, శ్రీ సి. నాగభూషణంగార్లు, రెండు లక్షల 28 వేల 260 రూపాయల మొత్తాన్ని ఉపయోగించినట్లుగా తెలియ వస్తున్నది.

(ఇ) విజయనగరం సహకార కేంద్ర బ్యాంకు డిప్యూటీ రిజిస్ట్రారు ప్రధాన కార్యనిర్వహణాధికారి ఆ సంఘాన్ని 1979 సంవత్సరం సెప్టెంబరు 18వ తేదీన సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ నిబంధన క్రింద దర్యాప్తు 11-9-1979న ఆదేశించడమయింది.

(ఈ) దర్యాప్తు పూర్తిఅయినంతవరకు నేరం నిర్ధారణ చేయలేము.

(ఉ) దర్యాప్తు నివేదిక అందిన తర్వాత నేరం చేసిన వారిపై సివిల్, క్రిమినల్ చర్యలు అవసరమైనంత తీసుకోవటం జరుగుతుంది. దర్యాప్తు నివేదిక 1980 ఏప్రియల్ నెలాఖరు లోగా సిద్ధమవుతుందని ఆశించబడుతుంది.

Mr. Speaker:—Question Nos. 307, 308 and 309 are postponed.

## Distribution of Sugar in the State

310—

*5697 Q.-Sri M. Venkaiah Naidu:—Will the Minister for Civil Supplies and Marketing be pleased to state :

(a) The steps taken by the Government for the distribution of sugar in the state ;

(b) whether it is also a fact that the price of sugar in the state has gone up abnormally ; and

(c) if so, the steps taken and proposed to be taken by the Government to reduce its price ?

పౌర సరఫరాలు, మార్కెటింగు శాఖ మంత్రి (శ్రీ పి. గంగారెడ్డి):—

(ఎ) రాష్ట్రమంతటా లెవీ చక్కెరను నిర్ణీత ధరలో కిలో రూ. 2.85 పైసలు చొప్పున చౌక ధరల దుకాణాల ద్వారా వాడకందార్లకు సరఫరా చేస్తున్నారు.

(బి) అవునండీ. బహి మార్కెటులో లెవీ క్రిందికిరాని చక్కెర అమ్మకం ధర పెరిగింది.

(సి) బహిరంగ మార్కెటులో లెవీ క్రిందికిరాని చక్కెర అమ్మకంపై ఎట్టి కంట్రోలు లేదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—అధ్యక్షా, ఎ, లో రాష్ట్రములో చక్కెర పంపిణీకై ప్రభుత్వము తీసికొనిన చర్య లెవ్వి అంటే మంత్రిగారు కిలో రు. 2-85 పైసలకు సరఫరా చేస్తున్నామన్నారు. ఎక్కడ చేస్తున్నారు అధ్యక్షా?

మిస్టరు స్పీకరు:—నన్ను అడిగితే నేను ఏమి చెప్పేది?

శ్రీ పి. గంగారెడ్డి:-ఫేర్ ప్రైస్ షాప్స్ ద్వారా చేస్తున్నాము.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:— ఈ ప్రశ్న ఏ వుద్దేశముతో వేయబడిందో తమకు అర్థం అయింది. మంత్రిగారికి అర్థం కాకున్నా. చక్కెర బజార్లో షార్టేజీ వుంది గాబట్టి ప్రభుత్వ ఫేర్ ప్రైస్ షాప్స్ ద్వారా పంపిణీ సక్రమంగా జరగడం లేదు, అందరికి అందుబాటులో లేదు, అందుబాటులో వుంచేందుకు ఏమి చేస్తారనేది ప్రశ్న. ఫేర్ ప్రైస్ షాప్స్ వున్న మాట వాస్తవం. రాష్ట్రములో వున్న ఫేర్ ప్రైస్ షాప్స్ అన్నింటికి చక్కెర సరఫరా చేయడం లేదు. కాల్ ఎటెన్షను కూడ వచ్చింది. జిల్లాలో మూడు నెలలనుండి సప్లయి లేదు. జిల్లాకు యివ్వవలసిన మొత్తం యివ్వక పోతే ఫేర్ ప్రైస్ షాప్స్‌లో చక్కెర దొరుకుతుందని ఎట్లా అనుకుంటున్నారు. దాని కొరకు మీరు తీసుకునే ప్రత్యేకమైన చర్య ఏమిటి? డీటేల్సు ఏమిటి — ఏ జిల్లాకు ఎంత యిచ్చారనేది చెప్పండి. తాలూకాకు ఎంత యిచ్చారు?

శ్రీ పి. గంగారెడ్డి :— రాష్ట్రము మొత్తం మీద 22,183 ఫేర్ ప్రైస్ షాప్స్ వున్నవి. ఒక్కొక్క జిల్లాకు తాలూకాకు ఎంత అనే డిటేల్సు యిప్పుడు నా వద్ద లేవు.

(Interruptions)

Mr Speaker—You please bear with the Minister.

Sri S. Jaipal Reddy:— We have been bearing with him for two years.

Mr. Speaker:— You will have to bear with him for another two years.

Sri P. Ganga Reddy:— What is the difficulty with the Members Sir?

Mr. Speaker:— Absolutely nothing, you go on.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి (కల్వకుర్తి):— 22 వేల పైచిలుకు ఫేర్ ప్రైస్ షాప్స్ వున్నవని బడ్జెటు స్పీచ్‌లోనే చెప్పారు. ఆ షాప్స్ లేవని మేము చెబుతున్నామా? జిల్లాలకు సక్రమంగా యివ్వడం లేదు. జిల్లా నుండి తాలూకాలకు రావడం లేదు. తాలూకాలకు వచ్చినట్లయితే తహసిల్దార్లు ఫేర్ ప్రైస్ షాప్స్ వారు తాలూకాల్లోనే అమ్ముకుంటున్నారు. గ్రామాలకు అందడము లేదు. ఈ విషయం మీ దృష్టికి వచ్చిందా?

Sri P. Ganga Reddy:— But I can assure the Members the quota has been released and most of the sugar is distributed through the Fair Price Shops.

Mr. Speaker :— Mr. Jaipal Reddy, you cannot make a bold statement. There are Tahsildars who are competently distributing. There may be some black sheep. You cannot say that all the Tahsildars are like that.

Sri S. Jaipal Reddy :— It is the majority which forms the rule. The Tahsildars distributing properly are more in the nature of an instance than in the nature of a rule. ఇప్పుడు గ్రామాల్లో ఫేర్ ప్రైస్ షాప్స్ లేవు. డిస్ట్రిబ్యూషను జరగడం లేదు. తాలూకాల్లో చక్కెర కిలో పది, పదకొండు రూపాయలకు అమ్ముతున్నారు. What are the steps that the Government intends to take to streamline and tighten the process of distribution ?

Sri P. Ganga Reddy :—It is a very general remark. I can assure the House that the price is not bloated anywhere at any time. You may be knowing that in Rangareddy District one Officer was suspended when some irregularities were found. We are not sparing anybody. I request the Member to furnish me the details. I can assure him, that I will take stringent action?

Sri S. Jaipal Reddy :—I am prepared to give specific instances.

Mr. Speaker :—If you give specific instances, Government will take action.

9–00 a.m. శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె):- అధ్యక్షా, మంత్రిగారు ఫిబ్రవరి కోటా యిచ్చినట్లు చెబుతున్నారు. కాల్ ఎటెన్షన్ యిస్తే డిస్ ఎలా చేశారు. గుంటూరు జిల్లాలో జనవరి, ఫిబ్రవరిలో పంపకం లేదు. గుంటూరు లాంటి పెద్ద పట్టణాలకే యిచ్చినట్లయితే గ్రామసీమలలో పంచదార దొరకడం లేదు. బజార్లో ఆరు, ఏడు రూపాయలకు అమ్ముతున్నారు. ఇది మన పంపిణీ వ్యవస్థ. మంత్రిగారిని కోరేది ఎఫెక్టివ్ డిస్ట్రిబ్యూషను వుండాలి. జనవరి కోటా రాలేదు, ఫిబ్రవరి కోటా తెచ్చుకోలేక పోతున్నాము. మార్చి కోటా కొంత వచ్చింది. పట్టణాల వరకే అందుబాటు చేస్తున్నారు. గ్రామసీమల్లో దొరకడం లేదు. ఇప్పటికైనా వెంటనే పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకుంటారా?

Sri P. Ganga Reddy : — Sir, I can assure the Hon'ble Member that I will take all possile steps. But one thing I may menion, Sir, that as everybody knows, there is decontrol system-65% is distributed through fair price shops and 35% in open shops sale. We have no control on the open sale.

శ్రీ బి. జ్ఞానప్రకాశం :— ఫెయిర్ ప్రయిస్ షాప్సుకు ఏ యార్డు స్టిక్ ప్రకారం, ఏ క్రయిటేరియా ప్రకారం ఇస్తున్నారు?

Mr Speaker:— That is not relevant.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :— వివిధ తాలూకాలలో పేరుకు ఫెయిర్ ప్రయిస్ షాపులు ఉన్నా ఆచరణలో అవి ఫంక్షను చేయడం లేదు. ముఖ్యంగా మా అనకాపల్లి తాలూకాలో 2, 3 మాత్రమే పనిచేస్తున్నాయి. ఏ ఏ ఫెయిర్ ప్రయిస్ షాపుకు ఎంతెంత షుగర్ ఇస్తున్నారో, వారు ఏ విధంగా డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారో తహశీల్దారుకు, లెజిస్లేటర్లకు సంబంధం పెట్టి చూడడానికి అవకాశం కలుగజేస్తారా ?

శ్రీ పి. గంగారెడ్డి :— ఈ ఫెయిర్ ప్రయిస్ షాప్స్‌కు తహశీల్దారే ఎలాట్ చేస్తారు.

Mr. Speaker;— Tahsildars are mishandling the situation.

Sri P. Ganga Reddy:— Hereafter they will be informed.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేస్తారా ?

Sri P. Ganga Reddy :— If the Food Committees are not functioning effectively, I will see that they function effectively.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి (నక్రేకల్) :— నల్గొండ తాలూకాకు జనవరి నెలలో రెండు వేల టన్నులు కేటాయించారు. లారీలు దొరకలేదని తేలేదు. కాగితాలమీద ఇచ్చామని చెప్పారు. 500 టన్నులు అందినది, దానిని నల్గొండ టౌనుకు ఇచ్చాము, మిగిలినది లేదని అన్నారు. మీరు పంచిన ఆ పంచదార ఏమైందో తెలియదు. అది అంతా చూడకుండా ఏదో సభ్యులు అడిగారని మంత్రి గారు సమాధానం చెబితే ఎలాగ ?

శ్రీ పి. గంగారెడ్డి :— దాని మీద కాలింగు అటెన్షను ఉంది. అప్పుడు అన్ని వివరాలు చెబుతాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— నెల్లూరులో జనవరి, ఫిబ్రవరికి షుగర్ ఇవ్వలేదని మేము కాలింగు అటెన్షను ఇచ్చాము. నల్గొండకు ఇవ్వలేదని, దానిపైన కాలింగు అటెన్షను ఉందని మంత్రిగారు చెబుతున్నారు. అదేవిధంగా గుంటూరుకు ఇవ్వలేదని శ్రీ సత్యనారాయణగారు చెప్పారు. నెల్లూరు పట్టణంలో తప్ప గ్రామాలలో ఎక్కడా జనవరి, ఫిబ్రవరి కోటా ఇప్పటివరకు పంపిణి జరుగలేదు. ఈ పరిస్థితులలో మంత్రిగారు నా దగ్గర వివరాలు లేవని అన్నారు. కాబట్టి ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ జిల్లాలకు నెల వారిగా ఎప్పుడు, ఎంత షుగర్ రిలీజు చెసారో — ఆ వివరాలు రేపు కాని ఎల్లుండి కాని టేబుల్ మీద పెట్టిస్తారా ?

శ్రీ పి. గంగారెడ్డి :— నల్గొండ జిల్లా విషయం చెప్పాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— అసలు ఎంత ఇవ్వాలి, ఎంత ఇచ్చారు, ఎప్పుడు ఇచ్చారు అనే వివరాలు అన్నీ ఇవ్వండి.

శ్రీ పి. గంగారెడ్డి :— ఇస్తాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— మన రాష్ట్రంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలనుంచి మనకు షుగర్ కోటా ఇవ్వకుండా ఇతర రాష్ట్రాలలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలనుంచి ఇవ్వడంవల్ల మనకు సకాలంలో రావడం లేదు. మన రాష్ట్రంలో ప్రొడక్షను ఉంది కనుక ఆ ఇచ్చే ఎలాట్‌మెంటు మన షుగర్ ఫ్యాక్టరీలనుంచి ఇచ్చేట్లు చూస్తే బాగుంటుంది కదా ? దానిమీద చర్య తీసుకుంటారా ?

శ్రీ పి. గంగారెడ్డి :— మేము సెంట్రల్ గవర్నమెంటుకు ఎన్నోసార్లు చెప్పాము. వారి పాలసీ ఏమిటో తెలియదు. ఇతర రాష్ట్రాల నుంచి మనకు ఇస్తారు. మన రాష్ట్రానిది ఇతర రాష్ట్రాలకు ఇస్తారు. అది మన చేతిలో లేదు.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు :— మీరు ప్రయత్నం చేయవచ్చు కదా?

Sri P. Ganga Reddy : — We are trying; we have tried and we will try.

శ్రీమతి జి. ధనసూర్యావతి (నిడుమోలు) :— అధ్యక్షా. గుంటూరు జిల్లాలోని ఘంటసాలలో 15వ తేదీన లక్ష్మి అనే ఆమె రెండు కోటాలు తీసుకొని మూడవ కోటా ఇవ్వలేదని అడిగితే మోకాళ్ల మీద, మోచేతుల మీద దెబ్బలు కొట్టారు. నేను ఆమెను హాస్పిటల్‌లో చేర్పడం జరిగింది.

శ్రీ పి. గంగారెడ్డి :— ఇప్పుడే నా దృష్టికి తీసుకొని వచ్చారు.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ(పెందుర్తి):—రాష్ట్రానికి రావలసిన పంచదారను రాబట్టడానికి ప్రయత్నం చేయాలి. వచ్చిన పంచదారను సక్రమంగా పంచడానికి రాష్ట్రంలో యూనిఫారం ప్రొసీజరు లేదు. ఆ పంచదారను తాలూకాలలో పంచే బాధ్యత తహశీల్దార్లకు ఇచ్చారు. 600 మంది జనాభా ఉంటే 8 బస్తాలు ఇవ్వడం, 3000 మంది జనాభా ఉంటే 2 బస్తాలు ఇవ్వడం జరుగుతున్నది. ఇది అంతా అక్కడున్నటువంటి డీలరు యొక్క ఇన్‌ఫ్లూయన్సును బట్టి ఇవ్వడం జరుగుతున్నది. కాబట్టి గ్రామాలలో సక్రమంగా పంపిణీ చేయడానికి, యూనిఫారంగా పంపిణీ చేయడానికి క్రింది ఉద్యోగులకు ఆదేశాలు ఇచ్చారా? ఒకవేళ ఇవ్వకపోతే ఇప్పుడైనా ఇస్తారా?

Mr. Speaker:—In order to obviate all these difficulties since it is an important matter to be discussed thoroughly and since some norms also have to be established — so that sugar can be available because it is an essential commodity; in every district it is the complaint -- is it not proper for us to discuss it at length for half an hour?

శ్రీ పి.గంగారెడ్డి:—ఇప్పుడున్న పద్ధతి ప్రకారం ప్రతి వ్యక్తికి 450 గ్రాముల చొప్పున ఇవ్వాలని ఆదేశాలు న్నాయి. ఎక్కడైనావారు పాటించకపోతే మళ్లీ ఆదేశాలు ఇస్తాము.

మిస్టరు స్పీకరు:— ఈ విషయంలో ఒక అరగంట చర్చ చేస్తే బాగుంటుంది కదా?

శ్రీ పి.గంగారెడ్డి:—నాకు అభ్యంతరం లేదు.

## Distribution of Sugar to the Card-holders in lumps in the Fair Price Shops in Twin Cities

311—

*5708 Q.–Sri K. Satyanarayana;— Will the Minister for Civil Supplies and Marketing be pleased to state:

(a) Whether it is a fact that fair price shops in the twin cities are selling sugar to card-holders in lumps and not in the crystal form; and

(b) if so, the person responsible and the remedial measures taken in this regard ?

శ్రీ పి. గంగారెడ్డి;—(ఎ) అవునండీ. చౌకధరల దుకాణాలకు కేటాయించిన లెవీ చక్కెరలో కొంతభాగం రంగువెలసి పోవడం, గడ్డకట్టిన ముద్దలుగా 9-10 a. m. వుండటం జరిగింది.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు. 1979, డిసెంబరు కేటాయింపులు ఆ నెల చివరిదాకా అందలేదు. సంక్రాంతి పండుగ సందర్భంగా వాడకందార్లకు చక్కెర సరఫరా చేయడానికి వీలుగా భారత ఆహార సంస్థ వద్ద నిల్వ వున్న పాత చక్కెరను విడుదల చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం ఆ సంస్థను ఆదేశించింది. ఆ చక్కెరలో కొంతభాగం రంగువెలసిపోయి గడ్డకట్టిన ముద్దలుగా ఉన్నది. అయితే అది వాడకానికి పూర్తి అనువుగా వున్నది.

శ్రీ కొరటాల సత్యనారాయణ :— రంగు మారిందని అంగీకరిస్తున్నారు. ముద్ద అయిందని అంగీకరిస్తున్నారు. దానికి బాధ్యులు అయినవారు ఎవరు ? దాని మీద ఆరోపణలు వస్తున్నాయి. వారి పైన ఏమి చర్య తీసుకున్నారు? ఫుడ్ కార్పొరేషన్‌వారు బాధ్యులు అంటున్నారు. Have you written to the Central Government about this matter.

శ్రీ పి. గంగారెడ్డి :— సంక్రాంతి పండుగ ఉండడంవల్ల చెక్కర మార్కెటులో లేనందువల్ల, మూడు సంవత్సరాల నుంచి ఉన్న స్టాకు-కొద్దిగా గడ్డ కట్టిన సరుకును విడుదల చేయడం జరిగింది. After testing it is fit for human consumption అన్నారు రిలీజు చేశాము. కేంద్రమంత్రిగారికి ఆ చక్కెర శాంపిల్లు ఇచ్చాను, వారిని దానిని చూడమని కోరాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— రంగుపోయి, ముద్దకట్టిపోయిన చక్కెర అది. లెవీ చక్కెరే ఇలా ఉన్నది. ఫ్రీ మార్కెటులోని చక్కెర ఇలాంటిది ఉండదు. ఇది కావాలనే కంట్రోళ్లను దెబ్బతీయాలని చేస్తున్నారు.

శ్రీ పి. గంగారెడ్డి :— అది రిలీజ్ చేయకూడదు అని అన్నారు. కానీ సంక్రాంతి పండుగ ఉంది, మార్కెటులో చక్కెర లేక, అది ఫిట్ ఫర్ హ్యూమన్ కన్‌జంప్షను అని నిర్ధారణ చేసుకుని రిలీజు చేశారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— చక్కెర పంపకం స్ట్రీము లైను చేయాలని అంటున్నారు. అది చేయాలంటే 65 శాతం కంట్రోలు, 35 శాతం ఓపెన్ మార్కెటు పద్ధతి తొలగించి, మొత్తం కంట్రోలుచేయడానికి- అలాంటి సిఫార్సును రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి చేస్తుందా?

శ్రీ పి. గంగారెడ్డి :— ఎగ్జామిన్ చేయించి చర్య తీసుకొంటాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ: — ఫుడ్ కార్పొరేషన్‌వారు బాధ్యులనడం సంతృప్తిగా లేదు. F.C.I. is a Central Institution. So, have you written to the Central Government about this ?

Sri P. Ganga Reddy:—Yes. We have presented a packet to the Central Government also.

Starting of New Ayurvedic Degree College either at Tirupathi or at Cuddapah

312—

*5740 Q.-Sri V. Sivaramkrishna Rao(Badvel) :—Will the Minister for Technical Education and Indian Medicine be pleased to state:

(a) whether it is a fact that there is a proposal to start a new Ayurvedic Degree College either at Tirupathi or Cuddapah; and

(b) if so, from which acadamic year?

సాంకేతిక విద్య, భారతీయ వైద్య శాఖ మంత్రి (శ్రీ టి. హయగ్రీవాచారి) :-(ఎ) (బి) రాయలసీమ ప్రాంతంలో ఆయుర్వేద కళాశాలను ప్రారంభించే విషయం పరిశీలనలో ఉన్నది. ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకోవడానికి కొంత కాలం పడుతుంది.

శ్రీ వి. శివరామకృష్ణారావు — పోయిన బడ్జెటు సమావేశంలో మంత్రి ఒక హామీ ఇవ్వడం జరిగింది. కర్నూలులో హోమియో కాలేజి, తిరుపతిలో గానీ కడపలో గానీ ఆయుర్వేద కాలేజి పెడుతున్నామని చెప్పారు. ఆ ప్రతిపాదన ఉంది, లేదు అనే సందిగ్ధం లేకుండా. అసలు ఆ ప్రతిపాదన ఉందా లేదా? ఎప్పుడు పెడతారు?

శ్రీ టి. హయగ్రీవాచారి :— మొదటి నుంచీ రాయలసీమలో పెట్టాలనే కోరిక ఉంది. తిరుపతి దేవస్థానం వారు అన్నారావుగారు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా భవనాలు అవీ ఉన్నాయి పెడితే బాగుంటుంది అన్నారు. రమేశంగారితో కూడా మాట్లాడటం జరిగింది. ఈ విషయాన్ని రాజగోపాలరాజుగారిని పరిశీలించమన్నారు ఇంతలో వారు అక్కడినుండి వెళ్లిపోవడం జరిగింది. అక్కడి విద్యార్థులు ఇంకా కావాలంటే చూస్తాము. ఇప్పుడు ఈ బడ్జెటులో పెట్టడానికి అవకాశం లేదు.

శ్రీ వి. శివరామకృష్ణారావు :— రాయలసీమలో హోమియో కాలేజి గానీ; ఆయుర్వేద కాలేజీ గానీ లేదు. రెండు హోమియో, ఆయుర్వేద కాలేజీలు వరంగల్లు, గుడివాడ, హైదరాబాదులలో ఉన్నాయి. రాయలసీమ విద్యార్థులకు హోమియోలో కొన్ని శాతం సీట్లు ఇచ్చారు. కానీ ఆయుర్వేదంలో ఓపెన్ కాంపిటీషన్ ఉంది. వారికి ఇందులో కూడా కొంత శాతం సీట్లు ఇవ్వడానికి ఆలోచనచేస్తారా?

శ్రీ టి. హయగ్రీవాచారి:— ఈ ఆలోచన సరైంది, హోమియోపతిలో రాయలసీమ విద్యార్థులకు ఇంత శాతం రిజర్వేషను అని ఉంది. అదేవిధంగా ఆయుర్వేదం కాలేజీలో కూడా రిజర్వేషను పెట్టడానికి ఆలోచిస్తాము.

శ్రీ సి.హెచ్. జంగారెడ్డి (శ్యాంపేట):— రాయలసీమ ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు సీట్సు రిజర్వేషను లేకపోవడంవల్ల ఓపెన్ కాంపిటీషన్‌లో రావలసి వస్తున్నది. తెలంగాణాలో జోన్ పద్ధతిలో వస్తున్నారు విజయవాడలో లోకల్ పర్సన్సు అని వస్తున్నారు. రాయలసీమవారికి సీట్లు రావడం లేదు. కాబట్టి వారికి ప్రత్యేక కాలేజి పెట్టడం గానీ, లేక కొంత శాతం సీట్లు రిజర్వు చేయడం గానీ చేస్తారా?

శ్రీ టి. హయగ్రీవాచారి :— లోకల్, నాన్‌లోకల్ అవి కాకుండా రాయలసీమవారికి ఇక్కడి కాలేజీలలో కొన్ని సీట్లు కేటాయించాలని ఆలోచిస్తున్నాము. రాయలసీమవారికి ప్రత్యేకంగా వారి ఆకాంక్ష నివృత్తికి తగినట్లుగా రిజర్వేషను పెట్టాలని ఆలోచిస్తున్నాము.

## SHORT NOTICE QUESTION AND ANSWER

### Exemption to Sarada Library & Gowri Grandhalayam from the Provisions of H. R. E. ACT

312—A

SNQ. No 5768–S- Sri K. Govinda Rao;—Will the Minister for Endowments be pleased to State:

(a) Whether the Government are in receipt of a representation to exempt the Sarada Library and Gowri Grandhalayam situated at Anakapalli, Visakhapatnam district from the provision of H.R.E. Act, and

(b) if so, the action taken thereon?

దేవాదాయ శాఖమంత్రి తరఫున శ్రీ వై. వెంకటరావు:—(ఎ) అందినది.

(బి) 27-3-1972 తేదీగల రెవెన్యూ శాఖ ఎం.ఎస్. నెం.309 జి.ఓ. లో 1966వ సంవత్సరపు 17వ చట్టములోని 15 మరియు 27 విభాగముల నిబంధనల నుండి మినహాయింపు మంజూరు చేయబడింది. 60వ విభాగము క్రింద విరాళము చెల్లింపు నుండి ఆడిటు ఫీజుల నుండి మినహాయింపు మంజూరు చేసే విషయం పరిశీలనలో వున్నది.

శ్రీ కె. గోవిందరావు:— ఈ రెండు లైబ్రరీలు ఈ ఏక్టు క్రింద బాధపడవలసి వస్తున్నది. వాటిని ఈ హిందు రెలిజియస్ ఎండోమెంట్స్ ఏక్టు నుంచి ఎందుకు మినహాయించరు?

శ్రీ వై. వెంకటరావు:—వాటిమీద ట్రస్టీసును వేయడానికి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును వేయడానికి ఎగ్జంప్షన్ ఇచ్చారు. కంట్రిబ్యూషన్‌కు కూడా ఇవ్వాలని అంటున్నారు. పెద్దపెద్ద సారస్వత పరిషత్తులాంటి వాటిని, నిధుల కొరతవల్ల చేయాలని ఆలోచన ఉంది. ఆ విషయం ఆలోచన చేస్తున్నారు.

శ్రీ కె. గోవిందరావు:— లైబ్రరీ డబ్బుచాలక, ప్రజలనుంచి వసూలు చేసుకుంటే హిందు రెలిజియస్ ఎండోమెంట్స్ ఏక్టు నిబంధనలు తీసుకురావడం ఎందుకు? వాటికి ఆడిట్ ఫీజు ఎందుకు? వారు ప్రజలనుంచి తీసుకుంటూ ఉంటే బాధపడవలసిన అవసరం ఏమిటి? Why do you try to force them to close down?

శ్రీ వై. వెంకటరావు:—పబ్లిక్ కంట్రిబ్యూషన్‌తో ఆ లైబ్రరీలు బాగా పనిచేస్తుంటే ట్రస్టీ వేయకుండా, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును వేయకుండా మినహాయింపు ఇవ్వడం జరిగింది. ఆదాయమును బట్టి 7 శాతం కంట్రిబ్యూషన్ ఇవ్వవలసి ఉంటుంది. కొంతవరకు ఆ రకంగా వారు ఇచ్చిన రిప్రజంటేషనును దృష్టిలో పెట్టుకొని ఆలోచన చేస్తున్నాము.

Mr. Speaker:—Hon'ble Minister is summoned to Delhi by the Central Minister Mr. Shankaranand on Government business. Hence, S. N. Q. No. 312-B is postponed.

## MATTERS UNDER RULE 329

re: (1) Construction of a Permanent Bridge on a Channel of Bhima River connecting Pedamuttevi and Vemulameda, Divi Taluk, Krishna district.

9-20 a. m.

శ్రీమతి జి. ధనసూర్యావతి—: అధ్యక్షా, నా నియోజకవర్గములో పెదముత్తేవి-వేములమడకు మధ్య భీమా నది ప్రవహిస్తున్నది. దానికి అటు వైపున 250 ఎకరాలు పేద రైతులు సాగు చేసుకొంటున్నారు. ఈ మధ్య ఒక ట్రాక్టరు ఆ వంతెన మీదుగా వెళ్లినప్పుడు అది కూలిపోయింది. అక్కడి ప్రజలకు పొలాలకు వెళ్లడానికి చాలా అసౌకర్యముగా ఉంది. గ్రామస్థులు చాలా బాధ పడుతున్నారు. రాకపోకలకు చాలా కష్టముగా ఉంది. ఈ కూలిపోయిన వంతెనను రిపేర్ చేయడానికి వెంటనే గట్టి చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :—అధ్యక్షా, ఈ భీమా నది డ్రెయిన్ పైన ఒక వంతెన కావాలని డ్రెయినేజి కమిటీ మీటింగులో పిన్నమనేని కోటేశ్వరరావుగారు, బాపిరాజు గారు ఒక ప్రపోజలు పెట్టడం జరిగింది. దాని పైన ఎస్టిమేట్ చేయించడం జరిగింది. రు. 2 లక్షలు ఎస్టిమేట్ అయింది. ఇది రెండవ కేటగిరికి చెందుతుంది. ఈ రెండవ కేటగిరికి చెందిన దానికి ఖర్చు ఏ విధంగా ఉంటుంది. అంటే – ఈ రు. 2 లక్షలకు రు. లక్ష డ్రెయినేజి సెస్ నుంచి ఇవ్వడం జరుగుతుంది, జిల్లా పరిషత్తు రు. 50 వేలు పంచాయతీ సమితి రు. 25 వేలు, లోకల్ పబ్లిక్ నుంచి కంట్రిబ్యూషన్ రు. 25 వేలు. 50 శాతం పంచాయితీరాజ్ ఇనిస్టిట్యూషన్ అంటే ఆ 50 శాతములో 50 శాతం జిల్లా పరిషత్తు, 25 శాతం పంచాయితీ సమితి, 25 శాతం గ్రామప్రజల నుంచి కాంట్రిబ్యూషన్. So far, the proposals are not approved in the District Drainage Committee meeting.

In the District Drainage Committee meeting held on 7th in the month of June. గ్రామస్థుల నుంచి రు. 25 వేలు వసూలు చేస్తే, పంచాయితీ

సమితి రు. 25 వేలు, జిల్లా పరిషత్తు రు. 50 వేలు ఇస్తే, డ్రెయినేజి సెస్ నుంచి రు. 1 లక్ష ఇచ్చేటందుకు వీలు పడుతుందని అంకులో నిర్ణయం చేయడం జరిగింది. మరి గ్రామస్థులు రు.25 వేలు ఇస్తే ఈ కార్యక్రమం తొందరగానే స్టార్టు చేసే అవకాశాలు ఉన్నాయి.

శ్రీమతి జి. ధనసూర్యావతి:—ఇది చాలా ఉపయోగమైనది గ్రామస్థులు చాల పేదవారు. రేపు మరల నాట్లు వేసే సందర్భములో ఉపయోగ పడేలా టైములో వారికి కావాలని అంటున్నారు. ఏదో ఒక రూపేణా శ్రద్ధ తీసుకొనిచేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రు. 25 వేలు వారు కట్టలేరు.

మిస్టరు స్పీకరు:—మరి ఎంత కడతారు?

శ్రీమతి జి. ధనసూర్యావతి.—వారి తిండికే చాలా బాధపడుతున్నారు, అ డబ్బు ప్రభుత్వమే ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టరు స్పీకరు:–గ్రామములో హరిజనులు ఇవ్వలేరు కాని రైతులు ఎందుకు ఇవ్వలేరు పెద్ద పెద్ద భూస్వాములు ఉన్నారని మీరే చెపుతున్నారు.

శ్రీమతి జి. ధనసూర్యావతి:–రెండెకరాల లోపువారు, తుఫాను దెబ్బతిన్న వారు, చాలా ఇబ్బంది పడుతున్నారు.

శ్రీ యం. బాగారెడ్డి:—జిల్లా డ్రెయినేజి కమిటీలు ఆ విధంగా చర్చించి వెయివ్ చేయాలని రెకమెండు చేస్తే చూస్తాము.

re: (2) Suspension of Class Iv Employees (Security Guards) by the Vigilance and Security Authorities of APSEB.

శ్రీ సి హెచ్, కాశయ్య (కొత్తగూడెం):— అధ్యక్షా, ఎపియస్ఇబిలో సెక్యూరిటి గార్డ్సు సర్వీసెస్ ఉన్నాయి.

Sri G. Sundararamaiah:-Point of Order, Sir. The Electricity Board is an autonomous body and it is not proper to disouss on the affairs of the autonomous body in the House.

Sri M. Venkaiah Naidu;—The House has got every right to discuss about it. We are giving Grants, Sir.....

Mr. Speaker:–It is not relevant here. We are discussing many things about the Electricity Bord. There is no bar under the rules. There is no Point of Order.

శ్రీ సి హెచ్. కాశయ్య :— అధ్యక్షా, ఈ ఎపియస్ఇబి ఆధ్వర్యములో సెక్యూరిటీ వింగు ఒకటి ఉంది. దానిలో సెక్యూరిటీ గార్డ్సు క్లాస్ ఫోర్ ఎంప్లాయీస్‌గా ఉన్నారు. మెట్రిక్యులేషన్ చదివిన వారిని రిక్రూట్ చేశారు. ఇందులో ఇంటర్‌మీడియట్ చదివిన వారు కూడా ఉన్నారు. ఈ ఎపియస్ఇబిలో

ఉండే డిఐజి–యస్‌ఐ కేడర్‌లో ఉన్నవారు మాత్రము పోలీసు డిపార్టుమెంటు వారు. వీరిని పోలీసు డిపార్టుమెంటు నుంచి పంపిస్తూ ఉంటారు. అయితే పోలీసు డిపార్టుమెంటులో కూడా ఇటీవల పోలీసు ఆఫీసర్సు అసోసియేషన్, పోలీసు సర్వీసెస్ అసోసియేషన్సు ఏర్పాటు చేశారు. అదే విధంగా ఎలక్ట్రిసిటీ బోర్డులో సెక్యూరిటీ గార్డ్సు వారు వారి ప్రివిలేజెస్, హక్కుల కోసం ఒక అసోసియేషన్ పెట్టుకొన్నారు. వీరికి ప్రతి సంవత్సరం కిట్ మెటీరియల్సు, యూనిఫారమ్ సప్లయి చేయాలి. కాని మన ఎపియస్ఇబిలో ఉన్న విచిత్రమేమిటంటే రెండు సంవత్సరాల నుంచి వీరికి డ్రసెస్ కాని అదర్ మెటీరియల్స్ కాని సప్లయిచేయడం లేదు. కాని వీరు మాత్రము యూనిఫారం వేసుకొని రావాలి. ఈ యూనిఫారమ్ సప్లయి చేయరు కాని యూనిఫారంలో రావాలి అని నియమనిబంధనలు పెట్టినారు. 78లో సప్లయి చేశారు, ఇప్పుడు మార్చి 1980 ఎండవుతోంది. ఈ రోజువరకు కిట్ మెటీరియల్ సప్లయి చేయలేదని వారు అడిగితే ఈ పోలీసు ఉన్నత అధికారులు ఆగ్రహము చెంది, మీరు మమ్ములను ప్రశ్నించే వారా, మీ అసోసియేషన్ ఎక్కడ ఉంది అని వీరి అసోసియేషన్‌తో డిస్కస్ చేయడానికి రెఫ్యూజ్ చేశారు. ఇది చాలా విపరీతమైన విషయం. ఈ డెమాక్రటిక్ స్టేట్‌లో పోలీసు ఆఫీసర్సు డైరక్టరు జనరల్, హోమ్ మినిస్టరు, హోమ్ సెక్రటరి పోలీసు ఆఫీసర్సు అసోసియేషన్సుతో డిస్కస్ చేసి ప్రోబ్లమ్స్ సెటిల్ చేస్తూ ఉంటే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో పోలీసు డిపార్టుమెంటు నుంచి అక్కడకు పోయిన ఒక డిఐజి ఈ సెక్యూరిటీ గార్డ్సు అసోసియేషన్‌తో నేను మాట్లాడను, నేను వారి ముఖము చూడను అని వ్యవహరించే హక్కు ఈ పోలీసు అధికారికి ఎక్కడ నుంచి వచ్చింది. ఇది అహంభావమా, అతిశయమా ఎందుకు, ఏమిటి అనేది పరిశీలించవలసిన అవసరం ఉంది. ఇక్కడ సమస్యల కంటె, వారి డిమాండ్సు కంటె, వీరి స్వభావానికి సంబంధించినది చాలా విపరీతంగా ఉంది. ఈనాడు ఆర్డర్లీ పేరుతో ఈ గార్డ్సును ఇంటిలో బట్టలు ఉతకడానికి, వంట చేయడానికి, కూరగాయలు తరగడానికి ఈ మెట్రిక్యులేషన్, ఇంటర్‌మీడియట్ చదివి సెక్యూరిటీ గార్డ్సుగా ఉన్నవారిని ఉపయోగిస్తున్నారు. ఈ బాండెడ్ లేబర్ పని ఎన్నాళ్లు? 20-సూత్రాల కార్యక్రమం క్రింద ఈ బాండెడ్ లేబర్ విధానాన్ని రద్దుచేయమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, రాష్ట్ర ప్రభుత్వము చెపుతూ ఉంటే ఇంకా మమ్ములను బాండెడ్ లేబరర్స్‌గా ఉపయోగించుకొంటున్నారు అని ఈ అసోసియేషన్ వారు రిటెన్ రిప్రజెంటేషన్ ఇస్తే ఈ ఉన్నత అధికారులకు చాలా ఆగ్రహం కలిగింది. అందులో కరెంటు డిపార్టుమెంటు కదూ, చాలా షాక్ తగిలింది. ఇది ఇన్‌హ్యూమన్‌గా జరుగుతున్నది కాబట్టి ప్రభుత్వం దీనిని నిలుపుదల చేయవలసిన అవసరం ఉంది. వారి అసోసియేషన్‌తో సంప్రదించి యూనిఫార్మ్ సప్లయి చేయాలి. రెండు సంవత్సరాల నుంచి వారికి ఇవ్వడం లేదు. వారి మీద ఉండే కోపముతోటి విజయవాడలో ట్రెయినింగు అనే పేరుతో అయిదు సంవత్సరాల నుంచి ఉద్యోగము చేస్తున్న వారిని ఇప్పుడు ట్రెయినింగుకి

పంపిస్తున్నారు. ఈ అయిదు సంవత్సరాల నుంచి చేస్తూ ఉంటే ఇప్పుడు కోర్సు అని అసోసియేషన్ ప్రెసిడెంటును, సెక్రటరీని, ఎగ్జిక్యూటివ్ మెంబర్సును ట్రెయినింగుకి పంపించారు. ట్రెయినింగుకి పోవడానికి అసోసియేషన్ వారికి గాని, సభ్యులకు గాని ఏమీ భేదాభిప్రాయంలేదు. వారు పోవడానికి సిద్ధముగా ఉన్నారు. కాని అసోసియేషన్‌తో డిస్కస్ చేయాలి. Even with the Director-General of Police, Home Minister, etc. and high handed attitude should be curbed. ఈ బాండెడ్ లేబర్ సిస్టం – ఈ ఆర్డర్లీగా చేయాలని 8వ తారీఖున రిటెన్‌గా ఇచ్చారు. It was given in writing stating "You have to work as an Orderly." ఈ ఇచ్చిన సర్క్యులర్స్ నా దగ్గర ఉన్నాయి. దీనిని మంత్రిగారు క్షుణ్ణంగా పరిశీలించి దీనిని ఆదిలోనే త్రుంచివేయవలసిన అవసరం ఉంది. It needs thorough enquiry and close scrutiny. ఎవరినైతే అక్రమంగా సస్పెండు చేశారో వారిని రీ ఇన్‌స్టేట్ చేయండి. అసోసియేషన్ వారితో రేపు మాట్లాడాలి. వీరు ట్రెయినింగుకు పోవడం లేదని చేస్తున్న ఆరోపణ సరైనది కాదు, వీరందరి తరఫున నేను హామీ ఇస్తున్నాను, వీరు తప్పనిసరిగా ట్రెయినింగుకు పోతారు. వీరికి కిట్ మెటీరియల్స్ కూడా ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. నేను వారందరి తరఫున హామీ ఇస్తున్నాను. వారు తప్పనిసరిగా ట్రెయినింగుకు పోతారు. ఇమీడియట్‌గా ఈ సంవత్సరానికి డ్రెస్‌లు, బూట్లు ఇవ్వడానికి తగిన చర్యతీసుకోవాలని, ఎసోసియేషన్ వారితో మాట్లాడాలని మీద్వారా వారిని కోరుతున్నాను. వాళ్లను కూడా మనషులుగా ట్రీట్ చెయ్యండి, బాండెడ్ లేబర్‌ను రద్దుచేయండి, వారితో డిస్కషన్స్ జరపండి అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

Sri M. Baga Rreddy:- Sir, the Security Guards were first recruited as early as in 1972 and as their general standard of work and efficiency was found unsatisfactory, a refresher course for all Security Guards in batches was started at Vijayawada Thermal Station on 12-3-1980 to improve their knowledge, working and efficiency as laid down in Regulations of the A.P.State Electricity Board. In pursuance of this, 19 Security Guards at Kothagudem Thermal Power Station, one Security Guard from Nagarjunasagar Hydro-Electric Scheme, seven Security Guards from Vidyuth Soudha and ten Security Guards from Ramagundam Thermal Station were deputed for this course, for the first batch. 19 Security Guards of Kothagudem, one Security Guard at Nagarjunasagar Hydro-Electric Scheme and one Security Guard at Vidyuth Soudha after receiving the orders bluntly refused to obey and to proceed to atend the course. As their refusal amounted to gross disobedience of orders lawfully issued to them by superior authority, they were placed under suspension from 12-3-1980 pending further enquiry and action. It is not correct to state that 100 Security Guards 9-30 a. m.

have been illegally suspended in all the Power Stations in the State nor 60 Security Guards were suspended at Kothagudem Thermal Power Station. In the place of suspended personnel, substitutes were nominiated and they have joined the refresher course on 18.3.1980.

On the police pattern orderly system was in vogue in the Board also but following the Government orders in this regard, the orderly system has since b.en abolished None of the Officers are in receipt of any orderly allowance.

Uniform and other accoutrement for Security guards are supplied once during the financial year. During this financial year action was taken to purchase khaki mill cloth early in this year. But in the meantime Government have passed orders in Memo. Dt. 11-9-1979 of Home Department that only handloom cloth should be purchased by all Departments. As handloom cloth is not suitable for uniforms of Security Guards exemption was being sought. On the anology of Police Department who were given exemption the Board also granted exemption from purchasing handloom cloth. Orders were then placed for supply of mill cloth. As there was no ready stock supply was delayed by the firms. However, from the stocks available 120 Security Guards out of 363 were supplied clothing early during this year. The firms have already supplied Khaki drill cloth and Matty shirting is expected shortly and the clothing will be issued to the Security Guards immediately on receipt.

Thus there is no high handed attitude on the part of the Management of the Andhra Pradesh State Electricity Board and there is no indication of security employees or other workers resorting to direct action.

The suspended Security Guards are ring leaders who have developed close contacts with labour union leaders particularly Sri Jangaiah of Kothagudem who is the Vice-President of 1104 Labour Union Electricity Board. In fact Sri Jangaiah has interceded on their behalf in order to gain control over the Security Guards' Association. He is misleading and misguiding the Security Guards who in turn are adopting agitational approach on some protext or the other. Some of these Security Guards at Kothagudem in violation of departmental orders attended parade in Civil dress on 29-2-1980 and 3-3-1980 on the plea that uniforms were not supplied, but for other duties later on the same day they appeared in uniform. This action clearly shows how unreasonable they are and to what extent their grievances are genuine. Although this conduct was highly reprehensible which attracts severe

action in a disciplined force a sympathetic view was taken and they were warned to behave properly. Because of this lenient action they continued to disobey orders when asked to go to Refresher Course. Therefore they were suspended.

On 10-3-1980 Sri T. Amar Singh, M.L.A. and Sri Chekuri Kasaiah, M.L.A. met the Deputy Inspector-General and Adviser (Vigilance and Security) Electricity Board and they were informed in detail the position as narrated above.

అధ్యక్షా! దీనితో పాటు నేను వీళ్లకు నోటీసుకూడా ఇవ్వడం జరిగింది. ఏది ఏమైనా గౌరవ సభ్యులు కాశయ్యగారితో నేను మనవిచేసేది ఏమిటంటె వారిని మరియు ఎలక్ట్రిసిటి బోర్డులో రెస్పాన్సిబుల్ అఫీషియల్సును కూడా పిలిపించి ఈ విషయాన్ని గురించి చర్చించేందుకు నేను సిద్ధంగా వున్నాను.

శ్రీ సి.హెచ్. కాశయ్య :— అధ్యక్షా! పిజిలెన్సు ఆఫీసరు ఇంటిలో వంటచేయడానికి ఒప్పుకోని, అలాగే బట్టలు ఉతకడానికి ఒప్పుకోంటెనే ఒబిడియన్సు. అయ్యా, మేము ఆ పనిచేయడానికి కాదు మాకు ఉద్యోగం ఇచ్చింది అని వాళ్ళు అంటే అది డిస్ఒబిడియన్స్ అనా? డి.ఐ.జి. స్థాయిగల ఒక అధికారి అలాంటి రిపోర్టు పంపిస్తున్నారంటె నేను చాలా బాధపడుతున్నాను. అందువల్ల వెంటనే ఎసోసియేషన్ వారిని, డి.ఐ.జి. గారిని పిలిపించి మాట్లాడండి నన్ను పిలిస్తే నేనుకూడా చర్చలో పాల్గొంటాను. ఎందువల్లనంటే నా నియోజక వర్గంలో సమస్యలువుంటే అవి నాకే తలనొప్పిగా వుంటాయి. మంత్రి గారు ఆ విషయం గురించి మాట్లడతానని హామీ ఇచ్చినందుకు నేను వారికి మీ ద్వారా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re: Non-payment of Salary to the Staff of Local Fund Dispensary of Peddapuram Samithi.

పంచాయతిరాజ్ శాఖా మంత్రి (శ్రీ యం. బాగా రెడ్డి:— తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం పంచాయతి సమితి క్రింద గద్దనపల్లి, కిర్లంపూడి, వీరవరం, పులిమేరులలో మొత్తం నాలుగు లోకల్ ఫండు చికిత్సాలయాలు, పి. రాయవరం, ఎర్రవరం, జగ్గంపేటలలో, గ్రామీణ చికిత్సాలయాలు, ఉన్నాయి. లోకల్ ఫండు చికిత్సాలయాలలోను గ్రామీణ చికిత్సాలయాలలోను పని చేస్తున్న సిబ్బంది మీద (సబ్సిడైజ్డు పదవులు అంటే గ్రామీణ మెడికల్ ప్రాక్టిషనర్లు మినహా) ఇదివరకటి జిల్లా బోర్డులోని ప్రజారోగ్యశాఖకు చెందివుండి ఇపుడు ప్రజారోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బంది మీద అయ్యే జీతాల ఖర్చును, ఇతర చట్టపరమైన ఖర్చులను పంచాయతి సమితి సాధారణ నిధుల నుండి ఖర్చు చేస్తుంది. పెద్దాపురం పంచాయతి సమితికి సాధారణ నిధుల క్రింద సగాసరి రూ. 148,978/-

రాబడి ఉందని, కాగా కేటాయింపు అయిన నిధులు రూ. 43,120 లు తీసివేయగా సమితిలో శాసనపరమైన అవసరాల గురించి ఖర్చు చేయటానికిగాను మామూలుగా రూ. 1,00,800లు మాత్రమే లభ్యమవుతుందని ఆ సమితి ఇలాకా బ్లాకు అభివృద్ధి అధికారి నివేదించారు. సాధారణ నిధుల నుండి సిబ్బంది మీద రూ.1,87,868 లు ఖర్చు అవుతుంది. కాబట్టిసమితిలో చట్టపరమైన అవసరాలను నిర్వహించటానికి ఏడాదికి రూ. 87,000 లు లోటు ఏర్పడుతుంది. ఈ విధంగా నిధుల కొరత ఎదురైన కారణంగా లోకల్ ఫండు, సబ్సిడైజు గ్రామీణ చికిత్సాలయాలలోని సిబ్బందికి 1979 నవంబరు నుండి 1980 ఫిబ్రవరి వరకు జీతాలను బ్లాకు అభివృద్ధి అధికారి చెల్లించలేక పోయారు. పంచాయతి సమితి సాధారణ నిధుల పరిస్థితి బాగాలేదని జిల్లా డెప్యూటి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు తెలియజేశారు.

లోకల్ ఫండు చికిత్సాలయాలలో పనిచేస్తున్న సిబ్బందికి 1.11.1979 నుండి 29-2-1980 తేది వరకు ఇవ్వదగు జీతాలను బ్లాకు అభివృద్ధి అధికారి చెల్లించటానికి వీలుగా జిల్లా సాధారణ నిధుల నుండి రూ. 45,000 లను, ఆ సమితికి అడ్వాన్సుగా ఇవ్వటానికి అనుమతిస్తూ 18-3-1980 తేదిగల ఎం.ఎస్. నెం 109 జి. ఓ. లో ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది. తూర్పు గోదావరి కలెక్టరు పెద్దాపురం పంచాయతి సమితి బ్లాకు అభివృధి అధికారి నుండి జీతాలు చెల్లింపు అయినట్లుగా నివేదిక అందవలసి ఉంది.

పంచాయతి సమితుల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచే విషయాన్ని పంచాయతి రాజ్ సంస్థల రాష్ట్ర సంఘం ఇప్పటికే పరిశీలిస్తున్నది. ఆ సంఘం తన సిఫారసులను ప్రభుత్వానికి అందజేస్తుంది.

అధ్యక్షా, ఇప్పుడే అందిన వార్త. యీ శాలరీస్ వారికి పూర్తిగా ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎం. పద్మనాభం (ప్రత్తిపాడు):—అధ్యక్షా, ఈ జీతాలు చెల్లించడం నేను రెయిజ్ చేసిన నాలుగు నెలలకి ఇచ్చారా? లేక ప్రతినెలా సక్రమంగా యిచ్చే ఏర్పాటు చేశారా?

శ్రీ ఎం. బాగారెడ్డి:— ఇప్పుడు నాలుగు నెలల జీతాలు ఇవ్వబడ్డాయి. ఇప్పుడు మార్చి నెల వచ్చింది. ఏప్రిల్‌లో రిలీజెస్ వస్తాయి కాబట్టి, మార్చి, ఏప్రిల్, మే, నెలలకుఇబ్బంది ఉండదు. దీనికేదయినా పర్మనెంటు సొల్యూషను వెతకాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంది. గౌ. సభ్యులకు కూడా అదే ఆకాంక్ష వున్నదని అనుకుంటాను. ఇవి అలోపతి హాస్పిటల్స్- ప్రభుత్వం అభిప్రాయ మేమంటే - వీటిని మెడికల్ డిపార్టుమెంటుకయినా ట్రాన్స్‌ఫర్ చెయ్యాలి ఎందుకంటే యివి అలోపతి హాస్పిటల్స్ కాబట్టి మీకు తెలుసు -గత నవంబరులో ప్రభుత్వం నరసింహం కమిటిని ఎపాయింట్ చేసింది. నాలుగు నెలలలో వారి రిపోర్టును సబ్మిట్ చెయ్యమని చెప్పడం జరిగింది. ఈ సమితిలు, పంచాయతిలు,

వీటి వనరులు ఏట్లా పెంచాలనే బాధ్యత కూడా వారికి అప్పగించడం జరిగింది. వారి రిపోర్టు వస్తే, ప్రభుత్వం పరిశీలించి చర్యలు తీసుకుంటుంది. ఈ సమితుల యొక్క ఆదాయం పెరిగితే యీ పేమెంట్ ప్రాబ్లెం వుండదని మనవి చేస్తున్నాను.

re: (2) Non-lifting of sugar quota for the months of January and February by the dealers of Fair Price Shops of Bhongir.

పౌరసరఫరాలు, మార్కెటింగ్ శాఖామంత్రి (శ్రీ పి. గంగారెడ్డి):— రాష్ట్రంలోలెవీ చక్కెరను పంపిణీ చేయటంలో భారత ఆహార సంస్థ 1979 డిసెంబరు, 1980 జనవరి మాసాలలో టోకు ఏజెంటుగా వ్యవహరించింది. 1980 ఫిబ్రవరి లగాయతు రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషను పంపిణీ ఏజెన్సీగా నియామకం అయింది.

భువనగిరిలోని భారత ఆహార సంస్థ గోదాముల నుండి చక్కెర తీసుకోలేదన్న మాట నిజం కాదు. ఆ తాలూకాకు సరఫరా అయిన లెవీ చక్కెర ఈ విధంగా ఉన్నది.

| వరుస సంఖ్య | నెలపేరు | ఆ తాలూకాకు కేటాయించిన మొత్తం (టన్నులలో) | 18-3-80 తేది నాటికి సరఫరా అయినా మొత్తం (టన్నులలో) | ఏజెన్సీ పేరు |
|---|---|---|---|---|
| 1. | 1979 డిసెంబరు<br>1980 జనవరి | 168.7 | 119.225 | భారత ఆహారసంస్థ |
| 2. | 1980 ఫిబ్రవరి | 104.8 | 104.8 | రాష్ట్రపౌర సరఫరాల సంస్థ |

చక్కెరపై పాక్షిక కంట్రోలు విధించనట్లుగా ఉత్తరువులు 1979 డిసంబరు చివరలో మాత్రమే చేరాయి. 1980 జనవరి మొదటి వారంలో రవాణా వాహనాలన్నీ ఎన్నికల విధులలో నిమగ్నమై వున్నాయి. అందువలన 1980 జనవరి రెండవ పక్షంలో మాత్రమే చక్కెర మిల్లుల నుండి నిల్వలు తరలించటానికి వీలుపడింది. నిల్వల తరలింపుకు అవసరమైన టెండర్లు మొదలగు వాటిని పిలిచి ఒప్పందాలు రాష్ట్ర ఏజెన్సీ కుదుర్చుకోవలసి వున్నది. అందుచేత ప్రాథమిక దశలో కొంత ఆలస్యం జరగక తప్పింది కాదు. అయినప్పటికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చక్కెరను తరలించేందుకు అవసరమైన మేరకు సాధ్యమైన కృషి సలుపబడింది. 9-40 a.m.

1980 ఫిబ్రవరి లగాయతు చక్కెర పంపిణీ పని రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషనుకు అప్పగించబడింది. ఆ సంస్థ టెండర్లను పిలిచి రవాణా కంట్రాక్టర్ల నియామకం కొరకు ఒప్పందాలు కుదుర్చుకోవలసి ఉంటుంది. రాష్ట్రానికి కేటాయించిన చక్కెరలో దాదాపు 20 శాతాన్ని మహారాష్ట్ర నుండి తీసుకోవలసి వచ్చింది. ఆ రాష్ట్రంలో హైస్పీడు డీసిల్ కొరత ఉన్నప్పటికి

చౌక ధరల దుకాణాలలో పంపిణీ నిమిత్తం చక్కెరను తరలించటానికి కార్పొరేషను తీవ్ర కృషి సలుపుతున్నది. అయినప్పటికి ఇలాంటి పరిస్థితులలో మొట్ట మొదటి రెండు నెలలో కేటాయింపుల, సరఫరాల మధ్య కొంత ఆలస్యం జరగగలదు. 1980 ఫిబ్రవరి నెలకు నల్గొండ జిల్లాకు కేటాయించిన లెవీ చెక్కెర మొత్తం కోటాను కార్పొరేషను తీసుకొని పంపిణి చేసింది.

చక్కెర నిల్వలను తరలించుటలో ఎదురయ్యే ఇబ్బందుల దృష్ట్యా 1979 డిసెంబరు నెల విడుదల చేసిన నిల్వలను 1980 మార్చి ఆఖరు వరకు తీసుకొనేందుకు అనుమతించ వలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. లోగడ తీసుకోలేక పోయిన మొత్తం కోటాను నెలాఖరులోగా తీసుకుని ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా పంపిణి చేయబడగలదు.

పైన పేర్కొన్న కారణాల వల్లను, ప్రారంభంలో ఎదురయ్యే ఇబ్బందుల వల్లను భువనగిరి తాలూకాకు చక్కెర సకాలంలో సరఫరా చేయలేకపోయాము. 1980, జనవరిలో సరఫరా కాకుండా మిగిలిపోయి వున్న 49.475 టన్నులు చక్కెరను త్వరగా సరఫరా చేయవలసిందిగా కేంద్ర ఆహార సంస్థను కోరడం జరిగింది వారు కడమ కోటాను 31-3-1980 లోపుగా సరఫరా చేయగలమని తెలియజేశారు.

శ్రీ కె. నరసింహా రెడ్డి (భువనగిరి):— అధ్యక్షా, ఇప్పుడు మంత్రి గారు జనవరి నుంచి సక్రమంగా సరఫరా అవుతున్నదన్నారు, అది వాస్తవం కావచ్చు కాని, జనవరిలో ఎఫ్.సి.ఐ.కి యిచ్చినప్పటికి- గ్రామ పంచాయితీ వారు డబ్బు డ్రాఫ్టు కట్టినప్పటికి- భువనగిరి రామన్నపేట-నల్గొండ జిల్లాలో నెలా పదిహేను రోజులవరకు — అంటే మొన్న 15వ తేది వరకు వారికి చక్కెర దొరక లేదు. ఎందుకు చక్కెర తీసుకురాలేదు అని అంటే — రాఘవరెడ్డిగారు చెప్పినట్లుగా, ట్రాన్స్‌పోర్టు సమస్య అని, ఎస్.టి.సి తీసుకుంటుందని యీ కారణాలతో తీసుకురాలేదని, సప్లయ్ చేయలేదు. ఇది చాలా అత్యవసరమైన సరుకుగా ట్రీట్ చెయ్యవలసిన అవసరమున్నది. నేను మీ ద్వారా యీసందర్భంలో ఒక విషయం మంత్రి గారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను, గత ఫిబ్రవరి 22వ తేది నాడు టాకా (తాలూకా వ్యవసాయ సహకార సంఘం) ద్వారా చక్కెర తెచ్చారు. నావద్ద విచిత్రమైన పరిస్థితి ఏమిటంటే- అక్కడ వున్న తహసిల్దారు ప్రైవేటు వ్యాపారస్తులతో కుమ్మక్కయి, ఫిబ్రవరి 22న వచ్చిన చక్కెర మార్చి 9,10 తేదివరకు పంపిణి చేయ్యలేదు, ఎందుకని అడిగితే — నాకు పూర్తి కోటారాలేదు అన్నారు. సాధారణంగా నెల మొదటి వారంలో ఉద్యోగులు మొదలయిన వారు సరుకులు కొనుక్కున్నే పరిస్థితి ఉంటుంది. చక్కెరకోటా వచ్చిన వెంటనే పంపిణి చేస్తే యిబ్బంది వుండేది కాదు, చక్కెర వుండి కూడా అతను ఎలాట్‌మెంట్ ఫెయిర్ ప్రైస్ షాప్సుకు యివ్వకపోవడంవలన, బ్లాక్‌మార్కెటీర్స్, ప్రైవేట్ వ్యాపారస్తులు బాగా లాభం పొందడానికి అవకాశం కలిగింది. మనం ఒక వైపున

ఇక్కడ వ్యాపారస్తులు ఎక్కడనో ఏదో చేస్తున్నారని గోల చేస్తున్నాం కాని తాలూకాలో వుండే ముఖ్యమైన అధికారి తాలూకా అవసరాలకు బాధ్యత వహించవలసిన అధికారి, నిత్యావసర వస్తువుల విషయంలో ప్రైవేటు వ్యాపారస్తులకు లాభం కలిగించే విధంగా చేస్తున్నప్పుడు అయినపై ఏమి చర్య తీసుకోవాలో ఆలోచించమని నేను కోరుతున్నాను. దీనిపై సమగ్రమైన విచారణ జరగాలి, వచ్చిన చక్కెరను నెలా పదిహేను రోజుల తరువాత గాని అతను పంపిణీ చెయ్యలేదంటే, అందులోనే అతని దురుద్దేశం ఏమిటో స్పష్టంగా కనబడుతున్నది. నేను మొన్ననే తెలుసుకున్నాను. మా తాలూకాలో 1018 సంచులు వుంటే 500 సంచులు మాత్రమే తీసుకొచ్చారు, మిగతావి తీసుకురాలేదు. నేను నిన్నగాక మొన్న తెలుసుకుని వచ్చాను. హిందువులకు ముఖ్యమైన పండుగ ఉగాది, ఉగాది నాడు చక్కెర దొరకలేదు, ఫిబ్రవరి 22 నాడు వచ్చిన చక్కెర మార్చి 9 నాడు పంపిణీ చేస్తే నాలుగు రోజులలో అయిపోయింది, పండుగనాటికి చక్కెర దొరకలేదు. దాని మీద సమగ్రమైన విచారణ జరిపించాలని, ఆ సంబంధిత అధికారుల మీద తక్షణమే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. గంగారెడ్డి:— చక్కెర పంపిణిలో జరుగుతున్న అవకతవకల విషయంగా తమరి అనుమతితో కొన్ని వాస్తవాలు మీ దృష్టికి తేవాలి అనుకుంటున్నాను. డిసెంబరు 16వ తేదీవరకు చక్కెర మీద ఏ మాత్రం కంట్రోల్ లేకుండా ఉండె. డిసెంబరు 17 నుంచి పార్శెల్ కంట్రోల్ పెట్టారు. 65 పర్సెంట్ గవర్నమెంట్ లెవీగా యిచ్చి 35 పర్సెంట్ వారి యిష్టం వచ్చిన ధరతో అమ్ముకోవాలి. ఆ కాలములో ఎఫ్.సి.ఐ వారు యాజ్ ఎ హోల్ ఏజెంట్ వారు తెచ్చి అవసరం ఉన్న చక్కెర అవసరం ఉన్నచోటకు పంపి చేవారు. ఈ మధ్య పార్లమెంట్ ఎలక్షన్స్ రావడం వల్ల గవర్నమెంట్ లారీలు ఎక్కడా దొరకపోవడం వల్ల వాగన్స్ కొరత ఉండడం వల్ల మాసము మాసమున్నర కొరత వున్నది. బహుత్ కోశిశ్ చేసిన తరువాత కూడ యిది చేయలేకపోయాము అని విచార పడుతున్నాను. డిశంబరు 16 నుంచి జనవరి వరకు 23,581 టన్నులు ఎలాట్ అయితే దానిలో 18,793 టన్నులు మహారాష్ట్ర నుంచి ఎలాట్ చేశారు. లారీలు లేకపోవడం వల్ల డిసెల్ కొరత వల్ల ట్రాన్స్‌పోర్ట్ చక్కగా నడవక బాధలు అయినాయి. ఎఫ్.సి.ఐ చేస్తున్న పనితో మాకు తృప్తి లేక సెంట్రల్ గవర్నమెంట్‌కు వ్రాసి యిప్పుడు ఆంధ్ర ప్రదేశ్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఏజెన్సీ తీసుకొన్నాము. ఫిబ్రవరి ఎలాట్‌మెంట్ మూడవ వారంలో యిచ్చారు. ఎప్పటివరకు అయితే ఎలాట్‌మెంటే రాదో మేము ఏమి చేయగలము నరసింహారెడ్డిగారు చెప్పినది చాల విచారకరమైనది. చాల సీరియస్ మాటర్ చక్కెర ఉండి తాసిల్దారు కావాలని 15 రోజులవరకు ఎలాట్‌మెంట్ ఎందుకు యివ్వలేదో దాని విషయంలో సీనియర్ ఆఫీసర్‌ను తోలించి దర్యాప్తు చేయించి అందులో లోపం ఉంటే వారి పైన ఖచ్చితమైన చర్య తీసుకుంటాము. 9-50 a. m.

re: (3) Appointment of Illeterates as Adult Education Teachers at Obulayapalli and other Villages of Srikakulam District.

Sri B. Venkatram Reddy (Minister for Education):—The information relating to the appointment of Smt. Rangamma as Organiser of the Adult Education Centre at Reddipally of Obulayapally village is given hereunder:

2. Of the 300 centres of the (Rural Functional Literacy Project) Project established in Kalahasti Block, 1 centre is located at Reddipally, hamlet of Obulayapalli village in Srikalahasti Taluk.

3. Smt. Rangamma, the only applicant from Reddipally, was selected as Organiser by the Project Officer after enquiring from the Head Master of the school about the genuineness of her qualification certificate.

4. When Smt. Rangamma came for the Organiser's training course on 8-1-1980, Sarvasri P. Rama Swamy Reddy, Krishna Reddy and K. Prabhakara Reddy submitted petition, followed by a telegram, endorsed by V. Subrahmanya Naidu, M.L.A., Srikalahasti to the Director stating that Smt. Rangamma was uneducated and her qualification certificate was not genuine and hence she should not be an Organiser.

5. A copy of the petition and the telegram were sent to the Project Officer, through the District Adult Education Officer, Chittoor calling for her urgent remarks. The Project Officer was instructed to go over to Reddipally and test the suitability of Smt. Rangamma to act as Organiser and also verify the genuineness of her certificate.

6. The M.L.A. was informed that the action was being taken.

7. The Project Officer sent the Certificate to the District Educational Officer, Chittoor requesting to arrange for enquiry by a Gazetted Officer about the genuineness of the certificate.

8. The concerned Head Master started to the Project Officer that the Signature and the Seal on the qualification certificate of Smt, Rangamma were genuine. Then the Project Officer permitted her to attend the Training Course. Further the Project Officer reported that she could take down notes during the training.

9. Subsequently, the husband of Smt. Rangamma expressed to the Project Officer that Smt. Rangamma would not act as Organiser. Therefore, her name as Organiser was cancelled.

10. The Sarpanch and also the opposite group suggested different women as a substitute for Smt. Rangamma. But the Project Officer rejected the suggestions and appealed to both the Parties not to politicise the selection of Organiser. They then promised not to interfere in the matter thereafter.

11. The Project Officer visited the village and selected a lady, by name Smt. Munilakshmi, who passed 7th class, as Organiser with the approval of the villagers, learners and Panchayat members. This lady attended the Training Course.

12. The Project Officer reported that she selected Sri Changaiah and Sri Raja Gopal as Organisers for two centres in the village of Obulayapalli, because these persons were suggested by the Sarpanch and the people of the area of the Centre and also the persons belong to the same area, as per the guidelines given in appointing organisers. Further, Sri Gopal Reddy, and Sri Krishna Reddy, other applicants, were not acceptable to the local people for selection as Organisers. So they were rejected. It is reported that since then the group of persons supporting the rejected candidates bore grudge aganist the Sarpanch.

శ్రీ వి. సుబ్రహ్మణ్యంనాయుడు (శ్రీకాళహస్తి):— ఈ టీచర్స్‌ను ఎపాయింట్ చేసే దానికి మినిమమ్ క్వాలిఫికేషన్స్ ఉన్నాయా?

శ్రీ బి. వెంకట్రామ్ రెడ్డి:— వాళ్లు కనీసం 7వ తరగతి వరకు చదువుకొని బాగా వ్రాయడం చదవడం తెలుసుకొని లోకల్‌గా ఉండే పరిస్థితులను బట్టి అక్కడ చదువుకొనే వారితో బాగా మెలిగి సుహృద్భవంతో మెలగగలిగేటటు వంటి పరిస్థితి ఉండాల నేది పెట్టాము.

శ్రీ కె. బి. సిద్దయ్య (పుత్తూరు):— శ్రీకాళహస్తి తాలూకాలో బుల్లయ్యపల్లి కాకుండా యింకా కొన్ని గ్రామాలు ఉన్నా, సంతకం చేయడం తెలిస్తే చాలు అంటున్నారు. అది కూడా లేదు అంటున్నారు. చదువురాని వారిని ఎపాయింట్ చేసినారట. ఆ విధంగా ఎపాయింట్ చేయవలసిన పరిస్థితి ఎందుకు ఏర్పడింది. ఆ విధంగా ఎపాయింట్ చేసిన వారిపైన ఏమైనా చర్య తీసుకుంటారా?

శ్రీ బి. వెంకట్రామ్ రెడ్డి:— ఇది చాల వేగ్ యాలిగేషన్ చిన్న విషయం వస్తే నే జెన్యుయన్‌నెస్ ఆఫ్ ది సర్టిఫికెట్ తెలుసుకోవడం కోసం గెజిటెడ్ ఆఫీసర్‌ను పంపించి వెరిఫై చేయడం జరిగింది. ఏదైనా అట్లాంటి కేసు గౌరవ సభ్యులు దృష్టికి తీసుకువచ్చినట్లయితే తప్పకుండా మేము చర్య తీసుకుంటాము. Even other wise chack up చేయాలని కూడ యిన్‌స్ట్రక్షన్స్ యిస్తాము.

re: (4) Dharna Notice by the A.P. Engineering Workers Union.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగు వర్కర్ల యూనియను వారు 1980, మార్చి 5, 6 తేదిలలో ఛీఫ్ ఇంజనీరు (గ్రామీణ నీటి సరఫరా) ఆవరణ ముందు ధర్నా జరిపారు. ఆ తరువాత, లేబరు కమీషనరు యూనియను ప్రతి నిధులతో ఒక సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేసినందువల్ల 6వ తేది సాయంత్రం వారు ధర్నాను నిలిపి వేశారు. గ్రామీణ నీటి సరఫరా

మరియు పరిపాలనా వ్యవహారాల ఛీఫ్ ఇంజనీరు 6-3-1980 తేది సాయంత్రం 6.30 గం॥ లకు యూనియను ప్రతి నిధులతో సమావేశం జరిపి కోరికలకు సంబంధించి పరిస్థితి బేరిజు వేశారు.

6-3-1980 తేదీన యూనియను ప్రతినిధులతో జరిగిన చర్చలో 3-2-1978 తేదిగల నెం. 4106/సిబ్బంది—1/76—10 మెమోతో ప్రభుత్వం జారీ చేసిన స్పష్టీకరణను గురించి ప్రధానంగా చర్చించడం జరిగింది.

20 సంవత్సరాలు సర్వీసు చేసిన వర్కు-ఛార్జిడు ఉద్యోగులను 5 తరగతులుగా వర్గీకరిస్తూ, ఒక్కొక్క పదవికి నిర్దేశించి విద్యార్హతలను బట్టి ఒక్కొక్క తరగతి జీతపు స్కేళ్లను మంజూరు చేస్తూ 21-8-1975 తేదిగల పంచాయతీరాజ్ శాఖ ఎం ఎస్. నెం 442 జి.ఓ.లో ఉత్తరువులు జారీ చేయబడ్డాయి. 20-8-1975 తేదిని లేదా అంతకు పూర్వం సర్వీసులో వున్న వర్కు- చార్జిడు ఉద్యోగుల విషయంలో 21-8-1975 తేదిగల పంచాయతీరాజ్ శాఖ ఎం. ఎస్. నెం. 442 జి.ఓ.లో నిర్ణయించిన కనీస విద్యార్హతలను మినహాయిస్తూ, వారిని ప్రామాణిక జీతపు స్కేళ్లలోనికి తెచ్చేటప్పుడు వారి అనుభవాన్ని సాంకేతిక నైపుణ్యాన్ని పరిగణనలోనికి 3-2-1978 తేదిగల నెం. 4106/సిబ్బంది - 1/76-10 మెమోలో ఉత్తరువులను జారీ చేయడం జరిగింది.

3-2-1978 తేదిగల నెం. 4106/సిబ్బంది-1/76-10 ప్రభుత్వ మెమోలో జారీచేయబడిన మినహాయింపు ఉత్తరువులతో పాటు 21-8-1975 తేదిగల పంచాయతీరాజ్ ఎం.ఎస్ నెం. జి.ఓ.లో జారీచేయబడిన ఉత్తరువులను అమలు పరచడంలో ఛీఫ్ ఇంజనీరు (గ్రామీణ నీటి సరఫరా) కొన్ని ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ ఇబ్బందుల దృష్ట్యా యావత్తు వ్యవహారాన్ని నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ అధికారులతోను, ఛీఫ్ ఇంజనీరు గ్రామీణ నీటి సరఫరా వర్కు-ఛార్జిడు సిబ్బంది సంఘాల ప్రతినిధులతోను చర్చించి త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

కక్షసాధించడం, వేధించడం ఆరోపణలకు సంబంధిచి నిజమాబాదు, వనపర్తి విభాగాల విషయంలో మాత్రమే కక్షసాధింపు, వేదింపు గురించి యూనియను పేర్కొన్నది. నిజమాబాదు విభాగంలో ఆ ఆరోపణను సమర్ధించుకొనడానికై వర్కు ఇన్‌స్పెక్టరు శ్రీ కె. హనుమాన్లను లోగడి వేతనాలు ఇస్తూ తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవలసిందిగా లేబరు కోర్టు జారీచేసి అవార్డును యూనియను ఉదహరణగా పేర్కొన్నది. లేబరుకోర్టు తీర్పును అమలు పరచకుండా స్టే ఉత్తరువులను కోరుతూ హైకోర్టుతో అప్పీలు పిటిషను దాఖలు చేయబడింది. దీనిపై హైకోర్టు తీర్పురావలసి యున్నది.

వనపర్తి విభాగంలో కక్షసాధించడం, వేదించడం ఆరోపణల విషయంలో వాటి సమరనకై యూనియను ఎట్టి నిర్దుష్ట సంఘటనను పేర్కొన నందువల్ల ఆ ఆరోపణకు విలువలేదు.

యూనియను యొక్క ఇతర కోర్కెలు ఈ క్రింద విధంగా వున్నాయి :—

(1) వర్కు ఇన్‌స్పెక్టర్లలో ఒక శ్రేణి నుండి మరొక శ్రేణికి ప్రమోషను అవకాశాన్ని కల్పించడం.

(2) ప్రభుత్వ ఉత్తరువులను, ఉన్నతాధికారుల సర్క్యులర్లను ఎగ్జిక్యూటివు ఇంజనీర్లు అమలు పరచకపోవడం.

పైన పేర్కొన బడిన 1వ అంశం విషయంలో అన్ని ఇంజనీరింగు శాఖలకు కలిపి ఒకేరకమైన ఏధానాన్ని రూపొందించవలసి వున్నది.

పైన పేర్కొన బడిన 2వ అంశం విషయంలో, కార్మిక శాఖ జాయింటు కమీషనరు 7-8-1980 తేదిన ఒక సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వివిధ జి.ఓ. లను సాధ్యమైనంత మేరకు ఎగ్జిక్యూటివు ఇంజనీర్లు అమలు పరచిన తీరును తెలియచేస్తూ చీఫ్ ఇంజనీరు (గ్రామీణ నీటి సరఫరా) ఆ సమావేశంలో ఒక నివేదికను సమర్పించారు. జి.ఓ. లను అమలు పరచని నిర్దుష్ట సంఘటనలు ఏవైన వున్నట్లయితే వాటిని తెలియజేయమని కోరుతూ ఆ నివేదికను యూనియన్ అధ్యక్షునికి పంపడానికి కార్మిక శాఖ జాయింటు కమీషనరు అంగీకరించారు. 10-00 a. m.

శ్రీ ఎం.బాగారెడ్డి:—ఇప్పుడు నేను చదివిన దానితోపాటు 27 వ తేది లోపల మరొక సమావేశం వారి ప్రతినిధులతో మా చీఫ్ ఇంజనీరుగారు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇంకా ఏమైనా విషయాలు ఉంటే వాటిపై కూడా నిర్ణయం తీసుకోడం జరుగుతుంది.

శ్రీ బి.మచ్చీందర్ రావు (సికిందరాబాద్ కంటోన్‌మెంట్):— చీఫ్ ఇంజనీరు గారి ఉత్తరువుల ప్రకారం ఫిబ్రవరిఒకటి లోపల ఇంప్లిమెంట్ చేస్తాం అన్నారు. ఇంతవరకు అమలు చేయలేదు. ఎందుకు అమలు చేయలేదు? జూనియర్ ఎంప్లాయిస్, సీనియర్ ఎంప్లాయిస్‌కు స్కేల్స్‌లో విభేదాలు ఉన్నాయి. వాటిని ఎందుకు పరిష్కారం చేయలేదు?

శ్రీ ఎం.బాగారెడ్డి:— ఇప్పుడే మనవిచేసినట్లు 27 వ తేదిన చీఫ్ ఇంజనీరు గారు మరొక సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. అందులో వారి ప్రతినిధులు వస్తున్నారు. నిర్ణయం కాని విషయాలు ఏమైనా ఉంటే 27 వ తేది సమావేశంలో చర్చిస్తారు.

శ్రీ ఎస్.జయపాల్ రెడ్డి:—27 వ తారీఖున మరొక సమావేశం ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. ఆ నాటి సమావేశ ఫలితాలు 28 న హౌస్‌లో ఇస్తారా?

(మంత్రి అంగీకార సూచకంగా తల ఆడించారు)

శ్రీ ఎస్.జయపాల్ రెడ్డి:—చెప్పండి.

శ్రీ ఎం.బాగారెడ్డి:—ఇస్తాము.

## PAPERS LAID ON THE TABLE

re: Appropriation Accounts 78-79, Finance Accounts 78-79 etc.,

Sri Y. Venkata Rao (Minister for Agriculture):— Sir, with you premission, on behalf of the Minister for Finance, I beg to lay on the Table of the House, a copy of each of the Appropriation Accounts 1978-79, Finance Accounts 1978-79 and the Report of the comptroller and Auditor General of India for the year 1978-79 (Civil) of the Government of Andhra Pradesh Under Clause (2) of Article 151 of the Constitution of India.

re: Amendment to the A.P.Municipalities (Conduct of Election of Chairmen under A.P.Municipalities Act, 1965)

Sri Y. Venkata Rao:–Sir, with your permission, on behalf of the Minister for Municipal Administration &Information and Publication Relations, I beg to lay on the Table of the House, a copy of the Amendment to the Andhra Pradesh Municipalities (Conduct of Election of Chairmen under section 24 of the Andhra Pradesh Municipalities Act, 1965) and Vice-Chairmen Rules, 1965 issued in G.O.Ms.No: 10, M.A., dated 1-1-1980 and published at pages 5–6 in the Rules Supplement to part-I Extra-ordinary of the Andhra Pradesh Gazette No.1, dated 1-1-1980, as required under sub-section (2) of section 327 of the Andhra Pradesh Municipalities Act, 1965.

Mr. Speaker:—Papers laid.

## GOVERNMENT RESOLUTIONS

re: Election of the Representatives from State Legislature to serve on various Railway Users' Consultative Committies

Sri Y. Venkata Rao:—Sir, with your kind permission, on behalf of the Minister for Roads and Buildings, I beg to move:

"That as the South Centarl Railway Administration requested the Government to commuuicate the name of the repre sentative of the State Legislature to serve on the Constituted Zonal Railway Users' Consultative Committee of South Central Railway for a period from 1-4-1980 to 31-3-1982, the Assembly do recommend to the Government to communicate to the General Manager, South Central Railway, the name of the Member elected by this Assembly to reserve on the aforesaid committee for the period from 1-4-1980 to 31-3-1982."

"That as the Southern Railway Administration have requested the Government to communicate the name of one representative of the Andhra Pradesh Legislature for the Zonal Railway Users' Consultative Committee of Southern Railway to be reconstituted from 1-4-1980, the Assembly do recommend to the Government ot communicate to the General Manager Southern Railway, the name of the Member elected by this Assembly to serve on the Committee afore said for the period from 1-4-1980 to 31-3-1982."

"That as the South Eastern Railway Administration have requested the State Government to communicate the name and address of one representative of A. P. Legislature for the Zonal Railway Users' Consultative Committee, South Eastern Railway Headquarters at Calcutta for the term from 1-4-1980 to 31-3-1982 the Assembly do recommend to the State Government to communicate the General Manager, South Eastern Railway, the name of the Member elected by this Assembly to serve on the Committee aforesaid for the period from 1-4-1980 to 31-3-1982."

**Mr. Speaker**:—Resolutions moved.

I am to announce to the House that for the conduct of election of Representatives to serve on the Zonal Railway Users Consultative Committee of South Central Railway; Southern Railway; and South Eastern Railway, Headquarters at Calcutta, as mentioned in the Resolutions moved by the Minister for Roads & Buildings, I fix the following programme of dates:—

| | | | |
|---|---|---|---|
| 1. | Last date of making nominations | .. | 1-30 p. m., 22-3-1980 |
| 2. | Date of scrutiny | .. | 11-30 a. m., 24-3-1980 |
| 3. | Last date of withdrawal of candidature | .. | 1-30 p. m., 26-3-1980 (Wednesday) |
| 4. | Date of poll | .. | 10-00 a. m., to 2 00 p. m., 27-3-1980 (Thursday) |

5. Place of poll:— Committee Room of the Assembly Buildings, Hyderabad.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1980-81
## VOTING OF DEMANDS FOR GRANTS
### Multipurpose River Projects, Irrigation, Power Development, Minor Irrigation.

శ్రీ కె.బి.సిద్దయ్య:—అధ్యక్షా, మన రాష్ట్రంలో వ్యవసాయం ప్రధానమైన జీవనాధారం. 1955 లో పెద్ద, మధ్య తరహా ప్రాజెక్టుల క్రింద 1.67 మిలియన్ల హెక్టార్లకు నీటి పారుదల ఉంటే 1976-77 నాటికి 3.43 మిలియన్ల హెక్టార్లకు పెరిగింది. వాస్తవంగా మనం ఎంతో సాధించాము. కాని సాధించవలసింది ఇంకా చాలా వుంది. జిల్లాల వారిగా పరిశీలన చేస్తే, ఏ జిల్లాలలో వ్యవసాయం చేసుకునే భూములకు ఎంత శాతం నీటిని సరఫరా చేస్తున్నామని పరిశీలన చేస్తే, శ్రీకాకుళం జిల్లాలో 45 శాతం, తూర్పు గోదావరి జిల్లాలో 62 శాతం, పశ్చిమ గోదావరి జిల్లాలో 74 శాతం, కృష్ణా జిల్లాలో 61 శాతం, గుంటూరు జిల్లాలో 48 శాతం, ప్రకాశం జిల్లాలో 23 శాతం, నెల్లూరు జిల్లాలో 62 శాతం, చిత్తూరు జిల్లాలో 30 శాతం, కడపజిల్లాలో 31 శాతం, అనంతపురంజిల్లాలో 15 శాతం, కర్నూలుజిల్లాలో 9 శాతం, మహబూబ్‌నగర్ జిల్లాలో 11 శాతం, హైదరాబాదు

జిల్లాలో 15 శాతం, నల్గొండ జిల్లాలో 28 శాతం, ఖమ్మం జిల్లాలో 16 శాతం, వరంగల్లు జిల్లాలో 21 శాతం, మెదక్ జిల్లాలో 20 శాతం, నిజామాబాద్‌లో 44 శాతం, కరీంనగర్ జిల్లాలో 26 శాతం, అదిలాబాదు జిల్లాలో 5 శాతం. ఈ విధంగా మనం కొంత భూమికి మాత్రమే నీరు సరఫరా చేయగలుగుతున్నాం. సాగు చేస్తున్న భూమిలో నీటి పారుదల చేస్తున్న భూమి చాలా తక్కువ ఉంది. మనం మొత్తం భూమికి నీటి పారుదల చేయడం సాధ్యమా అన్నప్పుడు చేయడం సాధ్యమేనని ఆ విధంగా నీటి పారుదల చేయడానికి అవసరమైన నీరు మన రాష్ట్రంలో ఉందని పరిశీలన చేస్తే అర్థం అవుతుంది.

"is about 8.5 million hetcares total surface flow irrigation potential and 1.8 million hectares of ground water potential bringing the total to 10.3 million hectares according to the Irrigation Commission, 1972."

(Mr .Deputy Speaker in the Chair.)

10-10 a.m. దీనిని పరిశీలన చేస్తే భూమిమీద పడే నీటిద్వారా 8.5 మిలియన్ల హెక్టార్లు భూగర్భ జలాలవల్ల 1.8 మిలియన్ల హెక్టార్లు మొత్తము 10.3 హెక్టార్ల భూమికి నీరు సరఫరా చేయడానికి మన రాష్ట్రములో అవకాశం వుంది. మనము సాధించినది 1970-71 లో 4.2 మిలియన్ హెక్టార్స్, 1975-76కి 4.5 మిలియన్ హెక్టార్స్. 10.3 మిలియన్ హెక్టార్స్ భూమికి నీరు పారించడానికి వసతివుంటే 4.5 మిలియన్ హెక్టార్స్‌కి మాత్రమే యిస్తున్నాము. అందులోను రాయలసీమలో చేయవలసినది చాల ఎక్కువ వుంది. అక్కడ ఈనాడు వర్షపాతము తక్కువ. భూగర్భ జలము నానాటికి తగ్గిపోతున్నది. రాయల సీమలో ఊటకాలువలు సహితము ఎండిపోయి త్రాగడానికి నీరు లేని పరిస్థితి వుంది. ఇదే పరిస్థితి కొనసాగితే రత్నాలసీమ ఎడారిసీమగా మారే ప్రమాదము వుంది. కృష్ణా జలాలను రాయలసీమకు తరలించాలని కోరుతున్నాము. శ్రీశైలం నుంచి సోమశిలనుంచి కండేరు రిజర్వాయర్‌కి, కండేరునుంచి రాయల సీమకు నీరు రావలసివుంది. కృష్ణానదిలో నీరు లేదంటున్నారు. గోదావరిలో 1200 టి.ఎం.సి. నీరు వుంటే నేడు 28 శాతము నీరు వినియోగించుకొంటున్నాము. అక్కడ నీరు వుంది. అక్కడనుంచి ఇచ్చంపల్లి, పోలవరం నుంచి కెనాల్ ద్వారా కృష్ణానదిలోకి తీసుకువచ్చి నీరు యివ్వాలనేవాదన న్యాయము కాదు. కృష్ణా నదిలో నీరు యివ్వడానికి లేదని చెప్పడం న్యాయం కాదు. బచావత్ కమీషన్ అవార్డు ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కి 800 టి. ఎం. సి. కర్నాటకకు 700, మహారాష్ట్రకు 500 టి. ఎం. సి. కేటాయించబడింది. కర్నాటక, మహారాష్ట్రలు కేటాయించిన నీటికన్న ఎక్కువ నీరు వినియోగించకూడదు అని స్పష్టముగా వుంది. కాని ఆంధ్రప్రదేశ్ 800 టి. ఎం. సి. తోపాటు నదిలో లభించే మిగతా నీటిని ఉపయోగించుకొనవచ్చునని స్పష్టంగా వుంది. 1974లో ట్రిబ్యునల్ అవార్డు వస్తే యింతవరకు కృష్ణా నదిలో మిగతా నీరు ఎంత అనేది తేల్చకుండా పోవడం విచారకరము. కృష్ణా నదిలో నీరు వుందా

అనేది కాదు. తప్పకుండా వుంది రాయలసీమకు యివ్వడానికి. రాయలసీమకు యివ్వవలసిన అవసరంవుంది. శ్రీబాగ్ పాక్ట్ ప్రకారం రాయలసీమకు కృష్ణానది నీరు మొదట వినియోగించాలి. అందువల్ల కృష్ణ నీటిని రాయలసీమకు తరలించడానికి పూనుకోవాలని కోరుతున్నాను. ఇప్పుడు సర్వేకు పూనుకొంటే రాయలసీమకు నీరు రావడానికి సంవత్సరాలు పట్టే అవకాశం వుంది. ఈ మధ్య సర్వే ప్రారంభమైనట్లు తెలుస్తున్నది. అందులో గూడూరులో, శ్రీకాళహస్తిలో సర్వే ప్రారంభించారట. దీనివల్ల రాయలసీమ లోలెవెల్ ల్యాండ్స్‌కి నీరు లభించే అవకాశం వుంది. మెట్టప్రాంతాలు చిత్తూరు జిల్లాలోని సత్యవీడు ప్రాంతాలకు ఏ ప్రయోజనము వుండదు. హైలెవెల్‌లో వున్న భూములకు కూడ నీరు తీసుకొనడానికి దీర్ఘకాల ప్రణాళికలు వేసుకొని అవసరమైతే లిఫ్ట్ యిర్రిగేషన్ స్కీములు వేసుకొని నీరు వచ్చే ప్రయత్నము చేస్తే ఉపయోగకరముగా ఉంటుంది. ఇప్పుడు సర్వే చేయకుండా పోతే ఏమి ప్రయోజనం. హైలెవెల్ లాండ్స్‌కి నీరు వచ్చేదానికి ఇన్వెస్టిగేషన్ ప్రారంభించకపోవడం విచారకరం. కె. సి. కెనాలు 1866 లో నిర్మాణము చేశారు. 3 దశలలో పూర్తి చేయాలని వుంటే ఒక దశను పూర్తి చేశారు. కె. సి. కెనాలులో 3000 క్యూసెక్కుల నీరు పోతున్నది. దానిని 6000 క్యూసెక్కులకు పెంచాలని 1955 లో ప్లానింగ్ కమీషన్‌వారు చెప్పారు. రెండింతలు చేయాలంటే యింతవరకు ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకొనలేదు. 300 కోట్లలో చిన్నతరహా ప్రాజెక్టుకు 16 కోట్లు కేటాయించారు. కెనాల్స్ ద్వారా 45 శాతము, చెరువుల క్రింద 35 శాతము, గొట్టపు బావుల క్రింద 25 శాతము, బావులక్రింద 16 శాతము ఇతరత్రా 8 శాతము సాగు అవుతున్నది. మొత్తము నీటి పారుదలలో సగము కంటె ఎక్కువ చెరువులు, బావులద్వారానే చేస్తూంటే 5 శాతము కేటాయింపు చిన్న తరహా ప్రాజెక్టులకు యివ్వడం అన్యాయం.

శ్రీ బి. రామసుబ్బారెడ్డి (కనిగిరి):—అధ్యక్షా, 30 సంవత్సరాల క్రితము నాగార్జునసాగర్ రైట్ కెనాలు గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలోని మెట్ట తాలూకాలకు డిజైన్ చేయబడింది. నాగార్జునసాగర్ నీరు పెన్నా నదివరకు తీసుకుపోవాలని ఆనాడు తీర్మానము చేశారు. కాలము గడచినకొద్దీ మోపాడు రిజర్వాయరుకు కలుపుదామని ఇన్వెస్టిగేట్ చేసి ఎస్టిమేట్స్ తయారు చేశారు. అది రోజురోజుకు దిగజారి పోతున్నది. గుంటూరు జిల్లాలో వున్న బ్లాక్ కాటన్ శాయిల్‌కి అక్కరలేదని, మాకు ఐ. డి. క్రాప్‌కి నీరు యివ్వాలని చెబుతున్నాము. మోపాడు రిజర్వాయరుకి కలుపుతామని, పొదిలి, కందుకూరు, కనిగిరి ప్రాంతాలకు నీరు యిస్తామని చెప్పడం జరిగింది. కనిగిరి నీరు రాదు. మోపాడు రిజర్వాయరువరకు నీరు పోదు అని పోయిన సంవత్సరం ఇంజనీర్లు చెప్పారు. పొదిలిలో కొంత భాగము, కనిగిరిలో 8 వేల ఎకరాలు మిగతా నీరు కందుకూరుకు తీసుకుపోతామని చెప్పడం జరిగింది. దీనిపై పోయినసారి సుధాకరరావు గారు మంత్రిగా వున్నప్పుడు సభ్యులందరూ కలసి ఆయన గదిలో మీటింగు జరిగినప్పుడు ఇది అన్యాయం. మొదట పెన్నానది వరకూ పోతామని

చెప్పి, తరువాత ఈ విధంగా తగ్గించటం భావ్యంకాదు అని చెప్పి ఒక ఎగ్రిమెంటుకు రావటం జరిగింది. పొదిలి తాలూకాలో 50 వేల ఎకరాలు, కనిగిరి తాలూకాలో 89 వేల ఎకరాలు, కందుకూరు ఫిర్కాలో లక్ష ఎకరాల వరకు ఐ.డి. పాట్రన్ క్రింద ఇవ్వాలని ఎగ్రిమెంటుకు రావటం జరిగింది. దానిని ఇన్వెస్టిగేట్ చేయించి 4 లక్షలు ఎలాట్ చేశారు. కనిగిరి, పొదిలి తాలూకాలకు రాకుండా లెఫ్ట్ కెనాల్ క్రింద తీసుకు వెళుతున్నప్పుడు కాల్వలో లీకేజ్ 40 పర్సెంట్ వరకు ఎక్కువగా వున్నది. టైలెండ్ వరకు రాదని ఇంజనీరింగ్ స్టాఫ్ చెప్పటం జరుగుతున్నది. రైట్ లెఫ్ట్ కెనాల్సుకు లైనింగ్ చేసుకొంటే టైలెండ్ వరకు రావటానికి అవకాశం వుంది. కనిగిరి, పొదిలి తాలూకాలలోని నీటిలో 10 పర్సెంటు వరకు ఫ్లోరిన్ వుంది. దానిని తీసివేయటానికి నెదర్లాండ్ ప్రభుత్వం 10 కోట్ల రూపాయల ఖర్చుతో ఒక పథకం పెట్టారు. కనిగిరి, పొదిలి తాలూకాలలో మంచినీరు త్రాగటానికి సాగర్ వాటర్ కావాలని చెప్పాము. 78లో ముఖ్యమంత్రిగారు పబ్లిక్ మీటింగ్‌లో హామీ కూడా ఇచ్చారు. నాగార్జున సాగర్ నీరు మాగాణికి ఇవ్వనక్కరలేదు. ఐ.డి. పాట్రన్ క్రింద మెట్టకు ఇవ్వాలని వర్షాకాలంలో సముద్రంలోకి నీరు పోయేబదులు కాల్వల ద్వారా చెరువులలోనికి నీరు మళ్లించాలని చెప్పటం జరిగింది. కనుక మైనర్ ఇరిగేషన్‌కు ఎక్కువ డబ్బు కేటాయించి ఈ పనులు చేపట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. లక్ష్మీనారాయణ (మిర్యాలగూడ):—అధ్యక్షా, పెద్ద, మధ్య, చిన్న నీటి పారుదలకు సంబంధించిన మూడు పద్దులను కలిపి ప్రవేశపెట్టి వాటిపై మాట్లాడటానికి అవకాశం తక్కువ ఇచ్చారు. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద దాదాపు 46 స్కీములను సర్వే చేసి కొంత డబ్బు కూడ ఖర్చు పెట్టారు. యింకో 10 లక్షలు ఖర్చు పెడితే 15 వేల ఎకరాలు సాగయ్యే అవకాశం ఉంది. 76లో ఇంజనీరు పరిశీలించారు. పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొంటే ఎకరానికి రెండు కార్ల శిస్తు కడితే స్కీములు పూర్తవుతాయి. కనుక ప్రభుత్వం అదనంగా కొన్ని లక్షలు ఖర్చుపెట్టి మధ్యలో విడిచిపెట్టిన స్కీములను ఈ బడ్జెట్ కాలంలోనే పూర్తిచేయాలని కోరుతున్నాను. మూసి క్రింద వున్న పొలాలు నీరు లేకుండా ఎండి పోతున్నాయి. 6,7 కోట్ల రూపాయలతో మూసి ప్రాజెక్టు కడితే ప్రయోజనం వుంటుంది. సూర్యాపేట వరకూ నీరు పారించటానికి వీలు వుంటుంది. హుజూరాబాద్ తాలూకాలో నడిగుడెం దగ్గర వ్యవసాయ బావులలో నీరు లేక పంటలు పండటం లేదు. లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టుకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. రైతులు ఎప్లయి చేసుకొన్నారు. ప్రభుత్వం దానిని పరిశీలించి మెయిన్ కెనాల్ పోయిన ఏరియాలోని రైతులను ఆదుకోటానికి లిఫ్ట్ ఇరిగేషన్‌కు కార్యక్రమం చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. సుందరరామయ్య (ఆల్లూరు) :— అధ్యక్షా, ఈ పద్దుల పై మాట్లాడుతూ ప్రభుత్వ దృష్టికి కొన్ని విషయాలను తీసుకు రాదలచుకొన్నాను. మొదట విద్యుచ్ఛక్తికి సంబంధించిన పద్దు చూస్తే వారిచ్చిన ప్రోగ్రాము

పెర్ఫార్మెన్సు మధ్యవున్న గల్ఫ్ చూస్తేకొన్ని మార్పులుచేయవలసి వుందని మనవి చేస్తున్నాను. రూరల్ ఎలక్ట్రిఫికేషన్ క్రింద వారు The importance of rural development needs no emphasis as 80% of the population lives in villages - అని చెప్పారు. కాని పెర్ఫార్మెన్స్ చూస్తే హృదయవిదారకంగా వుంది. పాలసి స్టేటుమెంటు చూస్తే రూరల్ ఎలక్ట్రిఫికేషన్ క్రింద ది బోర్డు హేజ్ ఎలక్ట్రిఫైడ్ 826 విలేజెస్ అని అన్నారు. పోయిన సంవత్సరం బడ్జెట్ ను ఆమోదించేటప్పుడు 1651 గ్రామాలను ఎలక్ట్రిఫై చేస్తామని చెప్పి అప్పటి పద్దులకు ఆమోదం పొందారు.

10-30 a. m.

ఇప్పుడు చేసింది 826 మాత్రమే. సగానికి సగం చేయలేకుండా ఉంటే ఇక్కడ పద్దులు ఎందుకు పెడుతున్నారు, ఈ డిమాండ్సు ఎందుకు పెడుతున్నారు, ఎందుకు ఆమోదం అడుగుతున్నారు? రియలిస్టిక్ గా ఆమోదం తీసుకొని ఉంటె బాగుంటుందేమో. అసలు ఇవ్వడం కూడా రియలిస్టిక్ గా ఇస్తే బాగుంటుందేమోనని అనుకొంటున్నాను. పోయిన సంవత్సరం 1979-80లో టార్గెట్ 1500 పెడితె ఈ సంవత్సరం రియలైజబుల్ టార్గెట్ కెన్ బి ఓన్లీ 980 అని చెప్పారు. ఒక సంవత్సరంలో ఇంత తేడాతో ముందుకు వచ్చారు. ఇప్పుడు అడిగే పద్దులు రియలిస్టిక్ గా ఉన్నాయని ఎట్లాగ నమ్మాలో తెలియడం లేదు. న్యూ అగ్రికల్చరల్ సర్వీసెస్ లో 40 వేల సర్వీసెస్ పిర్ ప్రోగ్రాములో కమిట్ చేసి రియలైజు చెసినవి 29,133. 1979-80లో 45 వేల న్యూ అగ్రికల్చరల్ కనెక్షన్సు ఇస్తే ఈ సంవత్సరంలో Realisable connections can be only 38, 000 అన్నారు. అసలు ఇది యాక్చువల్ గా ఇచ్చేప్పటికి ఎంత ఇస్తారో తెలియదు కాని ఈ విధంగా పోతున్నది. పెర్ కాపిటా కంజంప్షనులో లైట్ల ఎచ్చీవ్ మెంటు ఫర్ ది 1978-79 — 94 యూనిట్సు అని చెప్పారు. Actually it has come to 85. will there be such a gap? In February, 1979, they have given a statement that likely achievement for 1978-79, i.e. within one month -- it will be 94. Now it is only 85. ఈ పద్దును మనం ఆమోదము చేయడం వీరు ఆ విధంగా ఖర్చు పెట్టడం జరుగుతున్నది. పోయిన సంవత్సరం ఇచ్చిన పద్దులు చూడండి. ట్రాన్స్ మిషన్ లైను అండ్ రైల్వే ఎలక్ట్రిఫికేషనుకు యాన్యువల్ ఫైనాన్షియల్ సేట్ మెంటులో ఉన్న వివరాలు చూడండి. 30 కోట్ల రూపాయలు ఆమోదిస్తే దానిలో యుటిలైజు చేసింది 24 కోట్ల 88 లక్షలు. డిస్ట్రిబ్యూషన్ అండ్ ఎలక్ట్రిఫికేషను క్రింద ఆమోదించింది 25 కోట్ల 65 లక్షలు. దానిలో వారు ఖర్చుపెట్టింది 17 కోట్ల 34 లక్షలు. 25%, 30% డిఫాల్టా? మీరు రియలిస్టిక్ గా పద్దులు అడగండి, రియలిస్టిక్ గా పద్దులు ఆమోదం పొందండి. ఏదో అడిగితే అక్కడ మురిగి పడిపోతుంది, మన ఇష్టం వచ్చినట్లు మనం డ్రా మంటే ఎలాగ? ఒక ట్రాన్స్ మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషనులోనే 13 కోట్ల 44లక్షలు సరండరు ఉంది. ఇది ఎందుకు వచ్చింది? ఈ తేడా ఎందుకు వచ్చింది? దీని క్రింద ఎక్కడా

సమాధానం లేదు. ఇప్పుడు అడిగే పద్దులలో కూడా ఈ విధంగా సమాధానం లేకుండా పోతుందేమో నాకు తెలియదు. 1980-81లో ఇచ్చిన ప్రోగ్రాం ప్రకారం ఇన్వెస్టిగేషన్సుకు పద్దు అడుగుతూ For the full exploitation of the Hydro power potential of about 2500 M. W. at 60% load factor, new projects are all to be investigated అని చెప్పి ఇచ్చారు. ఇది ఇన్వెస్టిగేషను చేయడానికి స్టాఫ్ పాటరన్ లేదు, ఆ స్టాఫ్ మాత్రం లేదు. What is this anomaly? Are we to believe that these are facts that you are giving? You remove the staff pattern, you delete the staff required for investigation and you programme so much to be done and you ask us to give acceptance for the amount. This is really as miserable situation where we are being placed. మిగతా ప్రోగ్రెస్ ఆఫ్ వర్క్సు ఇచ్చారు. వాటిలో నేను కొన్ని మాత్రమే చెప్పదలచుకున్నాను. నాగార్జునసాగర్ రైట్ కెనాల్ హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము క్రింద పోయిన సంవత్సరం 2 కోట్ల 40 లక్షల ఆమోదిస్తే దానిలో 1 కోటి 30 వేల రూపాయలు ఖర్చు పెట్టారు. ఇది ఎందుకు జరుగుతున్నదో తెలియదు. ఇది ఎందుకు సరండర్ చేస్తున్నారో తెలియడం లేదు. రేపు అయినా చేస్తారా, అంటే అదికూడా నమ్మకం లేదు, కనిపించడం లేదు. The management has become too small for the problems that it is facing. ఒకసారి అయిపోయింది, 15 నెలలు అయిపోయింది, ఇంతవరకు టెండరు డిసైడ్ చేయలేనటువంటి మేనేజిమెంటు ఎందుకు? వారు ఇవన్ని ఎందుకు ప్రోమిసెస్ చేయడం? మనం వినడం; మనం ఇక్కడ ఈ పద్దులు యాక్సెప్టు చేయడం? You better rearrange the Management if it cannot face the situation. పవర్ హౌసు ఎట్ బలిమెలకు పద్దులు అడిగారు. ఇంతవరకు ఒరిస్సా గవర్నమెంటు నుంచి సైటు తీసుకోలేకుండా ఉన్నాము. సైటు తీసుకోకుండా ఏమి ఖర్చు పెడతారు? అడ్వాన్సులు ఇచ్చి ఖర్చు పెడతారా? ఈ విధంగా చూస్తే ఇక్కడిచ్చిన ప్రోగ్రాముల యొక్క పెర్ఫార్మెన్సులో ఎన్నో డిఫాల్టు అయ్యే పరిస్థితిఉంది. ఈ విధంగా జరుగకుండా సత్వరైన యాక్షను తీసుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జయరాములు (వర్ధన్నపేట):—అధ్యక్షా, మధ్య తరహా నీటిపారుదల క్రింద వనపర్తి తాలూకాలో రాంపాడు అనే ప్రాజక్టుకు కాలువలు త్రవ్వడానికి 1977లో టెండర్లు పిలిచారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆ కాలువ పని పూర్తి కాలేదు. కాబట్టి తొందరగా ఆ కాలువ త్రవ్వించి నీరు వచ్చేట్లుచేసి ఆ భూమి సాగులోనికి వచ్చేట్లు చూడాలని మనవిచేస్తున్నాను. అట్లాగే సర్లాసాగర్ ఉంది. దాని క్రింద 4,800 ఎకరాలు సాగు కావడానికి అవకాశం ఉంది. కాని 2,800 ఎకరాలు మాత్రమే ఈనాడు సాగు అవుతున్నది. ఎందుకు ఆ విధంగా అవుతున్నది? ఆ చెరువునిండా నీరు ఉండి కూడా 2,800 ఎకరాలకే నీరు పారిస్తున్నారు. ఒక ఖరీఫ్ పంటకు మాత్రమే నీరు ఇస్తున్నారు. కాని రెవిన్యూ తీసుకునేప్పుడు ప్రాజెక్టు రేట్సులో డబుల్ ఎసెస్ మెంటు తీసుకొంటున్నారు. 6 మాసాలు నీరు

ఇచ్చి ఆ విధంగా శిస్తు వసూలు చేస్తున్నారు. ఇది సరైన విధానం కాదు. 8 నెలలకు పైన నీరు పారితే ప్రాజక్టు రేట్సు తీసుకోవాలి. ఎక్కడైతే మీరు ఖరీఫ్ పంటకు మాత్రమే నీళ్ళు ఇస్తారో అక్కడ సాధారణ చెరువుల క్రింద ఉండే రెవిన్యూను తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు సర్గాసాగర్ యొక్క అన్ని కాలువలకు లైనింగు చేయడం కన్నా సిమెంటుతో రాతికట్టడం చేడితే బాగుంటుంది. ఇప్పుడు లైనింగు చేసే విధానం సరైనది కాదు. జూరాల ప్రాజక్టు విషయంలో మొన్న నేను ఒక ప్రశ్న వేసాను. ఏప్రిల్ నెలాఖరువరకు ఇస్తామని అన్నారు. మా మహబూబ్‌నగర్ జిల్లాలో కొన్ని వందల మైళ్ళు కృష్ణానది ప్రవహిస్తున్నది. కాని మహబూబ్‌నగర్ జిల్లా డ్రౌట్ ప్రోన్ ఏరియా. కరువు ప్రాంతం. కాని కృష్ణా నది నీరు మాకు వచ్చే ఆస్కారం లేదు. 17.84 టి.ఎమ్.సి. నీరు మాత్రమే ఇస్తామని అంటున్నారు. దాని రెండవ దశలో 28.4 టి.ఎమ్.సి. నీరు రావాలి. కాని ఆ ప్రాజక్టును మరుగున పడవేసి దాని స్థలాన్ని మార్చి ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దానిని ఏప్రిల్ నెలాఖరుకు డిసైడ్ చేస్తామని అంటున్నారు. సెంట్రల్ గవర్నమెంటు పర్మిషనుకు వ్రాస్తామని అంటున్నారు. శ్రీశైలంలో ఉన్న నీరు రాయలసీమకు తీసుకొనిపెళ్ళండి, మాకు అభ్యంతరం లేదు కాని ఇవతల కాలువనుంచి అచ్చంపేట, నాగర్‌కర్నూలు, కొల్లాపురం, వనపర్తి, ఆత్మకూరు తాలూకాలకు కూడా నీరు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. చిన్న నీటివనరులను ఆధునీకీకరణం చేస్తామని అన్నారు. వనపర్తి లోపల పెద్ద చెరువులు 9 ఉన్నాయి. కృష్ణసముద్రం, రంగసముద్రం, రాయ సముద్రం - ఇటువంటివి ఉన్నాయి. ఖానాపల్లి చెరువు, శ్రీరంగపురం చెరువు, ఘనపురం చెరువు - ఈ మూడు చెరువుల గురించి గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఘనపురం చెరువు సర్వే చేసారు, ఎస్టిమేటు చేసారు. కాని ఇంతవరకు కాలేదు. ఆ చెరువులలో ఉండే నీరు వృధాగా వాగులలోకి పోతున్నది. ప్రాజక్టుల క్రింద ఉన్న కాలువలను ఏ విధంగా చేస్తారో ఆ విధంగా ఈ కాలువలను చేయాలని కోరుతున్నాను. ఈ మధ్య వచ్చిన సైక్లోనుకు మా దగ్గర 270 చెరువులు తెగిపోయాయి. ఆ గండ్లు పూడ్చారు. ఫీడర్ ఛానల్సు ఏమీ చేయలేదు. వాటికి సరిగా ఫండ్సు ఇవ్వలేదు. పూడ్చిన గండ్లు మరల వర్షాకాలం వస్తే తెగిపోతాయి. కాబట్టి సైక్లోన్ ఫండ్సు ఇచ్చి ఆ చెరువులను బాగు చేయించాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. జ్ఞానప్రకాశం(దర్శి):—అధ్యక్షా, నాగార్జునసాగర్ రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్ విషయంలో చాలా తీవ్రమైన ఆందోళన ప్రజలలో ఉంది. ప్రపంచ బ్యాంకు అగ్రిమెంటు ప్రకారం ఎటువంటి పరిస్థితులలోను రైట్ కెనాలుకు ఇచ్చినది లెఫ్ట్ కెనాలుకు, లెఫ్ట్ కెనాలుకు ఇచ్చినది రైట్ కెనాలుకు ట్రాన్స్‌ఫర్ చేయడానికి అవకాశాలు లేవు. కొన్ని ఋణాలు తక్కువ అయినాయనే నెపంతో లెఫ్ట్ కెనాలుకు 30 కోట్లు ఇచ్చి మా రైట్ కెనాలుకు ఇవ్వకపోవడం అన్యాయం. 1988కు తయారు అయ్యే అవకాశాన్ని ప్రకాశం జిల్లా దర్శికి చేసారంటే అది చాలా అన్యాయం. ఈ లైనింగు వర్కు కోసం బ్యాంకు ఏరియాకు కేటాయించిన 10-40 a. m.

5 కోట్ల రూపాయలను తీసుకొని వెళ్ళి నాన్ బ్యాంకు ఏరియాలో ఖర్చు పెడుతున్నారు. రైట్ కెనాలులో ఉన్న బ్యాంకు ఏరియాలో ఖర్చు పెట్టకుండా రైటు కెనాలుది కూడా లెఫ్ట్ కెనాలుకు డైవర్టు చేస్తున్నారు. అక్కడ రెండు డివిజన్సును వైండప్ చేస్తున్నారు. మళ్ళీ ఆ స్టాఫ్‌ను లెఫ్ట్ కెనాలుకు పంపిస్తు అక్కడ 30 కోట్ల రూపాయలు పెట్టారంటే ఆ ఏలేండులో ఉన్న ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారు. స్టాఫ్‌లో ఫ్రస్ట్రేషన్ అవుతుంది. పెద్ద ఆందోళన జరిగే అవకాశం ఉంది. కాబట్టి ప్రపంచ బ్యాంకు అగ్రిమెంటు ప్రకారం ఉన్న బడ్జెటును రైట్ కెనాల్‌కు రైట్ కెనాల్‌లో ఖర్చు చేసుకోవాలి. లెఫ్ట్ కెనాలుకు ఉన్న బడ్జెటును లెఫ్ట్ కెనాలుకు ఖర్చు చేసుకోవాలని కోరుతున్నాను. లిఫ్ట్ ఇరిగేషను గురించి చెప్పాలి. మార్కాపురం నుంచి గజ్జెలకొండవరకు 7 గ్రామాలు ఉన్నాయి. గత 5 సంవత్సరాల నుంచి ఒక లిఫ్ట్ ఇరిగేషను స్కీములో మొదట కాలువల ద్వారా నీరు పారించారు. కాని ఏలేండుకు రాలేదు. ఆ స్థాయిలో ఆ స్కీమును కాన్సిల్ చేసి పెద్దపెద్ద పైపులు వేసి ఆ పైపులద్వారా నీరు పంపించారు. కాని ఏలేండుకు నీరు రాలేదు. ఈ విధంగా చేసినా ఆ 7 గ్రామాలకు నీరు రాలేదు అంటె ఎంత దురదృష్టమో చూడండి. ఎలక్ట్రిసిటీ విషయం చెబుతాను. 1978లో తీసుకున్న ఎడాప్టెడ్ విలేజెస్‌కు ఇంతవరకు ఎలక్ట్రిఫికేషను కాలేదు. ఒక్క స్తంభం కూడా వేయలేదు. రెమ్యూనరేటివ్ కాదని చేయడం లేదు. ఇది మాకు పనిష్‌మెంటుగా ఉంది. లేకపోతే ఆ గ్రామాలను విత్ డ్రా చేసుకుంటే మేలు.

కనస్ట్రక్షను కార్పొరేషనును రీఆర్గనైజేషను చేయాలి. ఆ డిపార్టుమెంటులో స్కిల్డు, అన్‌స్కిల్డు అని లక్షల మంది కార్మికులు ఉన్నారు. వారిచేత ఆ వర్క్సు చేయకుండా కాంట్రాక్టర్లకు ఇస్తున్నారు. పి.డబ్ల్యు.డి., ఇరిగేషను, పంచాయతీ రాజ్—ఈ మూడు డిపార్టుమెంట్సును కోఆర్డినేట్ చేసి టెండర్లు బైటకు పోకుండా డిపార్టుమెంటల్‌గా చేయడానికి అవకాశం ఉండి కూడా చేయడం లేదు. కాబట్టి ఈ టెక్నిషియన్సుకు ఇన్‌సెంటివ్ ఇచ్చే స్కీమ్సు క్రింద వాటిని చేయాలని మనవిచేస్తున్నాను. దీనికి పైన చెప్పిన మూడు డిపార్టుమెంట్సువారితో ఒక కోఆర్డినేషను కమిటీ వేసి చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. రాములు (చలకుర్తి):— నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద ప్రతిసంవత్సరం రెండవ పంటకు ప్రభుత్వం, రైతుల మధ్య తగాదాలు జరుగుతున్నాయి. రెండవ పంటగా మెట్ట పంట వేయాలని ప్రభుత్వం చెబుతున్నది. అక్కడి భూములు రెండవ పంటకు మెట్ట పంట వేయడానికి సరిపోవని, మాగాణికే పనికి వస్తాయని రైతులు చెబుతున్నారు. ఈ విధంగా నిర్ణయించడంలో ప్రతిసంవత్సరం రైతాంగం బాధ పడుతున్నది కనుక శాశ్వతంగా ప్రభుత్వం ఒక నిర్ణయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. అక్క

మాకు లెఫ్ట్ కెనాల్ మీద కోఆపరేటివ్ పద్ధతి ద్వారా 17 లిఫ్ట్ ఇరిగేషను స్కీములు జరుగుతున్నాయి. వాటివల్ల లక్ష ఎకరాలు సాగులోకి వస్తుంది. శ్రీ జి.వి. సుధాకర రావుగారు మంత్రిగా ఉన్నప్పుడు అట్టి ఖర్చును ప్రాజక్టు ఖర్చు క్రింద ట్రీట్ చేస్తూ వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని నిర్ణయం చేసారు. కాని ఇంతవరకు తీసుకోలేదు. వెంటనే ఆ లిఫ్ట్ ఇరిగేషను స్కీములను ప్రభుత్వమే తీసుకొని నడపాలని మనవి చేస్తున్నాను. హై లెవెల్ కెనాల్ ఏదైతే ఉందో దానిలో 550, 570 లోపల ప్రభుత్వం సర్వే చేసింది కాని దాని మీద ప్రభుత్వం ఇంతవరకు చర్య తీసుకోలేదు. దానికి ఈ బడ్జెటులో ప్రొవిజను ఏమి పెట్టలేదు. దీనివల్ల తక్కువ ఖర్చులో ఎక్కువ ఫలితం సాధించడానికి అవకాశం ఉంది. కేవలం 20 కోట్ల లోపల 70 వేల ఎకరాలు సాగు క్రిందకు వస్తుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే దానిని చేబట్టాలని మనవిచేస్తున్నాను. మైనరు ఇరిగేషను టాంకుల యొక్క కట్టలు తెగిపోయాయని ప్రభుత్వం దృష్టికి ఎన్నిసార్లు తీసుకొని వచ్చినా వాటిని చేబట్టడం లేదు. మైనర్ ఇరిగేషన్ టాంకుల యొక్క ఆ పనులను చేబట్టాలని మనవిచేస్తున్నాను. చేబట్టినటువంటి మైనర్ ఇరిగేషను వర్క్సుకు తక్కువ ప్రొవిజను పెట్టారు కనుక అది ఎక్కువ చేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డాక్టరు వై. ఎస్ రాజశేఖర రెడ్డి (పులివెంద్ల) :— అధ్యక్షా, ఒక ముఖ్యమైన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తాను. పులివెందల బ్రాంచి కెనాల్ అనేది హై లెవెల్ కెనాల్ యొక్క ఎక్స్‌టెన్షన్. తుంగభద్ర ప్రాజక్టునుంచి వచ్చే హై లెవెల్ కెనాలును, ఎక్స్‌టెన్షను వచ్చేదానిని పులివెందల బ్రాంచి కెనాలుగా రూపొందించారు. ఒరిజనల్‌గా మెకాలే గారు రూపొందించిన ఈ స్కీమును 1972లో మొదలు పెట్టారు. పులివెందల బ్రాంచి కెనాల్ యొక్క లేటెస్ట్ ఎస్టిమేటెడ్ కాస్టు 757 లక్షలు. దానికి మార్చి 1979 వరకు 438 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. Provision during 1979-80 was 45 lakhs and out of this Rs. 23.8 lakhs only was spent. పోయిన సంవత్సరం పులివెందల బ్రాంచి కెనాలుకు 45 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పడం జరిగింది. కాని 1979వ సంవత్సరం మొదలు అయిన తరువాత 2, 3 నెలలకు పులవెందల బ్రాంచి కెనాలులో జరుగుతున్న నాలుగు సబ్ డివిజన్సును క్లోజ్ చేయాలని గవర్నమెంటు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కాని ఇంజనీరింగు డిపార్టుమెంటువారు ఇవి అవసరం. వీటిని క్లోజ్ చేస్తే సగానికి పైన ఖర్చు పెట్టబడిన స్కీము పూర్తిగా నిలిచిపోవడానికి అవకాశం ఏర్పడుతుంది, కనుక వీటిని క్లోజ్ చేయడానికి వీలులేదని చెప్పారువారు. వీరు కొట్లాడుకుంటూ ఉంటే మధ్యలో మేము తలదూర్చి పీపుల్సు రిప్రజంటేటివ్సుగా అవి క్లోజు చేయడానికి వీలులేదని, ఇంకా ఎక్కువ బడ్జెట్ ఎలొకేషను కావాలని చెప్పడం జరిగింది. అప్పటినుంచి ప్రతి రెండు నెలలకు ఒకసారి టెంపరరి ఎక్స్‌టెన్షను ఇస్తూ వస్తున్నారు. కాని పోయిన సంవత్సరానికి ఇచ్చిన 48 లక్షలు ఖర్చు పెట్టలేని

దయనీయమైన పరిస్థితి ఈ కెనాలుకు వచ్చింది. పోయిన సంవత్సరం 48 లక్షలు ప్రొవైడ్ చేస్తే దానిలో కేవలం 23 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. గడిచిన 6 మాసాల నుంచి ఇంజనీర్లకు జీతాలు తప్ప ఏమీ పని జరగడం లేదు అక్కడ. మేము పబ్లిక్ యాజిటేషను జరపడం జరిగింది. చాలా టెలిగ్రాములు ఇచ్చాము. దయచేసి మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పుడు ఈ స్కీముకు ఈ సంవత్సరం 30 లక్షల రూపాయలు ఇస్తామంటున్నారు. ఈ నాలుగు సబ్ డివిజన్లే కాకుండా ఒక పూర్తి డివిజన్ ను పెట్టి పులివెందుల బ్రాంచి కాల్వస్కీము వెంటనే పూర్తి చేయకపోతే అక్కడ జరగబోయే వాటికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుది. పులివెందుల బ్రాంచి కాల్వకు ఎక్స్‌ట్రా బడ్జెటు ఫండ్సు ఇవ్వాలి. 75 శాతం కాల్వ త్రవ్వకం అయిందని, డిస్ట్రిబ్యూటరీ 31 కిలోమీటర్లు అయిందని అన్నారు. కానీ ఇంతవరకు నీరు ఇవ్వలేదు. జూలై వరకైనా నీరు ఇవ్వాలని కోరుతున్నాను. పులివెందుల బేలన్సింగు రిజర్వాయరు (చిత్రావతి) నిర్మించాలని ప్రతిపాదించడం జరిగింది. ఓబుల రెడ్డిగారిని తీసుకువెళ్లి చూపించి, దాని అవశ్యకతను గురించి వారికి చెప్పడం జరిగింది. దానిని మంజూరు చేస్తామని వారు చెప్పారు. కానీ అది ఇంతవరకు మంజూరు కాలేదు. ఈ సంవత్సరమైనా చేయాలి. ఈ బడ్జెటులో అండర్ కన్సిడరేషన్ అని అన్నారు. అది ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరంలో కూడా కన్సిడరేషన్‌లోనే ఉంటుందా ? ఈ
10-50 a. m. సంవత్సరమైనా దీనికి బడ్జెటు కేటాయించి పని ప్రారంభించాలని కోరుతున్నాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) :— అధ్యక్షా, ఈ మూడు డిమాండ్సు ఎంత ప్రాధాన్యత కలవో మీకు తెలుసు. అటువంటివాటి పైన మాట్లాడటం ఎంతో సంక్లిష్టమైన విషయం. దాదాపు 300 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాలని ఉన్నది. అందులో చిన్న నీటివనరులకు 16 కోట్ల రూ. లు ఉన్నది. అందులో ఆరు, ఏడు కోట్ల రూపాయలు ఖర్చు చూపించడం జరిగింది. మిగతా డబ్బు సమితిలలో ఖర్చుపెట్టాలంటే, సమితికి 5 వేల రూపాయలు కూడా వచ్చే అవకాశం లేదు. మా ప్రాంతంలో బండలు ఉండి, బావులలో నీరు లేదు ఇంజన్లు పెట్టి చేసుకుందామంటే డీజిల్ సప్లయి చేయలేము. కరంటు సప్లయి చేయలేము. డి-83 కెనాల్ క్రింద మార్చి 15 వరకు నీరు ఇస్తామనడంవల్ల పొలాలన్నీ చెడిపోయే ప్రమాదం ఉంది. డీజిలు, కరంటు సప్లయి చేయలేనందువల్ల నీరు కొరత ఉన్నందువల్ల కుంటలకు, అడ్డకట్టలు వేసి, రైతులకు నీరు అందించే అభివృద్ధి ప్రాతిపదిక మీద చేపడితే తప్ప ఈ నీటికొరతను తీర్చలేము. ఈ సోషలిజమ్ తీసుకురాలేము. శ్రేయోరాజ్యం కావాలంటే జాతీయాభివృద్ధికి ఏలాంటి లిటిగేషన్సు లేకుండా ఈ కార్యక్రమం తీసుకోవాలి. రోడ్లు, పాఠశాలలు ప్రతి గ్రామానికి ఎలా అవసరమో ఈ నీటివనరులు కూడా అవసరమే. ఇప్పుడు నీటి సదుపాయం విషయం ఎంత క్లిష్ట పరిస్థితిలో ఉందో చెప్పలేము. గత రెండు సంవత్సరాలుగా సింగరాయ ప్రాజక్టు నిర్మాణం కావాలని ముఖ్యమంత్రికి, అధికారులకు చెప్పడం జరిగింది. అది మైనర్ ఇరిగేషన్ అని, కాదు మేజర్ ఇరిగేషన్ అని ఇన్‌వెస్టిగేషన్ సందర్భంలోనే ఆ రెండు డిపార్టుమెంట్సు మధ్యపడి నలిగిపోతున్నది. అది ఒక

రూపం దాల్చకుండా పోతున్నది. లోయిర్ మానేరు డామ్‌ను పెద్ద ప్రాజక్టు చేయాలనుకుంటున్నాము. దాని క్రింది మునిగిపోయే ప్రాంతాలవారి దుర్భర పరిస్థితిని గమనించి, వారికి సావకాశంగా సరైన పైసు ఇవ్వడానికి ఆలోచన చేసి అవకాశం కలిగించాలని కోరుతున్నాను. ఈ ప్రాజక్టుల నిర్మాణం జాతీయాభివృద్ధి పథకాలను చేపట్టి కార్యక్రమం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి. నాగేశ్వరరావు (పొన్నూరు) :— అధ్యక్షా, మా ఏరియాలో నల్లమడ మురుగు పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అక్కడి ప్రజల కోరిక, ఆందోళనను అనుసరించి 4 కోట్ల రూపాయలు దానికి మంజూరు చేసింది. దాదాపు రెండున్నర కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. పని ఎందుకు ఆగిందని ఇంజనీర్లను అడిగితే వారు ఇంకో కోటిన్నర రూపాయలు వస్తేగానీ మొత్తం పని పూర్తి కాదు అంటున్నారు. ఈ సంవత్సరం డ్రయినేజికి కేటాయించిన డబ్బులో నుంచి ఆ మిగతా డబ్బు కూడా రిలీజు చేసి వర్షాకాలం వచ్చేలోపల నల్లమడ డ్రయినేజి పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నల్లమడ ఎగువ ప్రాంతంలో ఉన్న మురుగు సమస్యను పరిష్కరించడానికి, నక్కవాగు మురుగు సమస్యను పరిష్కరించడానికి టెండర్లు తయారయ్యాయని అంటున్నారు. వాటిని తొందరగా నిర్ణయించి నాగార్జునసాగర్ క్రింద ఈ మురుగు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. తెనాలి, పొన్నూరు తాలూకాలలో అరటి తోటలు తమలపాకుల తోటలు ఎక్కువగా ఉన్నాయి. వారికి డీజిలు లేనందువల్ల పంపుసెట్లు పనిచేయడం లేదు. అక్కడి పరిస్థితులు చాలా తీవ్రంగా ఉన్నాయి. వ్యవసాయానికి 8 గంటలు కరంటు ఇస్తాము అంటున్నారు. వాస్తవానికి రెండు గంటలు కూడా ఉండడం లేరు. గంటకు ఒకసారి ఇవ్వడం, మధ్యలో మాని వేయడం జరుగుతున్నది. అలా చేయకుండా కరంటును సరిగ్గా ఇవ్వాలని. 8 గంటలు కంటిన్యువస్‌గా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ వి. బి తిరుమలయ్య (వికారాబాద్) :— అధ్యక్షా, చిన్నతరహా, పెద్దతరహా నీటిపారుదల మంత్రులు ప్రవేశపెట్టిన డిమాండ్సును బలపరుస్తున్నాను. మా వికారాబాద్ తాలూకా వెనుకబడిన ప్రాంతం. హరిజన నియోజకవర్గం. అక్కడ ఉన్న కోరిచేటిపల్లి ప్రాజక్టును రెండుసార్లు సర్వే చేశారు. కానీ ఇంతవరకు దానికి ఎస్టిమేటు లేదు, బడ్జెటు లేదు. తాండూరు వికారాబాద్ రోడ్డులో ఒక కల్వర్టుకు టెండర్లు పిలిచారు, కేన్సిలు చేస్తున్నారు. ఎందుకు? డబ్బు ఉన్న తరువాత కూడా ఇంజనీర్లు టెండర్లు పిలిచి కేన్సిల్ చేయడం ఎందుకు? దానివల్ల రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉన్నది. దానిని, వెంటనే తీసుకోవాలి. వికారాబాద్ తాలూకాలో చిన్న చిన్న 8 ప్రాజక్టులు మంజూరు అయితే కర్ణాటకకు ఎఫెక్టు అవుతుందని కేన్సిల్ చేశారు. మరి మన రాష్ట్రంలో బాధపడాలా? ఆ విషయం మంత్రి తన జవాబులో చెప్పాలి. నేను ఒక లెటర్ వ్రాస్తే దానికి జవాబు వ్రాసిపంపుతాను అన్నారు. వాటిని వెంటనే తీసుకోవాలని కోరుతున్నాను. మాకు నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నది.

పంచాయితీరాజ్ మంత్రిగారికి తెలుసు. సర్వే చేస్తే కూడా ఎక్కడా నీరు లేదు. చిన్న చిన్న కట్టలు వేస్తే నీరు దొరుకుతుంది. మంత్రిగారు దాని మీద శ్రద్ధ తీసుకుని చేయించాలని కోరుతున్నాను. సర్వే చేసి మంజూరు అయిన ఆ చిన్న చిన్న 8 ప్రాజెక్టులను కేన్సిలు చేయకుండా వెంటనే చేపట్టాలని కోరుతున్నాను.

11-00 a. m.

శ్రీ కె. బి. చెన్న మల్లప్ప (రాయదుర్గ్) :—అధ్యక్షా, అనంతపురం జిల్లా, రాయదుర్గ్ తాలూకాలో భైరవానితిప్ప అనే ప్రాజెక్టు 22 స వత్సరాల క్రితం కట్టారు. దానిలో ఉన్న కొన్ని సమస్యలను నేను మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచాను. వేప్ ఏక్షనుతో ఒక అడుగు నీళ్లు బైటకు పోతున్నాయి, దాని గురించి ఎన్నోమార్లు అడిగాను. ఈ వేప్ ఏక్షను కంట్రోలు చేయడానికి ఆ గేట్స్ హైట్‌ను మూడు అడుగులు పెంచమని అడిగాను. ఆ కెనాల్స్‌కు లైనింగు లేక ప్యూజింగు ఎక్కువై నీరు ఎక్కువగా వృధా పోవడం కాకుండా పంట పండే భూములు కూడా దెబ్బ తింటున్నాయి కాబట్టి లైనింగు వేయాలని మనవి చేస్తున్నాను. డ్రెయినేజెస్ లేవు. అవి లేకుండా మాకు ప్రాజెక్టు అనవసరం. ఆయకట్టు రోడ్లు అడిగితే స్టేట్ గవర్నమెంటులో ఫండ్సు లేవంటున్నారు. అది ఎట్లాగో నాకు అర్థం కావడం లేదు. ఏమైనా ఫండ్సు స్టేట్ గవర్నమెంటు ఫండ్సు కాని లేక సెంట్రల్ గవర్నమెంటు ఫండ్సు కాని, ఈ ఆయకట్టు రోడ్సు వేస్తే తప్ప మాకు సాగు చేయడానికి వీలులేకుండా ఉంది. నీరు ఎక్కువ వేస్టు కాకుండా డిస్ట్రిబ్యూషన్‌లో బేడుబాదుల్లో డివైడింగు డామ్స్ కావాలని మనవి చేస్తున్నాను. ఇంతవరకు పతను లేదు. రాయలసీమలో అనంతపురం జిల్లాలో వర్షపాతం తక్కువన్నది అందరికి తెలిసిన విషయమే. ఎప్పుడైనా ఏ రెండు మూడు సంవత్సరాలలో వచ్చిన వర్షం నీటిని పెర్కులేషన్ టాంక్సు కట్టి సర్కులేషన్ ద్వారా లిఫ్టు ఇరిగేషన్ చేసుకుందాము అనుకుంటే ఇప్పుడు కృష్ణా బేసిన్ అని, పెన్నా బేసిన్ అని పెట్టారు. తద్వారా ఆ కమిటీకి పోవడం. మేము పెట్టిన ప్రపోజల్సు అన్నీ పోతున్నాయి. మీరు అనంతపురం జిల్లాను, రాయలసీమను రక్షించాలి అనుకుంటే కృష్ణా బేసిన్, పెన్నా బేసిన్ నుంచి ఆ జిల్లాను తీసివేయండని మనవి చేస్తున్నాను. నాలుగైదు సార్లు ఈ అసెంబ్లీలో మనవి చేస్తే మంత్రుల నుంచి రిప్లయి కూడా రావడం లేదు. అనంతపురం జిల్లాకు శ్రీశైలం నుంచి కాని తుంగభద్ర నుంచి తప్ప వేరే నీరు ఇవ్వడానికి ఎక్కడా అవకాశం లేదు. సృష్టి అలాగే ఉంది. దైవము కూడా మామైన కోపించి ఉన్నాడు. దానికోసం మిగులు కృష్ణా నీటిని కర్నాటకకు ఇచ్చి కర్నాటక లోని భద్రా ప్రాజెక్టును చి కాని తుంగభద్ర ఎత్తు ప్రదేశాల నుంచి కాని అనంతపురం జిల్లాకు నీరు కొని వస్తే మాకు శాశ్వతమైన కరువు నివారణకు అవకాశం ఉంటుంది. నేను అటువంటి సమస్యలను గురించి ఇదే అసెంబ్లీలో నాల్గవ తూరి మాట్లాడుతున్నాను. ఇదేకాకుండా అధికారులకు లెటర్స్ కూడా వ్రాశాను. పోనీ మాకు కరువైనా లెటర్స్‌కు రిప్లయి ఇవ్వడానికి కరువా? భైరవానితిప్ప ప్రాజెక్టు విషయంలో ఎన్నో లెటర్స్ వ్రాసే బు

తక్కువ ప్రాజెక్టు కాకుండా మమ్ములను బుద్ధి తక్కువ చేస్తున్నారు ఈ ఉద్యోగస్తులు. కనీసం యం. యల్. ఏలు వ్రాస్తే వాటికి రిప్లయి ఎందుకు ఇవ్వరు ?

మిస్టరు డెప్యూటీ స్పీకరు :— మీరు మంత్రిగారి దృష్టికి తీసుకురండి, దాని విషయం వారు చూస్తారు.

శ్రీ కె.బి. చెన్నమల్లన్న: — మేము ఎందుకు అడగాలి, ఎందుకు ప్రజాప్రతినిధులుగా ఇక్కడికి రావాలి? దాని గురించి చర్యలు తీసుకొని ఏమైనా అవకాశాలు ఉంటే చేయవలసిందిగా మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ సి.పి. శేషారెడ్డి (సర్వేపల్లి):— అధ్యక్షా, ముగ్గురుమంత్రులు ప్రతిపాదించిన డిమాండ్సును బలపరుస్తూ నెల్లూరు జిల్లాకు సంబంధించినంత వరకు అక్కడి రైతాంగమునకు ప్రాణప్రదం అయినటువంటి, ముఖ్యంగా మెట్ట తాలూకా రైతాంగానికి ఫలప్రదం అయినటువంటి సోమశిల ప్రాజెక్టు విషయంలో చాలా నత్తనడక నడుస్తోందని చెప్పడానికి విచారిస్తున్నాను. రు.38 కోట్లతో పూర్తయ్యే సోమశిల ప్రథమ దశకు ఇప్పటికికూడ ఈ బడ్జెటులో రు 8 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. ఈ రు.8 కోట్లలో సబ్ మెర్జ్‌డ్ లాండ్సుకు సంబంధించినంతవరకు లాండు ఎక్విజిషన్ డబ్బులుఇవ్వవలసినవి ఉన్నాయి. బహుశా ఇది దానికి సరిపోతుంది ఏమో ? ఈ విధంగా సోమశిల ప్రాజెక్టు నిర్మాణము చేస్తే ఎన్ని సంవత్సరాలలో ఇది పూర్తవుతుందో ఆలోచించమని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ఇప్పటికే అనేక ప్రాజెక్టులు పెన్నకు ఎగువ కట్టిన దాని వల్ల పెన్న డెల్టా ఆధునీకరణ జరగలేదు ఈ వచ్చిన నీటిలో కూడ పెన్న డెల్టాలో ఈ సంవత్సరం నెల్లూరు, కోవూరు తాలూకాల రైతాంగానికి ముఖ్యంగా ఐఆర్-20 పైరు పెట్టుకొన్న రైతాంగానికి నీరు లేక ఎండిపోయిన ఉదంతాలు ఉన్నాయి. ఈ విధంగా కాకుండా సోమశిల ప్రాజెక్టుకు ఎక్కువ నిధులు కేటాయించవలసిందిగా మనవి చేస్తున్నాను.

కనుపూరు కాలువకు సంబంధించి ఈ సంవత్సరం రు.60 లక్షలు ఎలాట్ చేశారు. రు.80 లక్షలు ఎలాట్ చేస్తే ఈ సంవత్సరముతో కనుపూరు కాలువ పూర్తయ్యే అవకాశం ఉండేది, దీనికి కూడా ఎక్కువ నిధులు కేటాయించవలసిందిగా మనవి చేస్తున్నాను.

విద్యుదీకరణకు సంబంధించి గతములో కూడా ముఖ్యమంత్రిగారికి అనేక పర్యాయములు మనవి చేయడం జరిగింది. ఈ విద్యుదీకరణ అనేది కేవలం హరిజన, గిరిజన పల్లెలకు సంబంధించి ఒక ఎగ్జమ్షన్ ఉంది, జి.వో.లో. కాని అంతకన్న అధమాధంగా జీవిస్తూ ఇటు బకింగ్‌హామ్ కెనాల్‌కు అటు సముద్రమునకు మధ్య ఉన్న పల్లె గ్రామాలు చాలా ఉన్నాయి. వీరు అత్యధికమైన పేదలు. అటువంటి ప్రజలకు చీకటిని తొలగించి వెలుగును ప్రసాదించవలసిందిగా మనవిచేస్తున్నాను.

ఈనాడు రహదారుల మీద రద్దీ ఎక్కువ అయిన దానివల్ల కమ్యూనికేషన్స్ క్కువయి అనేక ఏక్సిడెంట్సు అవుతున్నాయి. ముఖ్యంగా ఈ బకింగ్‌హామ్

కెనాల్ బాగుగా నడుస్తున్న రోజులలో ఎన్నో రవాణా సౌకర్యాలు మద్రాసు నుంచి బకింగ్‌హామ్ కెనాల్ ద్వారా జరుగుతూ ఉండేవి. ఇప్పుడు ఎలాట్ చేసే ప్రాతిపదిక ఏమంటే ఏదో మార్చి నెల 1, 2 తేదీలలో బకింగ్‌హామ్ కెనాల్‌కు కొన్ని నిధులు కేటాయించడం 31 వ తేదీతో అయిపోవడం జరుగుతోంది. ఆ విధంగా కాకుండా నిధులు ఎక్కువగా కేటాయించి బకింగ్‌హామ్ కెనాల్‌కు ఒక యుద్ధ ప్రాతిపదిక మీద ఈ కాలువనంతను రిపేర్ చేయడానికి ప్రయత్నము చేయవలసినదిగా నేను మనవి చేస్తున్నాను.

మన ప్రతిపక్ష నాయకులు కొంతమంది ప్రసంగిస్తూ—మామూలుగా ఈ పరిపాలన అనేది మొత్తము మీద జరుగుతోంది అని, అది మంత్రుల సమిష్టి బాధ్యత ఉంటుంది అని అందరికి తెలుసును. కాని కొంతమంది ప్రతిపక్ష సభ్యులు మాట్లాడే దానిలో కొంతమంది మంత్రులు పెద్ద మనుష్యులుగా చెప్పడం, అదే విధంగా కొంత మంది చీఫ్ ఇంజనీర్సు మంచి వారు కొంత మంది మంచివారు కాదు అని ఈ విధంగా ఈ ప్రభుత్వాన్ని విమర్శించడం, ఒక కాకా పద్ధతిగా ఈ ప్రభుత్వంలో ఉండె కొంతమంది పెద్దలను, కొంతమంది ఆఫీసర్సును కాకా పట్టి వారి చేత పనులు చేయించే విధానముగా ఉందని మనవి చేస్తు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె నరసింహారెడ్డి :— అధ్యక్షా, ఈ ఇరిగేషన్, పవర్ పద్దులను బలపరుస్తూ మేజర్ ఇరిగేషన్ పద్దులలో నేను వివరాలలోకి పోకుండా మీరు ఇచ్చిన సమయంలో ముఖ్యమైన రెండు లోపాలను చూపిస్తున్నాను. అధ్యక్షా, మీకు తెలుసు, దిగువ మానేరు నుంచి హైదరాబాదుకు షామీరుపేట ద్వారా నీరు తీసుకు రావాలనే ప్రతిపాదన ఏదయితే ఉందో ఆ ప్రతిపాదన ఈ మెట్ట ప్రాంతాలకు - కరీంనగర్, వరంగల్లు, మెదక్, నల్లగొండ, హైదరాబాదు జిల్లాలకు ఉపయోగపడే ప్రాజెక్టు నుంచి లిఫ్టు ఇరిగేషన్ ద్వారా దిగువ మానేరు ద్వారా హైదరాబాదుకు తీసుకురావలసిన అవసరం ఎంతయినా ఉంది. అది ఈ బడ్జెటులో చేర్చకపోవడం చాలా విచారకరం. ముఖ్యమంత్రిగారు మా జిల్లాలో పర్యటించినప్పుడు వారు హామీ కూడా ఇచ్చారు. ఈ స్కీమును - దిగువ మానేరు నుంచి హైదరాబాదుకు షామీరుపేట ద్వారా నీరు తీసుకొస్తాము అన్నారు. దానిని ఈ బడ్జెట్‌లో చేర్చక పోవడం చాలా ఆశ్చర్యకరంగా ఉంది. దానిని తప్పకుండా ఈ బడ్జెటులో ఇన్‌క్లూడు చేయాలని కోరుతున్నాను.

మైనర్ ఇరిగేషన్ గురించి ఒక మాట చెప్పాలి. మైనర్ ఇరిగేషన్ తెలంగాణా ప్రాంతములో ఒక వైపు కృష్ణా, ఒక వైపు గోదావరి ఉంది కాని అన్ని ఈ జిల్లాలకు ఏ మాత్రం ఉపయోగపడకపోయిన పరిస్థితిలో చిన్న చిన్న చెరువులు ఎక్కడైనా తీసుకున్నప్పుడు అది కృష్ణా బేసిన్ అనో, మూసి బేసిన్ అనో 500 ఎకరాలు 600 ఎకరాలు కాస్తు అయ్యే చిన్న చిన్న ప్రాజెక్టులు తీసుకోకపోవడం చాలా విచారకరం. మీకు తెలుసు, మీ ప్రక్క గ్రామమైన మల్కాపూర్‌లో. చుక్కేటి వాగుపైన ఒక చెరువు నిర్మించాలని ప్రపోజల్సు

వచ్చినప్పుడు ఈ వాటర్ రిసోర్సెస్ కమిటీ వారు కూర్చొని ఇది ఏదో కృష్ణా బేసిన్ కనుక దానిని రిజెక్టు చేశారు. దాని క్రింద 600 ఎకరాలు ఉంది, చిన్న రైతులు ఉన్నారు. చిన్న చిన్న చెరువులను మాత్రము తీసుకునే ఏర్పాటు చేయాలని మైనర్ ఇరిగేషన్ మంత్రి గారికి మనవి చేస్తున్నాను. ఇక ఎలక్ట్రిసిటీ విషయం వచ్చినప్పుడు ఒక మాట చెప్పాలి. ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పినట్లు భువనగిరిబ్లాకులో 97 పర్సెంట్, ఆలేరు బ్లాకులో సెంట్ పర్సెంట్ అని వారు వ్రాస్తూవుంటారు. కాని ఎలక్ట్రిఫికేషన్ పద్ధతిని మార్చాలి. ఊరి ప్రక్కకు తీసుకువచ్చి లైటు వేయడం కాదు. ఊరిలో మొత్తం 11-10 a. m. బావులకు ఇస్తే తప్ప లాభంలేదు. ఇప్పుడు మీరు ఇచ్చినదానికంటే ఇంక ఐదు, ఆరింతలు ఎక్కువ డిమాండు ఉన్నప్పుడు సెంట్ పర్సెంట్ ఎలక్ట్రిఫికేషన్ అని చెప్పడంతో అర్థంవుండదు. ఇక మెటీరియల్ విషయంచూస్తే ఒకసారి పోల్స్ వుండవు, పోల్స్ ఉంటే వైర్ వుండదు, వైర్ వుంటే నట్స్ మొదలైనవి వుండవు. ఈ విధంగా నెలలకొద్ది ఆగుతున్నారు. ఈ ఎలక్ట్రిసిటీ బోర్డువారికి ఈ సభపైన, మంత్రిగారిపైన ఎలాంటి గౌరవం లేదేమో అనుకొంటున్నాను. మీకు తెలుసు, గతంలో ఒకసారి నేను 329వ రూలు క్రింద మాట్లాడుతూ వాళ్ళు డిబెంచర్లు కట్టినవాళ్లకే ఇస్తామనడం, డబ్బు కట్టలేని వాళ్లకు కరెంటు ఇవ్వము అనే పద్ధతి తప్పు అని చెప్పినప్పుడు, లేదు, మేము అందరికి కరెంటు ఇస్తున్నాం. సీనియారిటి ప్రకారం మాత్రమె ఇస్తున్నాం అని మంత్రిగారు చెప్పారు. డిబెంచర్సు కట్టినవాళ్లకే ఇస్తామని కాదు అని కూడా అన్నారు. నా దగ్గర బోర్డు ప్రొసీడింగ్సు వున్నాయి. ఎగ్రికల్చరల్ కనెక్షన్స్‌కోసం వెయ్యిరూపాయలు కట్టినవాళ్లకు మరియు ఇండస్ట్రీస్‌కు ప్రైయారిటి ఇవ్వమని అన్నారు. కాని మంత్రిగారు ప్రైయారిటి అనే సమస్యే లేదని చెప్పారు. సీనియారిటి ప్రకారం ఇస్తామని వారు అంటే బోర్డు ప్రొసీడింగ్స్ మాత్రం ఈ విధంగా వున్నాయి. కాబట్టి మీరు సభా గౌరవాన్ని కాపాడాలి. మంత్రిగారు హౌసులో హామీ ఇచ్చిన తరువాతకూడా ఏ విధంగా జరుగుతుందో చూడండి. ఒక చిన్న ఇండస్ట్రియలిస్టు, వెల్డింగ్ మిషన్ పెట్టుకొనే వాడు ఎలక్ట్రిసిటి కావాలని పోతే మునిసిపాలిటీనుంచి, గ్రామ పంచాయతినుంచి పర్మిషన్ తీసుకొని రమ్మంటారు. మా దగ్గర భువనగిరిలో సూర్యవంశి కాటన్ మిల్స్ ఉంది. ఆ మిల్ వాళ్లకు ఏ గ్రామపంచాయతి పర్మిషన్‌గాని, మునిసిపాలిటి పర్మిషన్‌గాని లేదు. వాళ్లకు ఇదివరకే కరెంటు ఇచ్చారు. మిగతా ఇండస్ట్రీస్‌కుగాని, ఎగ్రికల్చర్‌కోసం గాని కరెంటు 8 గంటలుకూడా ఇవ్వడంలేదు. కాని ఈ కరువురోజులలోకూడా వాళ్లకు నిన్న మొన్ననే డైరెక్టులైన్ ఇచ్చి 24 గంటలు కరెంటు సప్లయిచేస్తున్నారు. ఇది ఎలా జరుగుతుంది ? ఈ విషయంలో ఎంక్వయిరి జరగాలి.

Mr. Deputy Speaker:—That is priority sector.

శ్రీ కె. నర్సింహారెడ్డి:—చిన్న రైతులకు కాని, సెల్ఫ్ ఎంప్లాయిమెంటుక్రింద వున్న చిన్న ఇండస్ట్రియలిస్ట్సుకుగాని కరెంటు కావాలంటే ఎన్నో రూల్సువుంటే పెద్దవాళ్లకు ఎందుకులేవో అనే విషయంపై విచారణ జరపాలని కోరుతున్నాను

శ్రీ బి. రామారావు (జగ్గయ్యపేట) :— అధ్యక్షా, బయట లాఠీఛార్జి జరుగుతున్నది. ఆయుర్వేద విద్యార్థులను కొడుతున్నారు. ఆడ పిల్లలనుకూడా తీసుకువెళ్లి జైలులో పెట్టే పరిస్థితి వుంది. అది సభకు తెలియజేయవలసిన బాధ్యతవుంది.

మిస్టరు డిప్యూటి స్పీకర్ :— రామారావుగారు! ఈ సభ ఆవరణలో జరిగితే నాకు సంబంధం. బయట జరిగితే నాకు సంబంధంలేదు. ఆ విషయం చూడవలసిందిగా నేను మంత్రిగారికి చెపుతాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— అధ్యక్షా! ఈనాడు చర్చించబడుతున్న డిమాండ్సును బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలను మీ దృష్టికి తేదలచుకొన్నాను. మేజర్ ఇరిగేషన్ విషయంలో కృష్ణా రివర్ వాటర్‌లో మన ఆంధ్ర రాష్ట్రం వేరే నిర్ణయించబడిన తరువాత బచావత్ కమిషన్ వారు ఇచ్చిన తీర్పు మేరకు 18 టి. ఎం. సి. సి. ఎఫ్. టి. వాటర్ జూరాల ప్రాజెక్టు కోసం వాడుకొనే అవకాశంవుంది. జూరాల ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం ప్రభుత్వం సదుద్దేశంతో డిటైల్డ్ ఇన్వెస్టిగేషన్‌కూడా చేయించిన తరువాత రాయలసీమ ప్రాంతంవారు తీసుకువచ్చిన వత్తిడి ఫలితంగా. వారు క్రియేట్ చేసిన లాబి ప్రభావం ఫలితంగా రైట్ బ్రాంచ్ కెనాల్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఆతృతతో పరిశీలించి రైట్ బ్రాంచ్ కెనాల్ ఎస్టిమేట్స్‌కూడా సెంట్రల్ గవర్నమెంటు పంపించడం జరిగింది. రాయలసీమ సోదరులపట్ల మాకు ఎలాంటి చెడ్డ అభిప్రాయంలేదు. రాయలసీమ రతనాలసీమగా మారవలసిందే. అట్లాగే కృష్ణా బేసిన్‌లో చేరినటువంటి మహబూబ్‌నగర్ జిల్లా. నల్లగొండ జిల్లా వాస్తవ్యులం, తెలంగాణా ప్రాంతీయులమైన మేముకూడా మా తెలంగాణా కూడా కోటి రతనాల వీణగా మారవలసిందేనని కోరుకుంటాం. ఈ సదభిప్రాయంతోనే మా క్షేమాన్ని కాంక్షించి, తెలంగాణా ప్రజల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్‌నగర్ విషయంలో ప్రస్తుతం పరిశీలనలోవున్నటువంటి ఈ జూరాల ప్రాజెక్టు సత్వర నిర్మాణం నిమిత్తం, అట్లే ప్రస్తుతం గోదావరి రివర్ వాటర్ డిస్‌ప్యూట్ కూడా సెటిల్ అయిన కారణం చేత గోదావరి నదీ జలాలలో మిగులు భాగం 45 టి. ఎం. సి. సి. ఎఫ్. టి. కృష్ణానదిలోకి ప్రవహింపజేస్తున్న కారణంచేత అదనంగా మనకు లభించిన ఈ అవకాశాన్ని పురస్కరించుకొని కృష్ణా బేసిన్‌లో చేరిన మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలోవున్న భీమా ప్రాజెక్టుకూడా రూపకల్పనచేయడానికి ఉద్దేశించి వెంటనే డిటైల్డ్ ఇన్వెస్టిగేషను టేకప్ చేయడం అవసరమని నేను భావిస్తున్నాను. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారి తరపున శ్రీ బాగారెడ్డిగారు ఇచ్చిన హామీని పురస్కరించుకొని వెనువెంటనే ఆ కార్యక్రమాలనుకూడా చేపట్టవలసిందిగా నేను ప్రార్థిస్తున్నాను. అట్లాగే రాయలసీమ ప్రాంతం పెన్నా బేసిన్‌లో చేరినటువంటిది. మహబూబ్‌నగర్ మరియు నల్గొండ జిల్లాలు కృష్ణా బేసిన్‌లో చేరినవి. అన్నప్పుడు కృష్ణాబేసిన్‌లో చేరిన తెలంగాణా ప్రాంతం

వారికి ఈ నీటిని ఉపయోగించుకొనడానికి మొదటి హక్కువుంటుంది. ఈ మౌలిక విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వంవారు ఈ సమస్యను పరిష్కరించడానికి తీవ్రమైన ప్రయత్నంచేయాలని నేను మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో మైనర్ ఇరిగేషన్ డిపార్టుమెంటువారు ఇటీవలి కాలంలో అనావృష్టికి గురై, నానాభీభత్సకరమైన పరిస్థితులు అనుభవిస్తున్న మహబూబ్‌నగర్ జిల్లాలో, నల్లగొండ జిల్లాలో డా ఒరిజినల్ స్కీమ్సు, కొత్త స్కీమ్సు మైనర్ ఇరిగేషన్ స్కీమ్సు టేకప్ చేయడానికి అవకాశం దని ఉత్తర్వులు ఇచ్చారు, ఇది చాలా ధారుణమైన విషయం ఇది సమంజసం కాదని నేను మనవి చేస్తున్నాను. కృష్ణా వాటర్‌లో ఆంధ్రప్రదేశ్ వాటర్ 800 టి. ఎం. సి. సి. ఎఫ్. టి. అయితే మైనర్ ఇరిగేషన్ నిమిత్తం బచావత్ కమిషన్ వారి ఆర్డర్స్‌ను పురస్కరించుకొని 135 టి. యం సి. సి. ఎఫ్. టి. మాత్రం వాడుకోవలసివుండినది, వాస్తవమే. దానినిమించి మనం వాడుకొన్నామనే నెపంతో ఛీఫ్ ఇంజనీర్స్‌తో కూడిన ఒక కమిటీ ఫర్‌దర్ వర్క్సు టేకప్ చేయకూడదనే ఆంక్ష విధించిన సంగతి మా దృష్టికి వచ్చింది. ఇది సబబైందికాదు సహేతుకమైంది కాదు. మైనర్ ఇరిగేషన్ పేరుతో ఈనాడు అదనంగా 10 టి. ఎం. సి. సి. ఎఫ్. టి. లేక 5 టి. ఎం. సి. సి. ఎఫ్. టి. మనం వాడుకొంటే కొత్తగా ప్రస్తుతం సర్వే చేయబడిన స్కీం మనం టేకప్ చేయడానికి వీలు ఏర్పడుతుంది. ఇటీవల కాలంలో డి. పి. ఏ. పి. ఫండ్స్ కేటాయించి మా మహబూబ్‌నగర్ జిల్లాలోని కొల్లాపూర్ కాన్‌స్టిట్యుయెన్సీలో గోవర్ధనగిరి రిజర్వాయరు పేరుతో ఒక స్కీము సాంక్షన్ అయింది, ఎడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇచ్చారు; కాని టెక్నికల్ సాంక్షన్ ఇవ్వకుండా దానికి గ్రహణం పట్టిన కారణంచేత ఈ ప్రత్యేకమైన ఆర్డర్స్‌ను పురస్కరించుకొని దానిని నిలుపుదల చేసారు. ఇలాంటి పరిస్థితిని సృష్టించకుండా చూడాలని మంత్రిగారినీ, రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను ప్రత్యేకంగా ప్రార్థిస్తున్నాను దయచేసి ఈ ఆంక్షను వెంటనే తొలగించి లిబరల్ యాటిట్యూడ్ తీసుకొని మాకు సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ గంగారాం (జుక్కల్) :-- అధ్యక్షా, ఈ డిమాండ్సును నేను బలపరుస్తూ నీటిపారుదల శాఖగురించి రెండుమాటలు చెప్పదలచుకొన్నాను. నా నియోజక వర్గంలోగల కౌలాస్ ప్రాజెక్టుకు 1963లో శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు శంకుస్థాపన చేసారు. కాని ఇంతవరకు అక్కడ ఏం పని జరిగిందో అర్థంకావడం లేదు. 1963లో దానికి శంకుస్థాపన చేసిన తరువాత బునియాద్ బాగాలేదని మళ్లీ దానిని కేన్సిల్‌చేసి వెంగళరావుగారి హయాములో లింగంపల్లివద్ద ఒక ప్రాజెక్టు కట్టేందుకు ప్రతిపాదన చేసారు. కాని దాని విషయంలోకూడా ఇంత మటుకు ఏమీ తేలలేదు. దానిని రెండు, మూడుసార్లు సర్వేచేసారు. ఆ ప్రాజెక్టు నిర్మించినట్లయితే నా నియోజకవర్గంలోని సుమారు 20, 30 గ్రామాల లోని భూములు సాగు అవుతాయి. నా నియోజకవర్గంలో ఇంతవరకు ఎలాంటి నీటిపారుదల సౌకర్యాలు లేవు. నేను మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే

మహారాష్ట్రలో వున్న లేండీ ప్రాజెక్టు నుంచి కూడా అక్కడికి నీళ్లు సరఫరా చేయవచ్చు. మదునూరు తాలూకా నిజామాబాద్ జిల్లాలో ఫార్వర్డ్ ఏరియా అని పేరు మాత్రమేవుంది కాని లాభంలేదు. నిజాంబాదు జిల్లాలో పెద్ద నిజాం సాగర్ ప్రాజెక్టు వుంది కాని మా ప్రాంతంలోని నాలుగు గ్రామాలకు కూడా ఆ ప్రాజెక్టునుండి నీరు రావడంలేదు. కాబట్టి నేను మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే లేండీ ప్రాజెక్టు నుంచి నీళ్లు సరఫరా అయ్యేటట్లు ప్రయత్నించాలి. అంతేకాకుండా కౌలాస్ ప్రాజెక్టు నిర్మించేటట్లు చూడాలి; మరియు బ్రహ్మానంద రెడ్డిగారి హయాములో 1963 శంకుస్థాపన జరిగిన కమలంబ ఆనకట్ట పనికూడా ఇంతవరకు కాలేదు. కాబట్టి దానిని కూడా త్వరలో చేపట్టాలి. నా నియోజక వర్గం చాలా వెనుకబడిన ప్రాంతంకాబట్టి నేను చెప్పిన విషయాలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

11-20 a. m.

శ్రీ జి. రామచంద్రరాజు (ఉండి) :—అధ్యక్షా, డెల్టాలో కావలసినంత నీరుపైన సప్లయి అవుతున్నది. పాత పద్ధతులు తొలగించి క్రొత్త పద్ధతులు అవలంబించమని మీ ద్వారా ఇరిగేషన్ డిపార్ట్మెంటు వారికి సూచనలు చేస్తున్నాను. మొట్టమొదట టుయిల్ ఎండ్ పోర్షన్లో యిప్పటికి కొన్నిచోట్ల మంచి నీరు వెళ్లడం లేదు. మొదట్లో ఉన్న వారు గండి కొట్టడం వారికి నీరు ఫుల్ గా సప్లయి కావడం, క్రింద ఉన్న వారికి మంచినీరు కూడా లేనటువంటి పరిస్థితిని తమని తీసుకువెళ్ళి స్వయంగా చూపించాము. తమరు చూశారు, అందులో కొన్ని ఛానెల్స్, ఎల్. జి డు ఛానెల్ తమరు స్వయంగా చూశారు. మంచి నీళ్లు లేవు. మొట్టమొదట కాలవ వదలి పెట్టిన వెంటనే టెయిల్ ఎండ్కు వెళ్లే వరకు పైన ఎక్కడా కూడా నీరు డ్రా చేయకుండా చూడాలి. టెయిల్ ఎండ్లో ఉన్నవారు దరిద్రులు. పేదవారు. వెనుకబడినవారు. వారికి రక్షణ నిచ్చి, మంచినీళ్ళు కలుగజేయుమని కోరుతున్నాను. టెయిల్ ఎండ్ కాలువ త్రవ్వడానికిగాను గత సంవత్సరం కొంత డబ్బు యిచ్చారు. దానికి సూపర్ చెక్ అనిపెట్టారు. అది ఒక విచిత్రమైన సూపర్ చెక్. పి. డబ్ల్యు. డి వారిని దానిని రద్దు పరచమని కోరుతున్నాను. మా ఆవిడ వంట బాగా వండుతుందో లేదోనని వాళ్ల ఆవిడను వచ్చి మా యింటికాడ చెక్ చేయడం వంటిది. ఇలాంటి ఈ సూపర్ చెక్ అధ్వాన్నమైన పరిస్థితిలో పెట్టారు. ఎక్కడికక్కడ మెజర్మెంట్ చేయించి ఎక్కువ డబ్బు యిచ్చి ఆ కాలువలు త్రవ్వించి టెయిల్ ఎండ్కు నీరు సప్లయి చేయడానికి సహాయం చేయండి. రూల్స్లో క్రింద కాలవ దగ్గర మూడు నాలుగు చూపిస్తేగాని పైన తూములు తీయడానికి వీలులేదు. అది అమలు జరగడం లేదు. దానిని అమలు జరిపించి ఈ కాలువలు త్రవ్వించి టెయిల్ ఎండ్లో నీరు సప్లయి చేస్తే మంచి నీళ్ళు అయినా దొరుకుతుంది, పేదవారికి వ్యవసాయం చేసుకోడానికి, ఒక పంటకు అయినా నీరు దొరుకుతుంది. కాబట్టి మంత్రిగారు శ్రద్ధ వహించి సూపర్ చెక్ కాన్సిల్ చేయడానికి, వెంటనే కాలువలు ఈ సంవత్సరం త్రవ్వే ఏర్పాటు చేయుమని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. టి. ఎల్. ఎన్. చౌదరి (అనంతపురం):— అధ్యక్షా, నీటిపారుదల విద్యుచ్ఛక్తి మొదలుగా గల పద్దులను బలపరుస్తూ కొన్ని సూచనలు మాత్రం చేయదలచుకొన్నాను. మాది వెనుకబడిన ప్రాంతం. చరిత్రాత్మకంగా చాల కాలం నుంచి కరువు కాటకాలకు నిలయం అయిందని మీకు తెలుసు. ఈ కరువు రాక్షసి కరాళ దంష్ట్రిలలో నలిగే మమ్ములను కాపాడవలసిన కనీస బాధ్యత ఈ ప్రభుత్వంపై వున్నదని గుర్తించిన నాడే మా ప్రజలలో ఈ ప్రభుత్వం పట్ల విశ్వాసం కలుగుతుందని నమ్మే వాళ్లలో నేను ఒకడిని. రెండు అంశాలు మాత్రం మీ దృష్టికి తీసుకువస్తాను. మా జిల్లాలో 52 వేల సేద్యపు నీటి బావులు ఉన్నాయి. ఈ బావుల క్రింద ఒక్కొక్క బావి క్రింద 5 ఎకరాలు సాగుబడి వున్నది. ఈ సాగుబడికి ప్రతి సంవత్సరం 5 అడుగులు, 7 అడుగులు బావి త్రవ్వును తీసే అగత్యం ఏర్పడింది. భూమి పైపొరలలో వున్నటువంటి నీటి మట్టం ప్రతీ సంవత్సరం దినదినానికి తగ్గిపోతున్నది. భూమి పై పొరలలో వున్నటువంటి నీటి మట్టాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మన మీద వున్నదని మీకు జ్ఞప్తికి తెస్తున్నాను. 5, 6 బహుళార్థక పథకాలను నిర్మించుకున్నాము. ప్రాజెక్టు కట్టుకున్నాము. కొన్ని వందల కోట్ల రూపాయలు ఈ ప్రాజెక్టుల మీద ఖర్చు పెట్టాము. వందలు, కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినదే కాకుండా రైతుతో నీటి తీరువ వసూలు చేస్తూ వాటి మెయిన్‌టెనెన్స్‌కు గాను ఎకరానికి 19 రూపాయలు, 20 రూపాయలు యిస్తున్నాము. కాని 52 బావుల క్రింద సాగు అయ్యే ఒక లక్షా 25 వేల ఎకరాల భూమికి ఏమాత్రం మెయిన్‌టెనెన్సుకు యివ్వకపోగా కనీసం విద్యుచ్ఛక్తి అయినా సకాలంలో సరఫరా చేయలేని దౌర్భాగ్య స్థితికి దిగినాము అని చెప్పడానికి చాల చింతిస్తున్నాను. మా జిల్లాలో యిప్పుడు శాశ్వత కరువు నివారణ పథకముగా ఏదైనా పేర్కొనబడిన అహోబిళం పెన్న బాలెన్సింగ్ రిజర్వాయర్. అది రెండవ దశ నిర్మాణాన్ని ఆపు చేయమని ఆర్డర్స్ యిప్పుడు జారీ అయినాయి. అది చాల శోచనీయమని దౌర్భాగ్యమైనటువంటిది అని మనవిచేయడానికి చింతిస్తున్నాను. పుట్టకనుమ రిజర్వాయర్ మూడు సంవత్సరాల క్రితం రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డు ఒక పథకాన్ని చేపడితే ఏ దశలో వున్నదో మంత్రిగారికి తెలియదు. మాకు తెలియదు. అధికారులను అడిగితే అక్కడికి యిక్కడికి తిరుగుతున్నది అని చెపుతున్నారు. దోబూచులాట ఎంత కాలం ఉంటుందో, అది ఎప్పుడు కార్యరూపం దాల్చుతుందో దయచేసి తెలవు యివ్వవలసిందిగా మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాము. పెన్న అహోబిళం బాలెన్సింగ్ రిజర్వాయర్ విద్యుదుత్పాదక సంస్థగా బహుళార్థం ప్రాజెక్టుగా నిర్మిస్తే మా జిల్లాలో యిప్పుడు వినియోగం అయ్యే విద్యుచ్ఛక్తి కాకుండా యితర జిల్లాలకు కూడ యిచ్చే విద్యుచ్ఛక్తి కూడ మా దగ్గర ఉత్పత్తి అవుతుంది. కనీసం 50 మెగావాట్లు ఉత్పత్తికి అయినా మంజూరు చేసి ఈ సంవత్సరం ఆపుదలను ఆపు చేసి పనిని చురుకుగా కొనసాగిస్తారని ఆశిస్తున్నాను. చెరువులు మరమత్తు చేయడమే కాకుండా సర్‌క్యులేషన్ టాంక్స్, చెక్ డామ్స్, ఎఫారెస్టేషన్, జూరిస్‌డిక్షన్ యిత్యాది పద్దుల మాదరిగా శాశ్వత కరువు నివారణ పథకము అనే పద్దు ఏర్పాటు చేసి ఈ

సంవత్సరం ప్రవేశపెట్టి అమలు చేయవలసిన అగత్యము ఉన్నదని. ఆ విధంగా చెడతారని ఆశిస్తూ మీరు యిచ్చిన ఈ సమయానికి ధన్యవాదాలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. శ్యామలరావు (చీపురుపల్లి):— అధ్యక్షా, పవర్ డిమాండ్ మినహాయించి మేజర్ మైనర్, మీడియమ్ ఇర్రిగేషనుకు యించుమించుగా 300 కోట్ల రూపాయల వెచ్చింపుకు మొత్తాన్ని ప్రభుత్వపు పెంపుడు సింహాలు, ఇల్లరికపు అల్లుళ్ళ చేతులలో పెడుతున్నామని నా ఉద్దేశ్యము. పెంపుడు సింహాలు ఇంజనీర్స్ ఇల్లరికపు అల్లుళ్ళు అంటే కాంట్రాక్టర్స్. వీరి చేతులలో మూడు వందల కోట్ల రూపాయలు పెడుతున్నాము. ఈ మూడు వందల కోట్ల రూపాయలలో ఇసుక సిమెంట్ వగైరా పోగా 30 కోట్ల రూపాయలు ప్రయోజనం అయినా ప్రజలకు అందితే చాల ధన్యులమే. చాలవరకు అభివృద్ధి సాధించినది అనుకొన్న మైనర్ ఇరిగేషనుకు సంబంధించి మా జిల్లాకు సంబంధించి చెప్పాలి. మంత్రిగారు కూడ మా జిల్లా వారే. పాలు నీరు మా జిల్లాకు యిచ్చారు. చాలా సంతోషం. పాడి పరిశ్రమ అభివృద్ధి చేసి పల్లె పల్లెలను వేపల్లెలుగా మార్చే ప్రగతి గోవర్ధనుడు యిప్పుడు మా జిల్లాలోనే ఉన్నారు. డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్. మహానదులు జీవజలధారలు మాగాణాలకు మళ్ళించి అవసరం అయితే పాతాళపు గంగమ్మను పైకి తెచ్చి పైరుకు అందించే భగీరథ ప్రయత్నం చేసే భగీరథుడు శ్రీరాములు నాయుడుగారు కూడ యివాళ మా జిల్లా నుంచి ఉన్నారు. అయితే పాలు నీరులో ఒక ప్రమాదం వున్నది. కేవలం వట్టిపోయిన గేదె. ఎండిపోయిన చెరువులతో పాలు నీరు కలిసిపోతే మాత్రం వలచబడిపోతుంది. మా జిల్లా అభివృద్ధి కూడ బాగా దెబ్బ తింటుంది కాబట్టి పాలు నీరు కలవకుండా ఉంచే ప్రయత్నం చేయాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను. మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి 16 కోట్ల రూపాయలు యిచ్చినారు. ఇది చాల మైనర్. మంత్రిగారు చాల సమర్థుడే. ఆయన కూడ వ్యవసాయం రైతులు కష్టాలు తెలిసిన వాడే. రు. 16 కోట్లతో దేశం మొత్తం మైనర్ ఇరిగేషన్ తాలూకు కార్యక్రమాలన్నిటికి సద్వినియోగపరచి సస్యశ్యామలం చేయాలంటే ఆయనకు సాధ్యమా ? ఎంత ఉత్తమ యిల్లాలు అయితే మాత్రం అద్దెడు బియ్యం యిచ్చి 25 మందికి కడుపు నిండా భోజనం పెట్టమంటే సాధ్యమా ? ఈ రోజున రు. 16 కోట్లు మైనర్ ఇరిగేషన్‌కు ఎంత మాత్రం చాలవు. వెంకయ్యనాయుడుగారు మేజర్ ఇరిగేషన్ కేటాయించిన దానిలో రు. 5 కోట్లు వీటికి ఖర్చు పెట్టమన్నారు ఆ కార్యక్రమాలు ఎలాగు మందకొడిగానే జరుగుతున్నాయి. మరి కాస్త మంద కొడిగా జరిగినా పరవాలేదు అతి ప్రధానమైంది. కేవలం వర్షాధారం మీద ఆధారపడిన మైనర్ ఇరిగేషన్ కోసం అందులో నుంచి రు. 5 కోట్లు కాదు. 10 కోట్లు కూడ తీసుకువచ్చి యిందులో కలిపి ఈ కార్యక్రమానికి వినియోగించినా యిబ్బందిలేదని మనవి చేస్తున్నాను. మా శ్రీకాకుళం జిల్లాలో 32 వేల చెరువులు ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాలో ఉన్నన్ని చెరువులు రాష్ట్రంలో ఎక్కడా లేవు,

అది ఇంజనీర్లకు కూడ తెలుసు. స్వతంత్ర్యంవచ్చి యింతకాలంగా ఆ చెరువులు మరమ్మత్తు చేసినట్లు లెక్కలు జరిగినవి తప్పిస్తే మరమ్మత్తులు జరగలేదు. ఆ విషయం మంత్రిగారికి కూడా తెలుసు. వారి హయాంలో యిప్పుడైనా వాటి మరమ్మత్తులు జరగాలి. ఆ జిల్లాకు సంబంధించిన చెరువులు చాలావాటిని మైనర్ ఇరిగేషన్ వారు తీసుకోవడం జరగలేదు. ఉదాహరణకు చీపురుపల్లి వున్నది. రాష్ట్రం మొత్తం మీద ఎడారిలో, కొండ కోనలలో పంటలు పండినా అక్కడ ఎండిపోతున్నవి. కేవలం చెరువులు మీద ఆధారపడిన ప్రాంతం. దానికి ఏదైన భగీరథ ప్రయత్నం చేయవలసిన బాధ్యత శ్రీరాములు నాయుడు గారి మీద వున్నది. వారు హామి కూడా యిచ్చారు. మద్దవలస రిజర్వాయర్ వున్నది. ఆ మద్దవలస రిజర్వాయరు నీటిని చీపురుపల్లికి తరలించాలని అనుకుంటే ఈ వట్టి బర్రె నుంచి లింక్ ఛానెల్ ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నదని వారు అన్నారు. ఆ అవసరాన్ని గుర్తించి అది వారి టైమ్‌తో సాధ్యమయ్యేటట్లు చేయ్యాలి. అట్లాగే తోటపల్లి ఆనకట్టను రిజర్వాయర్‌గా మార్చినప్పుడు చీపురుపల్లికి నీరు రావడానికి అవకాశం వున్నది. కాబట్టి దీనిని కూడ దృష్టిలో పెట్టుకోవలసిందిగా నేను కోరుతున్నాను.

ఇకపోతే, ఇంకొక ముఖ్యమైన విషయమున్నది. ఈ రోజున రు 75 లక్షలు 11-30 a. m. గ్రాంటు-ఫ్లడ్ డామేజ్-రిస్టోర్ సెస్ ఆఫ్ మైనర్ ఇరిగేషన్-కొరకు ప్రభుత్వం శాంక్షన్ చేసింది, ఈ 75 లక్షలలో కనీసం 16 లక్షలయినా యీ రోజున శ్రీకాకుళం జిల్లాకు అవసరమున్నది. 16 లక్షలు శ్రీకాకుళం జిల్లాకు అవసరమున్నప్పుడు కనీసం పది లక్షలయినా రిలీజ్ చెయ్యమని మా మంత్రిగారు శ్రీరాములు నాయుడుగారు రికమెండ్ చేశారు. అయిన రెకమెండ్ చేసినప్పటికి కూడా, మాకు మూడు లక్షలు మాత్రమే ఎలాట్ చేయడం జరిగింది. ఇది కేవలం సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాస్ కాని వాటికి తరలించాలని ప్రభుత్వ అదేశం ఉన్నప్పటికి, ఇందులో నుంచి ఎక్కువ నిధులు లక్షల నిదులు- ఒంగోలుకు. గుంటూరుకు తరలినట్లుగా తెలుస్తున్నది. ఓబుల రెడ్డిగారికి తెలుసు-ఆయన శాసనసభాపితామహుడు -ఆయన ప్రత్యేకంగా ఒంగోలును దృష్టిలోకి పెట్టుకోవడమే గాక, శ్రీకాకుళం జిల్లాను కూడా దృష్టిలోకి తీసుకుని, బహుశా యిప్పటికి పంపకం అయిందేమో తెలియదు. కనీసం మా మంత్రిగారు కోరిన లక్షలయినా యీ 75 లక్షలనుంచి మా శ్రీకాకుళం జిల్లాకు ఎలాట్ చేస్తారని ఆశిస్తున్నాను.

ఇంకొక ముఖ్యమైన విషయం కూడా వున్నది. అక్కడ వున్న ఒకే ఒక్క మేజర్ ప్రాజెక్టు వంశధార అని మీకు తెలుసు. దాని గురించి నిన్న శ్రీరామమూర్తి గారు, లచ్చన్నగారు, నారాయణస్వామి గారు గౌరవసభ్యులం అందరం చెప్పాము. ఈ విషయంలో మాకు భేదాభిప్రాయం లేదు. కాని రెండు దశల వల్ల మాకు దశకంటే దుర్దశ ఎక్కువ అయ్యే అవకాశం వున్నది. ఈ వంశధార దురదృష్టం రానురాను నిధులు తగ్గిపోతున్నవి. గత 75 లో 5 కోట్లు ఇచ్చారు.

ఈసారి, అది ఖర్చు కాలేదని, రెండున్నర కోట్లు యించుమించుగా, సరెండర్ చేసినట్లుగా తెలుస్తున్నది. ఈ సంవత్సరం ఒకటిన్నర కోట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమం ఎందుకింత మందకొడిగా నడుస్తున్నదో మాకు అర్థం కావడం లేదు. కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ వున్నది. అక్కడ కంట్రాక్టర్లు రావడం లేదని నాకు చెబుతున్నారు. ఒక ఉదాహరణ చెబుతాను-యీ వంశధారకు సంబంధించి మూడున్నర లక్షల తాలూకు ఒక కాంట్రాక్టు అక్కడ వున్న లేబర్ యూనియన్ వారు ముందుకు వచ్చి తక్కువ పర్‌సెంటేజికి పెడితే, ఆ సూపరింటెండింగ్ ఇంజనీర్ గారు ఎక్కడినుంచో వారి బంధువును తీసుకొచ్చి, ఆయన ఎక్కువ పర్‌సెంటేజికి టెండరు పెట్టినప్పటికి, ఆయనకు యీ మూడున్నర లక్షల కాంట్రాక్టు అప్పగించారు. మా జిల్లా లేబర్ యూనియన్ వారు ముందుకువచ్చి, తక్కువ పర్సెంటేజ్‌కి పెట్టుకున్నప్పటికి వారికి ఇవ్వకుండా ఆ సూపరింటెండింగ్ ఇంజినీరుగారు వారికి ఇంటరెస్టు వున్నవారిని, వారి బందువును, వారి జిల్లానుంచి తీసుకొచ్చి వారికి కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది. ఈ అన్యాయాన్ని నివారించాలి.

ఇంకొక ముఖ్యమైన విషయం కూడా ఈ సందర్భంలో చెప్పాలి. ఈరోజున వైజాగ్ సర్కిల్‌కి ఈ వంశధార సర్కిల్ రెగ్యులర్ డివిజన్‌ను ఎటాచ్ చేశారు. 1-6-77 న శ్రీకాకుళం డివిజన్‌లో వున్న రెగ్యులర్ సెక్షన్‌ను తీసుకొచ్చి విశాఖపట్నం సర్కిల్‌కి ఎటాచ్ చేశారు, ఇది అక్కడ వున్న ప్రజల దైనందిన కార్యక్రమానికి చాలా ఇబ్బందిగా వున్నది. శ్రీకాకుళంలోని వంశధార ఆఫీసు – రెగ్యులర్ డివిజన్‌ను - శ్రీకాకుళం డివిజన్‌ను-విశాఖపట్నానికి ఎటాచ్ చేయడం ఏమి సబబు ? దీనిని వైజాగ్‌కికాకుండా, శ్రీకాకుళం కే ఎటాచ్ చెయ్యమని ఛీఫ్ మినిస్టరుగారికి, ఛీఫ్ ఇంజినీరు గారికి రిప్రజెంటేషన్స్ ఇచ్చాము. సూపరింటెండింగ్ ఇంజినీరుకు ఇది ఇష్టం లేదు, ఎందుకంటే, ఇట్లా చేస్తే అయన ఆదాయం తగ్గిపోతుంది. శ్రీకాకుళంలో వంశధార ప్రాజెక్టు ఉన్నది, యీనాడు పని మందకొడిగా జరుగుతున్నది. నీరు ఎప్పుడు వస్తుందో తెలియదు, ఓపెన్ హెడ్ చానెల్స్ ఇక్కడ రెగ్యులర్ డిపార్ట్‌మెంట్ కంట్రోల్‌లో వున్నవి. ఇక్కడి రెగ్యులర్ డివిజన్ సెక్షన్ వైజాగ్‌కు ఎటాచ్ చేయడంవలన ప్రజలను చాలా ఇబ్బందిగా వుంది. దీనిని మార్చి శ్రీకాకుళం డివిజన్‌కు ఎటాచ్ చేయడం అవసరం, అప్పుడు పనిచురుగ్గా సాగుతుంది. ఇది నేను రాజారావుగారికి కూడా మనవిజేస్తున్నాను. ఈ స్టాఫ్, ఓపెన్ హెడ్ చానెల్ మెయిన్‌టెనెన్స్ ఇవన్ని, ఈ రెగ్యులర్ డివిజన్ ఇక్కడి వుంటేనే పని చురుగ్గా సాగుతుంది, ఇందుకు వేరే అయ్యే ఖర్చేమీ లేదు. ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ఏమీ లేదు. కాంట్రాక్టర్సు, ప్రజలు అందరి దృష్ట్యా కూడా వైజాగ్‌లో వున్న రెగ్యులర్ డివిజన్ శ్రీకాకుళం వంశధారకు ఎటాచ్ చెయ్యమని మీద్వారా మనవిజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ వి. రంగారావు (బందరు):— అధ్యక్షా, ఏ దేశానికయినా నీటి పారుదల, ఎలక్ట్రిసిటీ యివి చాలా ముఖ్యమైన విషయాలు, దేశంయొక్క భవిష్యత్తు వీటిపై ఆధారపడి ఉన్నది. నీటి పారుదల సౌకర్యాలు ఎక్కువ కలుగజేసి, సరియైన విధంగా రైతులకు కరెంటు సప్లయ్ చేస్తే పంట అభివృద్ధి చెందుతుంది. రైతులు అభివృద్ధి చెందుతారు. తద్వారా దేశానికి కూడా అభివృద్ధి కలుగుతుంది. ఈ రెండు రోజుల నుంచీ తమ తమ ప్రాంతాల కష్టసుఖాలు చాలా వివరంగా చెప్పారు సభ్యులు. అయితే నేను మనవి చేసేది ఏమంటే-ఈ చెప్పిన విషయాలను ప్రభుత్వం వారు దృష్టిలోకి తీసుకుంటున్నారా లేక మామూలుగా అలవాటు ప్రకారంగా-మేము చెప్పడం, వారి ధోరణిలో వారు ఉండడం గనుక అయినట్లయితే దీని యొక్క ప్రయోజనాలేవీ దెబ్బ తింటుందని నేను మనవిజేస్తున్నాను.

ముఖ్యంగా, యీ చిన్న నీటిపారుదల సమస్యలలో ప్రధానమైనది-కొంతకాలం నుంచి యీ కాల్వలు పూర్తిగా మరమ్మతు చేయడం లేదు. ఇది చాలా ముఖ్యమైన విషయమని మనవిజేస్తున్నాను. అదే విధంగా, కాల్వ చివరి భాగాలకు నీరు వెళ్ళడం లేదు. కనీసం మంచినీటికి కూడా ఆ ప్రాంతాల వారు నోచుకోవడం లేదని నాకు ముందు మాట్లాడిన సభ్యులు చెప్పారు. అదే విధంగా నా ప్రాంతంలో కూడా కొన్ని గ్రామాలు వున్నాయి. ఎందుకిట్లా జరుగుతున్నది? అంటే-పైన వున్న బలమైన రైతులు, అనుమతి లేని స్థలాలలో కూడా తూములు తీసుకుని లో లెవెల్‌లో తూములు తీసుకుని యీ నీరు దిగువకు వెళ్ళకుండా చేసే శక్తి గలిగిన వారు కావడం వలన పారే ఆ నీటిని వాడుకుంటూ క్రిందకు వెళ్ళనివ్వకుండా క్రిందివారికి ఇబ్బంది కలిగిస్తున్నారు. ఏ కాల్వకు ఎంత ఆయకట్టు ఇచ్చారో చూసి, ఆ ఆయకట్టు ఎప్పటిలోగా సాగు కావాలో, ఏ విధంగా వారు నిర్ణయం తీసుకుంటున్నారో గమనించి ఆ నిర్ణయం అమలుజరిపి, క్రింద వున్న రైతులకు కాల్వలు క్రిందకు త్రవ్వించి వారికి సక్రమంగా నీరు వెళ్ళే మార్గాలు అన్వేషించి సరియైన పద్ధతిలో దీనిని నడపాలి.

ఇక్కడ ఆఫీసర్సు ఉన్నారు. మంత్రిగారు కూడా వున్నారు. వారు కూడా రైతులే. వారెందుకు పట్టించుకోరో మాకు అర్థం కావడం లేదు. ఎక్కడయినా తూములు పోతే వాటి గురించి ఆ నీటి గురించి శ్రద్ధ తీసుకోవడం లేదు. అక్కడ తూములు వెయ్యకపోవడంవలన ఎంతో నీరు నష్టపోవడం జరుగుతున్నది. ఇంక మురుగు కాల్వలు ఉన్నాయి. బ్రిటిష్ గవర్నమెంటు కాలం నుంచి మేము పోరాడుతూ వచ్చాము. మురుగు కాల్వలు త్రవ్వించమని, క్రింద వున్న చిన్నాపురం, కొన మొదలైన గ్రామాలను ముంపు నుంచి రక్షించమని ఇంతవరకూ ఆ మురుగుకాల్వలు త్రవ్వడం సక్రమంగా జరగలేదు. కొన్ని చోట్ల చిన్న చిన్న కల్వర్టుసు కట్టాలి. లేదా తూములు తియ్యాలి. ఇవి చేయకపోవడం వల్ల బెజవాడ నుంచి దిగువకు వచ్చే మురుగు అంతా కూడా

అదుపు లేకుండా యీ క్రింద వున్న భూములపై వచ్చి పడి ముంపుపాలవు తున్నాయి. చాలా మంది డబ్బు చాలదు చాలదు అని చెబుతున్నారు. పదేళ్ళ వెనకనుంచి చూస్తే ఇప్పుడు మనం చాలా ఎక్కువ డబ్బు ఖర్చు పెడుతున్నాం. డబ్బు చాలదు అనే మాటతో నేను ఒప్పుకోవడం లేదు. ఆ కేటాయించిన డబ్బును మీరు సంవత్సరంలోపల సక్రమంగా, సవ్యంగా ఖర్చు పెడితే సరిపోతుందనే నా నమ్మకం.

11.40 a. m. అధ్యక్షా, ఇటువంటి మాటలు నేను చెప్పగూడదుగాని-చెప్పకతప్పదు. ఒక మురుగు కాల్వ త్రివ్వమని చెబితే నీరు మూడు నాలుగు రోజుల్లో వస్తుందనగా ప్రారంభించి కాల్వలు కూడా లేకుండా నీళ్ళు వొదులుతారు. ఈ దేశం బాగుపడాలంటే, ఉద్ధరింపబడాలంటే-అటు అధికారులు, ఇటు అనధికారులు చెయ్యి చెయ్యి కలిపి నిర్దిష్టంగా పని చేస్తే తప్ప యీ దేశం బాగుపడదు. వారిమీద వదిలేసి ప్రయోజనం లేదు. ఇందులో మనం కూడా భాగస్వాముల మని నాకు అనుమానం, అనుమానమే సుమా, నిర్ధారణగా చెప్పడానికి నా వద్ద సాక్ష్యాధారాలు లేవు. ప్రతి కాలువను త్రవ్వించడానికి ప్రయత్నం చేయాలి, చివరి వరకు త్రవ్వాలి. తూములు ఎక్కడెక్కడ అవసరమో అన్ని చోట్లా వేయాలి. చిన్న కట్టడాలు అవసరమైతే ఏర్పాటు చేయాలి. కృష్ణా జిల్లాలో ప్రధానమైన కాలువ రవీస్ కాలువ. దాని క్రింద కొన్ని లక్షల ఎకరాలు సాగు అవుతుంది. ప్రాణప్రదమైన కాలువ. దానిలో పూడిక వుంటే ఈ రోజు వరకు తీయలేదు. నీరు సక్రమంగా నడవడానికి వీలులేకుండా ఉంది. మరొకటి ఉప్పు టేరు నదిలో మిగతా కాలువలు వెళ్ళి కలుస్తాయి. అదే విధంగా మురుగులు కలుస్తాయి. ఇవి చాలా చిన్న విషయాలు. శ్రద్ధ ఉంటే ఉన్న డబ్బుతో ఎంతో పని చేయవచ్చునని అభిప్రాయ పడుతున్నాను. చివరలో పూర్తిగా త్రవ్వాలి. పూర్తిగా త్రవ్వరు. ఎక్కడ తెగిపోయిందో అక్కడ పూడ్చరు. సరిగా అదుపు చేయలేక పోవడంవల్ల కొన్ని చోట్ల ముంపు, కొన్ని చోట్ల నీళ్ళు లేకపోవడం జరుగుతోంది. నీళ్ళు లేక కొందరు, ముంపు వల్ల కొందరు బాధపడుతున్నారు. ఎవరి పోదాను బట్టి వారు ఈ దేశం నాది, నేను పనిచేసి చూపించాలి, రైతులకు రక్షణ ఇవ్వాలి, రైతులను బాగు చేయాలనే పద్ధతిలో తీసుకుని చేస్తేతప్ప, యుద్ధ ప్రాతిపదిక మీద చేస్తే తప్ప కాదని చెబుతున్నాను. డబ్బు చాలును అని చెబుతు న్నాను. సక్రమమైనమార్గంలో దీనికి సంబంధించిన మంత్రిగారు పనిపై పర్యవేక్షణ చేయాలి. ఎంత శాంక్షన్ అయినది, ఎంత ఖర్చు చేసారు, ఎంత పని ఐనది, జరిగిన పని సక్రమంగా జరిగిందా అని చూసిన నాడు సరిగా పనులు జరుగుతాయని చెబుతున్నాను. మాకు కోనసీమ అని ఉంది. ఇంతకు పూర్వం ప్రభుత్వం వారు 20 లక్షల ఖర్చుతో మురుగు కాలవలకు సంబంధించి ఒక స్కీము తయారుచేసారు. కొన్ని పంటకాలవలు వేయడానికి ఏర్పాటుచేసారు. ఆ 20 లక్షల రూపాయలు ఏమైనాయో మాకు తెలియదు కాని ఎక్కడా మురుగు కాలువ త్రవ్వలేదు.

వంట కాలువలు త్రవ్వలేదు. ఇంతకు పూర్వం ఈ సభలో ఈ విషయం ప్రస్తావించాను. పల్లె తుమ్మలపాలెం అని ఉంది. మైలు దూరం బోదె తీసుకువెడితే వారికి మంచి నీళ్ళు ఇవ్వగలుగుతాము. మంచి నీళ్ళు లేక అలో లక్ష్మణా అని ఒక ప్రక్క బాధ పడుతుంటే మనం విమానాల్లో మరొక ప్రక్క తిరుగుతున్నాం. ఒక మైలు దూరం బోదె త్రవ్వి మనం మంచి నీళ్ళు ఇవ్వలేక పోతే మనం ఎంత ముందుకు పోయామో వేరే చెప్పనక్కరలేదు. కోన అనే గ్రామం ఉంది. నాలుగు ఫర్లాంగులు కాలువ బాగు చేస్తే సరిపోతుంది. అది కూడా చేయలేని పరిస్థితులలో మనం ఉన్నామంటే ఎంత సిగ్గుచేటో చెప్పనక్కర లేదు. కమ్మవారి చెడవు అనేది ఆఖరు గ్రామం. తరువాత కృష్ణానది. నేను రెండు సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తున్నాను. ఒక రోడ్డు, కాలువ అక్కడకు తీసుకువెళ్ళి అక్కడ 400 ఎకరాలు ఊడ్పించాలని. పై రైతులు ఎక్కడికక్కడ గండ్లు కొడతారు. క్రిందకు నీరు దిగనివ్వరు. వేరే మార్గం లేదు. అక్కడ వారు కమ్మవారు, రైతులు. బ్రతకడానికి వేరే వృత్తి లేదు. సాగు చేసుకునే రైతులు. ఇటువంటి చిన్న విషయాలలో శ్రద్ధ తీసుకుంటే కంప్లయింట్ లేకుండా చేయడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. మరొక విషయం. తుఫాను వచ్చిన తరువాత మురుగు కాలవల మీద కొన్ని వంతెనల మీద మట్టి పోయింది. దివి తాలూకాలో చినముత్తేవి గ్రామంలోని హరిజన వాడలో రోడ్డుకు మురుగు కాలువగ ఉపయోగించే వంతెన ఎప్పుడో కొట్టుకుపోయింది. హరిజనులు గ్రామంలోనికి వచ్చి పని చేసుకోవాలంటే కనీస సౌకర్యంగా అక్కడ కర్ర వంతెన అయినా ఉండాలి. అదైనా వేయవచ్చును కదా. ఐనంపూడి గ్రామం ఉంది. వారి స్థితి చెప్పడానికి వీలు లేకుండా ఉంది. ఎక్కడ అవసరమైతే అక్కడ వంతెనలు మీరు కడతారా, కట్టండి, పర్మనెంటు వంతెనలు కట్టండి, లేదా కనీసం కర్ర వంతెనలైనా వేసి రైతులకు కార్మికులకు సరైన సౌకర్యాలు కల్పించండి. ఇది మీ బాధ్యతగా గుర్తించాలని మనవిచేస్తున్నాను. మీ బాధ్యతగా గుర్తించిన నాడు మేము చెప్పనక్కరలేకుండానే పనులు వాటంతట అవే నెరవేరుతాయి. కైకలూరు తాలూకా గురించి చాలామంది మిత్రులు చెప్పారు. అక్కడ రెండు చిక్కులున్నాయి. ఒకటి, బాగా వర్షం కురిస్తే మునిగిపోవడం, వర్షం కురవక పోతే వ్యవసాయమే కాని ప్రాంతం ఉంది. బాగా వర్షం కురిస్తే మునిగిపోవడం అనేది అర్థం చేసుకుంటాము. ఇంత నీరు ఎక్కువగా ఇక్కడ ఉంటే, రైతులు వ్యవసాయం చేసుకోడానికి నీరు ఇవ్వలేని స్థితిలో ఉన్నాము. ఇదేమిటో మాకు అర్థం కావడం లేదు 30 సంవత్సరాలకు పూర్వం బ్రిటీష్ వారితో పోరాటం జరిపాము. స్వతంత్రం వచ్చి 30 సంవత్సరాలైనది. పరిస్థితి అట్లాగే ఉంది. చివరకు త్రవ్వి కనీసం ఆగస్టులోనైనా నీరు అందచేస్తే తినడానికి తిండి, తిండికల్పించే పరిస్థితి రైతుకు కల్పించాలని మనవి చేస్తున్నాను. బుడమేరు గురించి చనుమోలు వెంకట్రావు గారు చాలా వివరాలు చెప్పారు. చిన్న సమస్యలను అశ్రద్ధ చేస్తున్నారని చెప్పడం నా ఉద్దేశం. ఇంతకంటె వేరే

అభిప్రాయంలేదు. మరొక ముఖ్యమైన విషయం, కరకట్లు నిర్మిస్తున్నారు. కోనస్కీము అని సముద్రపు వారే కడుతున్న కట్టడాలు. అవి అనుకున్న ప్రకారంగా ఉంటున్నాయా లేదా అనే పర్యవేక్షణ లేకుండా ఉందని మనవి చేస్తున్నాను. గట్టి వర్షాలు వచ్చినప్పటికి చిన్న తుఫాను వచ్చినప్పటికి నిలిచే పరిస్థితిలో ఉన్నాయో లేదో చూసే పరిస్థితి అక్కడ లేదు, ఆ పని సక్రమంగా జరిగి అవి శాశ్వతంగా ఉండేట్లు పర్యవేక్షణ చేస్తారని మనవిచేస్తున్నాను. దీనికి ఫండ్సు ఉన్నాయి, చేస్తున్నారు కాని సక్రమంగా పని జరగడం లేదు అనే యాతన చూసే వారం పడుతున్నాం. ఈ విషయంలో సరైన మార్గం అనుసరించాలని కోరుతున్నాను. నేను కంప్లయింటుగా చెప్పడం లేదు, కొంతమందికి ఇబ్బంది కలుగవచ్చును — మెదక్ జిల్లా డెవలప్ చేయడము విషయంలో మాకెట్టి భేదాభిప్రాయంలేదు. మెదక్ జిల్లా అభివృద్ధి అంటే ఇతర జిల్లాలను దెబ్బ కొట్టి కాదు. మీ పలుకుబడిని ఉపయోగించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎక్కువ నిధులు తీసుకువచ్చి దానిని బంగారు గడ్డ చేస్తే మేమందరం సంతోషిస్తాం. చాలా మందికి అనుమానం ఏమిటంటే - ఇతర జిల్లాలకు పోయేవనరులను దెబ్బ కొట్టి మెదక్ జిల్లాకు ఉపయోగిస్తున్నారని. నాకైతే అనుమానం లేదు. కాని బాగారెడ్డి గారు ఇటువంటి అనుమానాలకు తావు ఇవ్వకుండా చేస్తారని అనుకుంటున్నాను. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎక్కువ నిధులు తెచ్చి మెదక్ జిల్లాను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. మేజరు ప్రాజెక్టులకు సంబంధించిన కొన్ని సందేహాలను తమ దృష్టికి తెస్తున్నాను. నాగార్జునసాగరును మనం ప్రారంభించిన తరువాత రెండు భాగాలు చేసాము. ఎడమ, కుడి. మొట్ట మొదట కుడి కాలువ క్రింద మెట్ట భూమిని కొంత సాగుకు ఏర్పాటు చేసారు. దిగువ భాగంలో సాగుకు ఏర్పాటు చేసినప్పుడు ఎక్కువ భూమి మెట్ట చేయాలని ఏర్పాటు చేసారు. నీరు సప్లయి వచ్చిన తరువాత ఏ భూమిని ఇంగుర్ మార్క్ చేసి మెట్ట చేయాలి అన్నారో దానిని సాగు చేయడానికి అనుమతి ఇచ్చారు. ఈ రోజున దిగువకు నీరు సప్లయి చేయలేని స్థితిలో ఉన్నారు. గుంటూరు జిల్లా వారు దీనిని గురించి చాలా వివరాలు చెప్పారు. కాలువలు చివరకు త్రవ్వడానికి మీకుండే అబ్జెక్షన్ ఏమిటి? ఎక్కడ ఉపయోగించాలని ప్రపంచ బాంకు డబ్బు ఇచ్చిందో అక్కడ మీరు ఉపయోగిస్తున్నారా అని అడుగుతున్నాను. ఎడమ కాలువ క్రింద నూజివీడు డివిజనుకు ఉపయోగించకుండా కాలువ త్రవ్వడం ఆపివేసారు. నూజివీడుకు అన్యాయం చేస్తున్నారని మనవి చేస్తున్నాను.

11-50 a.m. ఇంజనీర్ల లోపము కాని ఏ కారణము చేత గాని విడుదల చేస్తున్న నీటిలో 40 శాతము వరకు వేస్ట్ అవుతున్నది. ఈ వేస్ట్ లేకుండా కాలువలు లైనింగ్ చేయవలసిన అవసరం వుంది. వేస్ట్ అయ్యేనీటిని లెక్క చేసుకొనకపోవుటవల్ల వ్యవసాయానికి కొంత నష్టము వచ్చింది. ఇకముందైనా శ్రద్ధ తీసుకొని, ప్లాన్ చేసుకొని నూజవీడు ప్రాంతానికి నీరు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలి. కృష్ణా జిల్లాకు అన్యాయము చేయవద్దు. వ్యవసాయభివృద్ధిచేయాలన్నా, ఎక్కువ పంటలను

లోపభూయిష్టంగా వుందని ఇంతకు ముందే చెప్పాను. రాష్ట్రము మొత్తము మీద ఎంత విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తున్నారు? ఎంత రైతులకు యివ్వగలరు ఎంత పట్టణాలలో వాడడానికి పీలుందనేది గ్రహించలేరు. అట్లా విభజించిన దానిలో కూడ ఒక విధానము లేదు ఇక్కడ ఎట్లా వున్నదో తెలియదు కాని మా మచిలీపట్నములో అర్ధగంట అర్ధగంటకు కరెంట్ ఆపుచేస్తారు. ఎందుకు తీసివేశారో తెలియదు. ఒక ప్రాంతానికి కరెంటు సప్లయి చేసేటపుడు కంటిన్యూవస్‌గా చేయండి. దానివల్ల అక్కడ పరిశ్రమల నడవడానికి గాని, వ్యాపార సంస్థలు నడవడానికిగాని వీలుగా వుంటుంది నిమిష, నిమిషానికి కరెంట్ తీసివేస్తే కష్టము. నేను ఇంజనీర్లకు చెప్పాను. కాని వారు ఏ కారణమువల్లనో లెక్కలోకి తీసుకొనలేరు. అట్లాగే రైతులకు కూడ మీరు యివ్వదలచుకొన్న సరఫరా బ్రేక్ లేకుండా కంటిన్యూవస్‌గా యివ్వండి. అట్లా యిస్తే పనివారిని పెట్టుకొని సద్వినియోగం చేసుకొంటారు. స్వయంగా మేము అనుభవిస్తున్న కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను అటువైపు వున్నవారు రైతులు కాని చెప్పడానికి వీలు లేదు. ఒకవంద్దు పెట్టుకొని సక్రమమార్గాన నడిపిస్తే బాగుంటుంది. సక్రమమైనపంపిణీ విధానమును తీసుకొని పాలించాలని, సుఖితముగా వుండాలని కోరుకొంటున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి:—అధ్యక్షా, ఈ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పద్దుల పైన 37 మంది గౌరవ సభ్యులు మాట్లాడినారు. చాల మంచి సూచనలు ఈ పద్దుల మీద యివ్వడం జరిగింది. దానితోపాటు వారివారి ప్రాంతలలోని సమస్యలనుకూడ ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. మన ఆంధ్ర రాష్ట్రానికి ప్రకృతి చాల విశాల హృదయముతో వనరులను చేకూర్చినది. వేరే రాష్ట్రాలతో పోలిస్తే మన నదులు గాని, మనకు వున్న బొగ్గు గనులు గాని మనము అభివృద్ధి చెందడానికి ఎంతో సహాకరించే పరిస్థితులు వున్నాయి. అయితే ఈ నదులను వాడుకొనవలసిన అవసరం ఎంతో వుంది. ఇంతవరకు కొంతమాత్రమే వాడుకొన్నాము. ఇంకా వాడుకొనవలసిన అవసరం చాల వుంది. ఒక అంచనా ప్రకారం ఒక్క గోదావరి నదిలోనే ఈరోజున లెక్కపెట్టి చూస్తే 2500 టి. ఎం. సి. నీరు సముద్రములో కలుస్తున్నది. అట్లాగే కృష్ణా నీరు 1000 టి. ఎం. సి. సముద్రములో కలుస్తున్నది. ఇతర నదులు పెన్నా, నాగావళి, వంశధార నదుల విషయం కూడ లెక్కపెడితే 100, 200 టి. ఎం. సి. నీరు సముద్రములో కలుస్తున్నది. మొత్తము 3700 టి. ఎం. సి. వరకు సముద్రంలో కలుస్తున్నది. దీనినంతా వాడుకొనవలసిన అవసరం వుంది. దానిపైన ఎన్నో నిబంధనలు వున్నాయి. అంతరాష్ట్రీయ తగాదాలు వున్నాయి. మన దురదృష్టముకొద్దీ అవి చాలవరకు తీరిపోయినవి. అయినా ఈ నీటిని వాడుకోవాలంటే డబ్బు చాల కావాలి. మన చేతిలో వున్న 11 మేజరు ఇరిగేషన్ ప్రాజక్టులను పూర్తి చేసుకోవాలంటే 1275 కోట్ల 86 లక్షలు కావాలి. 37 మీడియం ప్రాజక్టులను పూర్తి చేసుకోవాలంటే 189 కోట్ల 15 లక్షలు అవసరం.

ఇంతవరకు ఖర్చు పెట్టింది 692 కోట్లు మేజరు ఇర్రిగేషన్ ప్రాజక్టులమీద, 90 కోట్లు మీడియం ఇర్రిగేషన్ మీద. ఈ సంవత్సరం మేజరు ఇర్రిగేషన్ మీద 118 కోట్ల 29 లక్షలు, మీడియం ఇర్రిగేషన్ మీద 13.75 కోట్లు ఖర్చు పెట్టాము. ఇంకా మనకు 478.32 కోట్లు మేజరు ఇర్రిగేషన్‌కు, 86.29 కోట్లు మీడియం ఇర్రిగేషన్‌కు ఖర్చు పెట్టవలసిన అవసరం వుంది. చాల ప్రాజక్టులు ఒకేసారి ప్రారంభం చేయడం జరిగిందని, అక్కడ కొంత కేటాయించడమువల్ల ఏ ప్రాజక్టుకు సరిపోయే డబ్బు కేటాయించడం జరగలేదని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. అట్లా చెప్పిన సభ్యులు జంగారెడ్డిగారయితే నేమి, మరొకరు అయితేనేమి ఇచ్చంపల్లి ఏందుకు స్టార్టు చేయలేదు ఇంకొక ప్రాజక్టు ఎందుకు స్టార్టు చేయలేదని, దానికి కొంత డబ్బు ఖర్చు పెట్టవలసివుండేదని చెప్పారు. వారు చెప్పినది అబద్ధమనడంలేదు. వారివారి ప్రాంతాల నుంచి వచ్చిన వత్తిడిచేతగాని, వారి ఆవేదన, ఆకాంక్షవల్ల గాని వారి ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ఫలానా ప్రాజక్టు వస్తే అభివృద్ధి అవుతుంది లేకపోతే లేదనే ఉద్దేశ్యముతో చెప్పడం సహజము. ఎన్నో ప్రాజక్టులు కట్టుకొనే అవకాశం వుంది. గోదావరి నీటి సమస్యపైన ఈ మధ్యనే ట్రిబ్యునల్ అవార్డు యివ్వడం జరిగింది. దాని తరువాత 3 నెలల్లో సంబంధించిన స్టేట్స్ ఆబ్జెక్షన్స్ తెల్పడం జరిగింది. 150 లెవెల్‌కి ఎక్కువ అయితే ఒరిస్సా ప్రాంతములో సబ్‌మెర్జెన్స్ అవుతుందని వాటర్ అండ్ పవర్ కమిషన్‌వారు 150 లెవెల్ పెట్టారు. మంచి వరదలు వచ్చినపుడు నదిలో 150 అడుగులపైన నీరు పోతుంది. ఈ ప్రాజక్టు కడితే దానికంటే ఎక్కువ కావచ్చునని చెప్పడం జరిగింది. దానికి రాష్ట్రప్రభుత్వం సమాధానం యివ్వడం జరిగింది. దానికి కాంపెన్సేషన్ యిస్తామని రాష్ట్రప్రభుత్వం ఒప్పుకొనడం జరిగింది. వచ్చే 27వ తేదీన ఇక్కడనుంచి సెక్రెటరీ, చీఫ్ ఇంజనీరు, సంబంధించినవారు వెళ్లి అక్కడ ఒక మీటింగులో పాల్గొని దానిపైన నిర్ణయం చేస్తారు. కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వం వ్యూని సపోర్ట్ చేస్తున్నదని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

12-00 noon అయితే దాని నుండి డైవర్షన్ అయినా వచ్చేది 80 టి.ఎం.సి. అందులో మహారాష్ట్రకు కర్నాటక్‌కు 80 టి.ఎం.సి. పోతుంది. 45 టి.ఎం.సి. వరకూ మనకు వస్తుంది. రాయలసీమ విషయం చెప్పలేదని గౌరవసభ్యులు అన్నారు. శ్రీశైలం ప్రాజక్టు నుండి కెనాల్ హెడ్ వర్క్సుకు 8 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. రాయలసీమకు కెనాల్ తీసుకు పోకుండా, నీరు ఇచ్చే ఉద్దేశ్యమే లేపోతే 8 కోట్లు ఎందుకు ఖర్చు పెడతాము? ఈ రోజు ఎవార్డ్ ఫైనల్ అయ్యేంతవరకూ ప్రభుత్వం ఏమి చెప్పే పరిస్థితిలో లేదు. ఈ విషయాలన్ని ప్రభుత్వ ఆలోచనలో వున్నాయని మనవి చేస్తున్నాను. శ్రీ బి.టి.ఎల్.ఎన్. చౌదరిగారు ముఖ్యమైన సమస్యల గురించి చెప్పారు. ఏ రాష్ట్రంలోనైనా వ్యవసాయానికి నీరు ఇవ్వటానికి మూడు నాలుగు పద్ధతులు వున్నాయి. ప్రాజక్టుల నుండి కెనాల్స్ ద్వారా డైరెక్టు ఇరిగేషన్ ఒకటి. రెండువది లిఫ్ట్ ఇరిగేషన్ మూడువది లిఫ్ట్ ఇరిగేషన్‌లో బావులుత్రవ్వుకొని ఎలక్ట్రిక్ మోటార్లు పెట్టుకొనేది నాల్గవది బావులనుండి ఏతముల ద్వారా నీరుపారుదల చేసుకొనేది దేనిద్వారాఎంత

కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ అవుతుందనేది ఆలోచిస్తే కొన్ని ప్రాంతాలలో బావి త్రవ్వటానికి 10,20 వేల రూపాయల వరకూ ఖర్చు అవుతుంది. అంత ఖర్చు పెట్టినా కూడా నీరు వస్తుందనే గ్యారంటి లేదు. విద్యుచ్ఛక్తి లేక పోయినా ఆయిల్ ఇంజన్స్ పెట్టు కొంటారు. ఎక్కడ బావులు వుంటాయో అక్కడ వ్యవసాయానికి ఎక్కువ ఖర్చు అవుతుంది. ప్రాజెక్టు వున్నచోట తక్కువ ఖర్చు అవుతుంది. 1957లో నేను ఎమ్.ఎల్.ఏ గా వున్నప్పుడు మా ప్రాంతంనుండి 50 మంది రైతులను తీసుకొని గోదావరి జిల్లాలో కడియం అనే గ్రామానికి వెళ్లాము. అక్కడ బాలన్న అనే రైతు పొలానికి వెళ్లాము. బ్రాహ్మణుడు 60,70 సంవత్సరాల వయస్సులో వున్నాడు. ఆయన చేతికి బంగారు కడియం వుంది. మా రైతులు ఆయనను మీకు ఎన్ని ఎకరాల పొలం వుంది, మీచేతికున్న కడియం అసలైన బంగారందేనా, లోపల ఖాళీగా వుందా లేక అంతా బంగారమా, పైన రేకుకు బంగారం పూత వేశారా అని అడిగారు. దానికి ఆయన నాకు 10 ఎకరాల పొలం వుంది. ఇది అసలు బంగారం కల్తీ లేదు, లోపల ఖాళీ లేదు, అంతా బంగారమే అని సమాధానం చెప్పాడు పదెకరాల పొలం మాతాతలు సంపాదించింది కాదు. మేము చిన్నతనంలో కష్టపడ్డాము, నా చేతినున్నది పూర్తి బంగారమే. ఇదేగాక మా ఆడవాళ్లపై 40 తులాల బంగారం వుంది. అంతేకాక బ్యాంకు బ్యాలెన్సు కూడా వుంది యింకో వ్యాపారం లేదు. 10 ఎకరాల మీదనే సంపాదించాను అని చెప్పాడు. మా చిన్నప్పుడు ఇక్కడ ఎకరం 100, 200 రూపాయలు వుండేది. మాకు ఎవరూ ఏమీ చేయలేదు, కాటం దొరవల్ల మా ఆర్థిక పరిస్థితి బాగుపడింది. ఆయన ఎన్ని నిందల పాలైన ధవళేశ్వరం ఆనకట్టకట్టి మాకు నీరు అందించటంవల్ల మా పొలాల విలువ పెరిగింది. ఇప్పుడు ఎకరం 20, 30 వేల రూపాయలు అయింది అని ఆయన చెప్పారు. ఒక్క ధవళేశ్వరం గురించి నేను చెప్పటం లేదు. ప్రాజెక్టులు వున్న చోట్ల పరిస్థితి అలా మారుతుంది. పూర్వం మిరియాలగూడా ఎలా వుండేది, నాగార్జునసాగర్ వచ్చిన తరువాత ఎలా మారినదో, భూముల ధర ఎంత పెరిగిందో మనకు తెలుసు, హైదరాబాదుతో సరితూగే పరిస్థితిలో వుంది. ఈ రోజు మిరియాలగూడా ఆదాయం 25 లక్షల వరకూ వుంది. దానికి కారణం నాగార్జునసాగార్ యొక్క కెనాల్ మహాత్యం తప్ప మరొకటి కాదు. ఒక్క కడియం కాదు, ఒక్క మిరియాలగూడా కాదు. నీటి సౌకర్యం వున్న చోట అభివృద్ధి చెందుతుంది. నీరు ఎక్కడ సమృద్ధంగా దొరుకుతుందో, ఎక్కడ సెక్యూరిటీ వుంటుందో, ఎక్కడ రెండోపంటకు నీరు దొరుకుతుందో ఇక్కడ వ్యవసాయం అభివృద్ధి చెందుతుంది. రైతుల వ్యవసాయ కూలీల ఆర్థిక పరిస్థితి బాగుపడుతుంది. అందువల్ల ప్రాజెక్టులు కట్టాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వుంటుంది. అందుకే బడ్జెట్‌లో దీనికి ఎక్కువ ఎలాట్ చేయటం జరిగింది అయినా ఇది సరిపోదు సైక్లోన్ డ్రాట్ పరిస్థితులవల్ల వసూళ్లు దెబ్బతిన్నాయి ఆర్థిక వనరులు పెరగనందువల్ల బడ్జెట్‌లో ఎక్కువ ప్రొవైడ్ చేయలేకపోయాము,

రాష్ట్రం అభివృద్ధిలోనికి రావాలంటే ఈ డిమాండు క్రింద ఎంత ఎలాట్ చేసినా నష్టం లేదు. హైదరాబాద్‌కు నీటిని మానేరునుండి తేవాలంటే డబ్బు కావాలి, శ్రీశైలం ప్రాజెక్టుకు డబ్బు కావాలి. వరంగల్లుకు మంచినీరు సప్లయి చేయటానికి డబ్బు కావాలి, గుంటూరు, ప్రకాశం ప్రాంతాలలో ఫ్లోరిన్ ఎఫెక్టెడ్ ఏరియాలు వున్నాయి. వాటర్ టేబుల్ క్రిందకు పోతున్నది. దానిని పెంచవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఆంధ్ర తెలంగాణా, రాయలసీమ అనే ప్రాంతీయ విబేధాలు ప్రభుత్వానికి లేవు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యం వుంది. రంగారావుగారు మెదక్ జిల్లాకు మేము ఏదో చేస్తున్నామని చెప్పారు. లెక్కలు చెప్పాలంటే ఇప్పుడు సమయం లేదని చెప్పటం లేదు. మన స్టేటులో ఒక్కొక్క జిల్లాలో 50, 60 పర్సెంటు వరకు
12-10 p. m. యిరిగేట్ అయ్యే ఏరియాస్ వున్నవి మొత్తం రాష్ట్రములో లోయెస్ట్ ఇరిగేటెడ్ పర్సంటేజ్ వున్న జిల్లా కె. వి. రంగారెడ్డి జిల్లా, 9 పర్సంట్ వుంది, రెండవ నంబరు పది పర్సంటు వున్నది మెదక్ జిల్లా. గత 50, 60 సంవత్సరాల నుండి ఒక మీడియం ఇరిగేషన్ ప్రాజక్టు మెదకుకు రాలేదు కె. వి. రంగారెడ్డి, మెదక్ జిల్లాలకు యిప్పుడు వచ్చే అవకాశం లేదు హైదరాబాదుకు వాటర్ సప్లయి యివ్వాలని, నిజాంసాగర్ కు వాటరు యివ్వాలి కాచ్ మెంటు ఏరియాలో చిన్న చెరువు కూడ కట్టడానికి వీలు లేదని ఆర్డర్సు వున్నవి. ఏది చేసుకోడానికి వీలు లేనటువంటి జిల్లా. నాదిర్షా దురానీ ఢిల్లీ హామ్లా మీద చేసినప్పుడు కొంత మంది భంగు త్రాగి నాదిర్షాను చంపివేశాముని పుకార్లులేపితే ఆయన తల్వారు తీసి ఖత్లేహాం చేయండి అని నాదిర్షా ఆర్డర్సు యిచ్చిన పద్ధతిగా కన్పిస్తున్నది. మెదక్‌కు ఎక్కడనుండి ఫండ్సును డైవర్టు చేయలేదు. ఫండ్సు లేవు. ఆ సమస్య ఉత్పన్నం కాదు. రంగారావుగారు మంచి సలహాలు యిచ్చారు. కె.వి. రంగారెడ్డి జిల్లాలో చిన్న మైనరు ఇరిగేషను వర్క్ ఇందిరమ్మ కట్ట చెరువును తీసుకున్నారు. అది ప్రభుత్వ లెవలులో వుంది. తొందరగా సాంక్షన్ చేయించే ప్రయత్నం చేస్తాము. వేరే జిల్లాలనుండి డైవర్టు చేసే సమస్య లేదు. మన వనరులను, వసతులను బట్టి చేస్తున్నాము. ఏమైన ఎక్కువ తెచ్చుకోడానికి బయటినుండి ఇంకొక చోట నుండి తెచ్చుకొని మొత్తం స్టేటును డెవలప్ చేయడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. చాలా సమస్యలు గౌరవ సభ్యులు చెప్పారు.

ఎలక్ట్రిసిటీ గురించి చాలా మంది చాలా విషయాలు చెప్పారు. ఎలక్ట్రిసిటీ విషయములో వున్న యిబ్బందుల గురించి గౌరవ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలు నిజము. ఆ ఇబ్బందులను తొలగించడానికి ఎలక్ట్రిసిటీ బోర్డు ప్రయత్నం చేస్తున్నది. ఒరిస్సా ప్రాంతములో మాచ్ ఖండ్ కాచ్ మెంటు ఏరియాలో వర్షం లేనందున హైడ్రో జనరేషను తగ్గిపోయింది. థర్మల్ పవరు స్టేషన్సులో యిక్కడనే తయారు అయిన జనరేటింగు సెట్సు పెట్టినందువల్ల

ట్రబుల్ వున్నందున సరైన జనరేషను కావడం లేదు. రైతులకు మాత్రం 8 గంటలు యిచ్చేదానికి ప్రయత్నం చేస్తున్నాము. అక్కడక్కడ యిబ్బందులు వస్తున్నవి. అవి దూరం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. లెజిస్లేటర్సు కొన్ని గ్రామాలు ఇచ్చారు ఆ గ్రామాలు యింతవరకు కాలేదని చెప్పడం జరిగింది. ఇప్పుడే ఇన్ఫర్మేషను తెప్పించాను. 576 గ్రామాలు శాసన సభ్యులు సూచించారు. అందులో 196 ఎలక్ట్రిఫై అయినవి 380 ఎలక్ట్రిఫై అయ్యేది వుంది. గత సంవత్సరం ఎలక్ట్రిసిటి ఎలాట్‌మెంటు కొంత తక్కువ వున్నందువల్ల శాసనసభ్యుల నుండి విలేజెస్‌ను సెలక్ట్ చేయలేదు. ఈ సంవత్సరం తమరందరు రెండు రెండు గ్రామాలు మీ నియోజక వర్గములోనివి సూచిస్తే అవి కంప్లీటు చేయబడుతవని మనవి చేస్తున్నాను. 380 గ్రామాల్లో ఆరు నెలల్లో కంప్లీటు చేస్తాము. ఎక్కడైనా అన్‌రెమ్యునరేటివ్ స్కీమ్సు వుంటే వాటికి సబ్‌స్టిట్యూట్ యివ్వమని వ్రాయడం జరుగుతోంది. అవి కంప్లీటు చేస్తాము. రెండవది బాండ్సు యింతవరకు యిస్యూ చేయలేదు అన్నారు. చాలా చేయడం జరిగింది ఈ మధ్యనే పేపర్సులో ఎడ్వర్టయిజ్ చేయడం జరిగింది. 15 ఏప్రిల్ వరకు అన్ని బాండ్సు రిలీజ్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను సభ్యులు చెప్పిన సూచనలన్నింటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని అయినంతవరకు అవి అన్ని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తూ సభ్యులు యిచ్చిన సూచనలకు ధన్యవాదాలు తెలుపుతూ కట్ మోషన్సును విరమించుకోవాలని కోరుతున్నాను. ఇది ముఖ్యమైనటువంటి డిమాండు. అందరు కావాలని కోరారు. ఏ ఒక్కరు వద్దు అన లేదు. అందుకని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. సుబ్బారావు (కూచినపూడి):—అధ్యక్షా, చాలా మంది మంచిది అని చెప్పారన్నారు. అయితే దీనికి కేటాయించిన డబ్బుతో మాత్రం పూర్తిగా కాలవలు త్రవ్వడం జరుగదు. కాబట్టి మెడికల్ డిపార్టుమెంటులో నాన్ ప్రాక్టీస్ ఎలౌన్సు యిచ్చినట్లుగానే యిక్కడ నాన్‌కరప్షన్ ఎలౌన్సు యిస్తే తప్ప సరిగా జరుగదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆముదాలవలస):—సెంట్రల్ గవర్నమెంటు, ఎడిషనల్‌గా డెవలప్‌మెంటు స్కీము అని కొన్ని ప్రాజక్టుసను స్టేట్సునుండి అడుగుతున్నది. మన స్టేటు నుండి చెప్పాలంటే వంశధార వుంది. అది పెద్ద ప్రాజక్టు వంద కోట్ల ప్రాజక్టు—ఎడిషనల్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం క్రింద మన స్టేటు నుండి ఏమి రికమండు చేశారు?

శ్రీ ఎ. లక్ష్మీనారాయణ:— ఇప్పటికే కొన్ని లక్షలు ఖర్చు పెట్టిన డైవర్షన్ స్కీమ్సు కొద్దిపాటి ఖర్చుతో సేద్యానికి వుపయోగపడేవి వున్నవి. వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ యం. జగన్నాథం:—వరంగల్ మంచి నీటి విషయం, కాకతీయ

కెనాల్ డిజైను చేసే విషయంలో 96 స్ట్రక్చర్సు కావాలన్నారు. సంవత్సరం గడిచినా 24 పూర్తి కాలేదు. ప్రభుత్వం నుండి ఎడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ రావడం లేదు. రెండు మాసాలు పోతే వర్షా కాలం వస్తుంది. యిబ్బంది అవుతుంది. అది చూడాలి. రెండవది, రోడ్ కటింగ్సుకి పి.డబ్ల్యు.డి. అనుమతి యివ్వాలి. సంవత్సరాలతరబడి రోడ్ కటింగ్సు గురించి వ్రాసినా జరగడంలేదు తొందరగా ఏర్పాటు చేయాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—నల్లగొండ జిల్లాలో గుంటలు త్రవ్వుకోడం దగ్గర నుండి పోల్స్ తెచ్చుకునేదగ్గర నుండి అన్ని రైతులు తెచ్చుకుంటున్నారు, డబ్బు మాత్రం విద్యుత్ అధికారులు తీసుకుంటున్నారు. దానిని విచారించడానికి ఒక కమిటీని వేస్తారా?

శ్రీ జి. మల్లిఖార్జునరావు (గురజాల):—నాగార్జునసాగరు రైటు కెనాలుకు లైనింగు లేనందువల్ల క్రిందికి నీరు పోయే పరిస్థితి లేదు. దానిని లైనింగు చేయడానికి వెంటనే నిర్ణయం తీసుకొని చేయాలని కోరుతున్నాను.

శ్రీ శివరావ్ షెట్కార్ (నారాయణఖేడ్) :— మంజీరా నుండి 15,16 గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషను ద్వారా నీరు ఇవ్వడానికి వీలుంది. అది ఆలోచన చేస్తారా?

శ్రీ బి. సమ్మయ్య (పర్కాల):—పర్కాల తాలూకాలో బక్కయ్యపేట గ్రామములో ట్రైబల్స్ కొరకు ఒక ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుంటే అది పూర్తి కాకముందే బ్రీచ్ అయిపోయింది. తిరిగి ఎస్టిమేషన్సు కొరకు పంపించి సంవత్సరం అయింది. ట్రైబల్స్‌కొరకు దానిని నిర్మాణం చేయాలన్న వుద్దేశం నెరవేర లేదు. ట్రైబల్స్ బాధపడుతున్నారు. ఈ ఎండా కాలములోనైనా, ఎస్టిమేట్సును పూర్తి చేసి నిర్మాణం చేపట్టడానికి త్వరగా చర్య తీసుకుంటారా?

శ్రీ బి. రామసుబ్బారెడ్డి (కనిగిరి) :— నాగార్జునసాగరు రైటు కెనాలు మొట్టమొదట అనుకున్న ప్రకారం గాకుండా వేరొక పద్ధతికి మార్చారు. మళ్ళీ యింకొక రకంగా మారుస్తున్నామని 4 లక్షలు సాంక్షను చేశామన్నారు. కనిగిరి, పొదిలి, కందుకూరు తాలూకాలలోని ఏ ప్రాంతాలకు అది పోతుంది? దానివల్ల ఎంత ఆయకట్టు వస్తుంది ?

శ్రీ కె. వెంకటరామయ్య (గుత్తి) :—మంత్రివర్యులు చాలా విషయాలు చెప్పారు. హెచ్.ఎల్.సి. విషయములో యిదివరకు దృష్టికి తెచ్చాను. అక్కడ ఒక యిన్వెస్టిగేటింగు డివిజన్ యిచ్చారు, - ఆ కెనాల్ ఎక్స్‌కావేషన్ కొరకు - అయితే తుఫాను వచ్చిన తరువాత ఆ డివిజనును అక్కడి నుండి తరలించారు. అది పెడితే ఆ ప్రాంతం బాగుపడడానికి వీలుంటుంది. అది చేపడతారా?

శ్రీ బి. మఛ్చేందర్ రావు:— జంటనగరాలలో ఎలక్ట్రిసిటి డొమెస్టిక్ కంజమ్షన్‌కు సంబంధించిన బిల్స్‌ను డిస్ట్రిబ్యూట్ చేయడానికి — మలక్‌పేట,

మిగతా చోట్ల — కమీషన్ బేసిస్ మీద యిచ్చి వందలు వేలు యిస్తున్నారు. అది సక్రమమైన పద్ధతిలో జరగడంలేదు. ఎవరైతే బిల్లు వ్రాస్తారో వారే యిస్తే సరిపోతుంది. దానిని గురించి ఆలోచించాలి. రెండవది, రీప్లేస్ మెంటు ఆఫ్ ట్రాన్స్‌ఫార్మర్ గురించి అడిగితే రీవైండింగ్ ట్రాన్స్‌ఫార్మర్సును వేస్తున్నారు. అది చూడాలి.

శ్రీ కొరటాల సత్యనారాయణ :— నాగార్జున రైట్ కెనాల్ ఏరియాలో 17 డైవర్షన్ స్కీమ్సు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్సుకు 14 లక్షల రూపాయలు ఖర్చు పెట్టిన తరువాత మధ్యలో ఆగిపోయి ఉన్నాయి, అది డ్రౌట్ క్రింద ఖర్చు పెట్టాము. ఇప్పుడు అవి పూర్తి చేస్తారా? అలాగే డ్రెయినేజీ, ఇరిగేషన్ మెయిన్‌టెనెన్సుకు ఈనాడు ఇస్తున్నది నామమాత్రంగా ఉంది. అందువల్ల మెయిన్‌టెనెన్సు లేదు, కాబట్టి దానిని పెంపుదల చేయడానికి తిరిగి ప్రభుత్వం ఆలోచిస్తుందా? 12-20 p. m

శ్రీ జి. సుందర రామయ్య :— ప్రాజక్టు క్రింద ఎంత ప్రోస్పరిటీ ఉండేది మంత్రిగారు కథల క్రింద చెప్పారు. స్వంత డబ్బు పెట్టుకొని బావులు త్రవ్వించుకొని ఎలక్ట్రిసిటీతో ఇరిగేట్ చేసుకొనడానికి ఎంత కాస్ట్ అవుతుంతో మంత్రిగారు చెప్పారు. మాకు ఈ కథలు విన్న ప్లెజరేనా? ఈ రెండూ ఈక్వలైజ్ చేయడానికి ఏదైనా మార్గం ఆలోచిస్తారా? i.e. about equalisation of cost of production of agricultural sector.

శ్రీ సి. జంగా రెడ్డి (శాంపేట) :— కాకతీయ కెనాల్‌లో డిస్ట్రిబ్యూషను కెనాల్సును, వాటి లైనింగును వెంటనే చేబట్టాలి. లేకపోతే రైతులకు ఇబ్బంది అవుతుంది. నాగార్జునసాగర్‌లో ఏ ఇబ్బంది జరుగుతున్నదో అదే ఇబ్బంది కాకతీయ కెనాల్‌లో జరుగుతున్నది. కాబట్టి దానిని గురించి గవర్నమెంటులో ప్రపోజల్సు వచ్చాయి. వాటిని కన్సిడర్ చేస్తారా?

2. ఎలక్ట్రిఫైడ్ విలేజి అంటే డెఫినిషను ఏమిటి ? మీరు కేవలం ట్రాన్స్‌ఫార్మర్ పెట్టిబల్బు వెలిగించి విలేజిని ఎలక్ట్రిఫై చేసామంటే ఎలాగ ?

శ్రీ సి.హెచ్. శ్యామల రావు:—మా జిల్లాకు సంబంధించి ఒక విషయం నేను చెప్పాను. దానికి సమాధానం రాలేదు. శ్రీకాకుళం వంశధార రెగ్యులర్ సెక్షను విశాఖపట్టణానికి ఎటాచ్ అయి ఉంది. ఆఫీసు మాత్రం శ్రీకాకుళంలో ఉంది. దానిని వంశధారకు ఎటాచ్ చేయాలని కోరాను.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి (గద్వాల్ ):—మా జూరాల ప్రాజక్టు విషయం గురించి మంత్రిగారు స్పష్టంగా ఎష్యూరెన్సు ఇచ్చారు. ఆ విషయంలో వచ్చే నెలలో కాని మే నెలలో కాని కనస్ట్రక్షను డివిజను అక్కడ లొకేట్ చేసి త్వరలో ఆ కార్యక్రమం చేబట్టడానికి చర్య తీసుకుంటారా?

శ్రీ కె. నరసింహా రెడ్డి:— దిగువ మానేరునుంచి షామీరుపేట ద్వారా హైదరాబాద్‌కు వాటర్ తీసుకొని వచ్చే కార్యక్రమం ఈ సంవత్సరం టేకప్ చేస్తారా లేదా?

శ్రీ కె. పాపయ్య (రామన్నపేట):—నల్గొండ జిల్లాలో రామన్నపేట తాలూకాలో మాసానిపల్లి టాంకు 5 సంవత్సరాల క్రితం బ్రీచ్ అయింది. దానిని సర్వేచేసి 14 లక్షల రూపాయల ఎస్టిమేటు చేసి పంపించారు. ఆ ఫైలు చీఫ్ ఇంజనీరుగారి దగ్గరకు వెళ్లడం మరల అసిస్టెంటు ఇంజనీరుగారి దగ్గరకు పోవడం జరుగుతున్నది. దానిని కనీసం 1980-81లో అయినా పూర్తి చేస్తారా?

శ్రీ బి. టి. ఎల్. ఎన్. చౌదరి:—నేను ఒక పాయింటును 8 సార్లు అడిగాను. అది ఒక టెక్నికల్ పాయింటు. డిపెండబిలిటీ ఆఫ్ రెయిన్‌ఫాల్ అనేది లెక్కలోకి తీసుకున్న తరువాతనే ఒక పథకాన్ని ఏర్పాటు చేస్తారు. ఆ పథకాన్ని మంజూరు చేస్తారు. మా వెనుకబడిన తనాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సాంకేతికమైన అడ్డంకిని తొలగిస్తారా? నేను ఇది నాల్గవసారి అడగడం.

శ్రీ ఎన్. ఎస్. ఎన్ రెడ్డి:—పోలవరం ప్రాజెక్టు పగటి కలయేనా? పోలవరం ప్రాజెక్టు ఏ పరిస్థితిలో ఉంది? దానిని ఎప్పటికి పూర్తి చేస్తారు?

శ్రీ పి. రామచంద్రయ్య (బూర్గంపహాడ్):—నా నియోజక వర్గంలో గోదావరి నది ప్రవహిస్తున్నది. ఆ గిరిజన ప్రాంతాలలో ఇప్పటివరకు ఇరిగేషన్ సోర్సెస్‌ను కల్పించలేదు. కాబట్టి ఆ గోదావరి నదిపైన లిఫ్ట్ ఇరిగేషను పథకాలు ఏర్పాటు చేస్తారా?

శ్రీ డి. చిన్నమల్లయ్య:—మా ఏరియాలో ప్రాజెక్టులు నిర్మించే అవకాశం లేదు. ఒకే ఒక సింగరాయి ప్రాజెక్టు ఉంది. దానిని ఈ సంవత్సరం తీసుకుంటారా? 2. మా దగ్గరనుంచి లోయరు మానేరు డామ్ నీరు క్రిందకు వెళ్ళిపోతున్నది. మా ప్రాంతానికి నీరు రావడం లేదు. కాబట్టి అక్కడ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు ప్రారంభిస్తారా?

శ్రీ ఎమ్. బాగారెడ్డి:—అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా విషయాలు అడగడం జరిగింది. నేను అష్టావధాని అయినా, సర్వజ్ఞానిని అయినా చెప్పడం కష్టం ఏమో. నాకు అర్థం అయిన విషయాలు ఇప్పుడే చెబుతాను. మిగిలిన విషయాలను వ్రాసి పంపించినా నేను ఎగ్జామిన్ చేయిస్తానని మనవిచేస్తున్నాను. శ్రీ సుందరరామయ్యగారు చాలా ముఖ్యమైన విషయం చెప్పారు. నేను క్లియర్‌గా చెప్పకపోతే వారు చెప్పారు. కాస్టు ఆఫ్ కల్టివేషనులో వెల్ ఇరిగేషనుకు, ప్రాజెక్టుద్వారా అయ్యే ఇరిగేషనుకు ఉన్న డిఫరెన్సు గురించి ప్రభుత్వం ఏమి చేస్తుందని అడిగారు. మన దగ్గర ఇంతవరకు అలవాటు లేదు. మా ప్రక్కన ఉన్న మహారాష్ట్ర గవర్నమెంటులో మేము చూస్తున్నాము. ఎక్కడైతే కెనాల్ ఇరిగేషను ఉందో అక్కడ 200 రూపాయల నుంచి 300 రూపాయల వరకు వాటర్ సెస్ ఉంది. బావినుంచి తీసుకుంటే అంతకన్నా

ఎక్కువ అవుతుంది కదా, లిఫ్టు ఇరిగేషను ఉంటే ఇంకా ఎక్కువ అవుతుంది కదా. కొన్ని లిఫ్టు ఇరిగేషను స్కీమ్సు సర్వే చేస్తున్నారు. సర్వేకొరకు ఎకరానికి 10 రూపాయలు చొప్పున వారు వసూలు చేస్తున్నారు. సర్వేచేసిన తరువాత వారు సర్టిఫ్యూట్ చేసి నడిపించినప్పుడు ఏకరానికి 400, 500 రూపాయలు ఇరిగేషనుకు ఛార్జి చేస్తున్నారు. మన రాష్ట్రంలో ఇరిగేషనుకు ఇంకా రేట్సు తక్కువ ఉన్నాయి. మనం పెంచుకునే పరిస్థితిలో ఉంటే, పెంచుకోవలసిన అవసరం ఉంటే ఇరిగేషను రేట్సు పెంచుకోవలసి వస్తుంది. గౌరవసభ్యులు డబ్బు సరిపోలేదని చెప్పారు. దీనికి సరిపోయేటంత డబ్బు మనం కేటాయించలేదని, దానికున్నటువంటి ఇబ్బందులను కూడా నేను మనవి చేసాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు ఎడిషనల్ స్కీమ్సు శాంక్షను చేస్తున్నారని శ్రీ శ్రీరామ మూర్తిగారు చెప్పారు. అటువంటిదేమీ ప్రభుత్వం దృష్టికి రాలేదు. మేము ప్రయత్నం చేస్తాము. ప్రపంచ బ్యాంకునుంచి కాని ఇతర రిసోర్సెస్ నుంచి కాని తీసుకొనడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇటువంటిది ఏమైనా ఉంటే అది కూడా ప్రయత్నం చేస్తాము. ఇన్‌కంప్లీటెడ్ ప్రాజక్టులను కంప్లీట్ చేయాలని గౌరవ సభ్యులు చెప్పారు. ఆ విధంగా చేసేటందుకు ప్రయత్నం చేస్తాము. వరంగల్ వాటర్ సప్లయి స్ట్రిక్చర్సు, కటింగు విషయంలో చెప్పారు. వరంగల్‌కు తొందరగా ఇవ్వాలనే ప్రయత్నం చేస్తున్నాము. వారు చెప్పిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వాటిని దూరం చేయడానికి ప్రయత్నం చేస్తాము. శ్రీ రాఘవరెడ్డిగారు నల్గొండలోని ఎలక్ట్రిసిటి విషయం చెప్పారు. ఆ ఇబ్బంది నల్గొండ జిల్లాలోనే కాదు ఇతర జిల్లాలలో కూడా ఉండవచ్చు. ఎలక్ట్రిసిటి బోర్డు వారికి చెబుతాను. దీనిమీద ఎంక్వాయిరీచేసి గవర్నమెంటు ఏదైతే రిలాక్సేషన్సు, కన్‌సెషన్సు ఇస్తున్నదో....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ఆ ఎంక్వాయిరీకి వచ్చినప్పుడు మమ్ములను కూడా పిలవమనండి, మేము కూడా చెబుతాము.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— అది చూస్తామని మనవి చేస్తున్నాను. శ్రీ నరసింహారెడ్డిగారు షామీర్‌పేటకు నీరు వచ్చేందుకు-అక్కడినుంచి హైదరాబాద్ సిటికి నీరు వచ్చే విషయం గురించి చెప్పారు. పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటు వారు ఈ స్కీమ్సు తీసుకుంటారు—వాటర్ సప్లయి టు హైదరాబాద్ సిటీ. అయినా ఈ విషయం వారి దృష్టికి తీసుకొని వస్తాము. రైట్ కెనాల్‌లో ఏ పోర్షను వరకు సిమెంటు లైనింగు చేసేది ఉందో అది చేసాము. ఎక్కడెక్కడైతే బ్యాడ్ రీచెస్ ఉన్నాయో, ఎక్కడెక్కడైతే సీపేజ్ ఎక్కువ ఉంటుందో ఆ సెలెక్టెడ్ రీచెస్‌లో చేస్తున్నారని వారు చెప్పినటువంటి సూచనలు కూడా నేను డిపార్టుమెంటుకు చెప్పడం జరుగుతుంది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—రైటు కెనాల్ లైనింగు చేయకపోతే మీరు చెప్పిన ప్రాంతాలకు నీరు ఇవ్వలేరు. ప్రకాశం జిల్లాకు నీరు ఇస్తామని

అన్నారు. దానికి కూడా నీరు చాలదు. ఈ రైటు లైనింగు కెనాల్ కనిబడ్జెటులో మీరు డబ్బు కేటాయించలేదు. లెఫ్ట్ కెనాలుకు 30 కోట్లు కేటాయించి ఉన్నారు. కురిచేడు, దర్శి — ఈ రెండు సర్కిల్సును క్లోజ్ చేయాలని చీఫ్ ఇంజనీరుగారు 1-6-1979న ఆర్డర్సు పంపించారు. లెఫ్టు కెనాలుకు కొత్త సర్కిల్సు ఓపెన్ చేయాలని ప్రపోజలు పంపించారు. ఇది పూర్తిగా పక్షపాతంతో కూడుకుని ఉంది. ఈ పరిస్థితివల్ల అక్కడున్నటువంటి ప్రజలకు అనుమానం వస్తున్నదని నేను చెప్పాను. అప్పుడు మంత్రిగారు లేరు.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— ఆ విషయాలు కూడా పరిశీలిస్తాను అని మనవి చేస్తున్నాను. అనంతపురంకు ఇన్వెస్టిగేషను డివిజను ఏదైతే శాంక్షను చేసారో దానిని గురించి శ్రీ వెంకటరామయ్యగారు ఇంతకుముందు ఒక ప్రశ్న అడిగారు. డిపార్టుమెంటు నుంచి వచ్చిన రిప్లయినిబట్టి అది దీనికోసం ప్రత్యేకంగా చేయడం జరుగలేకుండెను. అక్కడ వర్కు లేనందువల్ల ఈ డివిజనును టెంపరరీగా డైవర్టు చేసామని చెప్పడం జరిగింది. అక్కడ వర్కు లేనందువల్ల ఈ డివిజను తాత్కాలికంగా షిఫ్టు చేయడం జరిగింది. మచ్చేంద్రరావుగారుబిల్సు గురించి చెప్పారు. వాటిని కూడా ఆలోచిస్తాము.

శ్రీ జి. మల్లికార్జునరావు:— క్రిందటి సమావేశంలో ముఖ్యమంత్రిగారు
12-30 p. m. నాగార్జునసాగర్ రైటు కెనాల్‌లో 40 శాతం సీపేజి ఉంటే తప్పకుండా లైనింగు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సెషన్‌లో బాగారెడ్డిగారు 40 శాతం సీపేజి ఉందని చెప్పారు. కచ్చితంగా లైనింగు చేస్తామని అన్నారు. అంత శాతం సీపేజి రైటు కెనాల్‌లో ఉంది కనుక లైనింగు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— రైటు కెనాల్, లెఫ్టు కెనాల్ అన్ని లైనింగు చేయవలసిందే. లెఫ్టు కెనాల్‌లో సీపేజి ఎక్కువ ఉంది. సాయిల్‌ను బట్టి; అని ఎక్స్‌పర్టు చెప్పడం జరిగింది. రైటు కెనాల్‌లో కూడా చేయాలి అనుకొంటున్నాము. డిపార్టుమెంటువారికి కూడా చెప్పాను.

ఒక గౌరవ సభ్యుడు:— మానేరు డామ్‌కు 30 అడుగుల ఎత్తు డాము చేశారు. అందువల్ల కరీంనగర్ మునిసిపాలిటీకి నీరు రావడానికి ఇబ్బంది అవుతున్నది. 30 అడుగుల ఎత్తు డామువల్ల నీరు రావడం లేదు. దాని గురించి పరిశీలించి తగు చర్యలు తీసుకుంటారా ?

శ్రీ బి. రామారావు:— మానేరును నాగార్జునసాగర్ అయకట్టు క్రింద కలుపుకోవాలని అడగడం జరిగింది. అది ఇంతవరకు చేయలేదు. అది చేయాలి.

శ్రీ బి. టి. ఎల్. ఎన్. చౌదరి:— మా వెనుకబడిన ప్రాంతంలో నీటి పారుదల కార్యక్రమాలు ఏవి చేయాలన్నా ఈ పర్సంటేజీ ఆఫ్ రిటర్న్ మొదలైన నిబంధనలు అడ్డంకులు వస్తున్నాయి. మా అనంతపురం జిల్లాకు అయినా వాటిని మినహాయిస్తారా ?

శ్రీ ఎమ్. బాగారెడ్డి:—ప్రాజక్టు కొన్ని లక్షలు ఖర్చుపెట్టి కడుతున్నప్పుడు ఎన్ని నీళ్ళు వస్తాయి, కెపాసిటీ ఎంత మొదలైనవి చూడకుండా ఎలా ?

శ్రీ బి. టి. ఎల్. ఎన్ చౌదరి:—రెండు సంవత్సరాల ఏవరేజి రైన్ ఫాల్ నిబంధనకన్నా మినహాయింపు చేయండి.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— ఎక్స్పర్ట్సు సలహా తీసుకుంటాము.

శ్రీ జి. శ్రీ రాములునాయుడు:—అధ్యక్షా, ఈ చర్చలో గౌరవసభ్యులు సుమారు 30 మంది పాల్గొన్నారు. అందరి ఉపన్యాసాలలో స్పష్టంగా చెప్పిన విషయం ఏమంటే ఈ మైనర్ ఇరిగేషన్ బడ్జెటుకు నిధులు తక్కువగా ఉన్నాయని. మైనర్ ఇరిగేషన్‌కు పంచాయతీరాజ్ డిపార్టుమెంటు క్రింద......

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—పాయింట్ ఆఫ్ అర్డరు. ప్రతి శుక్రవారం రోజున 11-30 గ॥ ల నుంచి నాన్ ఆఫిషియల్ బిజినెస్ అని ఉంది. ఈ రోజున దానిని 1 గంట ఎక్స్టెండ్ చేయడానికి హౌసు వప్పుకొంది. ఇప్పుడు అయిదు నిమిషాలు ఎక్కువ అయింది. హౌసును సంప్రదించకుండా.........

Mr. Dy. Speaker.—If you want to be so technical to the word and the rule.........

(Interruption)

Mr. Dy. Speaker:—Not from 11-30 onwards. Last two hours will be given for non-official business.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— బి. టి. ఎల్. ఎన్. చౌదరిగారు చెప్పిన దానికి చర్య తీసుకొనలేము. ప్రాజక్టు సర్వే చేసి, ఎస్టిమేటు తయారు చేసినప్పుడు ఈ ప్రాజెక్టుకు ఇంత కేపాసిటీ ఉంటుంది, రైన్ ఫాల్ ఇంత ఉంటుంది, ఇంత ఎత్తు పెట్లాలి అని అంచనా వేస్తారు. ఆ ఏవరేజి రైన్ ఫాల్ తీసుకోకుండా ప్రాజక్టు కట్టుకోవాలంటే సాధ్యపడదు. పర్కులేషన్ ట్యాంక్సువరకు నేను పరిశీలింప చేస్తున్నాను. అనంతపురం జిల్లాలో పర్కులేషన్ ట్యాంక్సు చాలా అవసరం ఉన్నాయి. అనంతపురం జిల్లాలో పర్కులేషన్ ట్యాంక్సు ఎన్ని కట్టినా చాలదు. వాటర్ పైకి రావలసిన అవసరం ఎక్కువ ఉంది. కాల్వలు ఉన్న చోట్ల కొంత నీరు దొరుకుతుంది. మిగతా చోట్ల డ్రింకింగ్ వాటర్‌కు కూడా సమస్యగా ఉంది. ఎన్నో ప్రాజక్టులు కట్టినా కూడా చెరువులలో నీరు ఉండడం లేదు. కర్ణాటక రాష్ట్రం నుంచి వస్తున్న నదుల్లోని నీరు వారు వాడుకోవడంవల్ల మనకు చెరువుల్లో నీరు ఉండడం లేదు. పర్కులేషన్ టేంక్సుకు మినహాయింపు ఇవ్వడానికి అభ్యంతరం ఉండదు.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి:—పోలవరం ప్రాజక్టు పరిస్థితి ఏమిటి ?

శ్రీ వై. ఎన్. రాజశేఖరరెడ్డి:—పులివెందుల బ్రాంచి కెనాల్ స్కీముకు మాకు కోటి రూపాయలు బడ్జెటు ఇవ్వకపోతే అక్కడ ఆందోళన జరుగుతుందని

చెప్పాను. దాని గురించి ఏమీ చెప్పకపోతే ఆందోళన చేసుకోమని అర్థమా ?

12-40 p.m. శ్రీ యం. బాగారెడ్డి:— రాజశేఖర రెడ్డిగారు చెప్పిన దానికి మేము ఒప్పుకుంటున్నాము. బడ్జెటు ఇంక్రీజు చేస్తాము.

శ్రీ బి. రామారావు:— మునేరు ఆయకట్టును నాగార్జునసాగర్ ఆయకట్టులో కలుపుకుంటామని చెప్పి ప్రభుత్వం ఎస్యూరెన్సు ఇచ్చింది. దానిని ఎప్పటిలోగా కలుపుకుంటారు.

శ్రీ యం. బాగారెడ్డి:—మెంటల్లీ, ఫిజికల్లీ కొద్దిగా కష్టం ఇవన్నీ. మానేరు డామ్ గురించి వారు చెప్పారు. కరీమ్‌నగర్‌కు ప్రత్యేకంగా వాటర్ సప్లయి చేయడానికి కరీంనగర్ దగ్గర లోయర్ మానేరు ప్రాజెక్టు వస్తున్నది. మరింక ఆ ప్రాబ్లమ్ ఉండదు.

(ఇంటరప్షన్స్)

Mr. Dy. Speaker.—The Minister may kindly send them in writing. How do you expect the Minister to reply here. Mr. Rama Rao should appreciate his difficulty. He is deputising the Chief Minister.

శ్రీ జి. శ్రీరాములునాయుడు: —అధ్యక్షా, పంచాయితీరాజ్ క్రింద కానివ్వండి, మైనర్ ఇరిగేషన్ డిపార్టుమెంటు క్రింద కానివ్వండి, ఇప్పుడు 18 లక్షల హెక్టార్ల భూమి సాగు క్రింద ఉంది, మరి చెప్పాలంటే..... ....

(ఇంటరప్షన్స్)

శ్రీ యన్. యస్. యన్. రెడ్డి:— నన్ను మాట్లాడనివ్వరు. అడిగితే సమాధానం చెప్పరు...........ఇది చాలా అన్యాయంగా ఉంది. దీనికి నిరసనగా నేను వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ యన్. యస్. యన్. రెడ్డిగారు వ్యాకౌట్ చేసిరి)

శ్రీ జి. శ్రీరాములునాయుడు:— ఈ పద్దుపైన చర్చలలో 37 మంది గౌరవ సభ్యులు పాల్గొన్నారు. వారి తాలూకు అభిప్రాయాలు వ్యక్తం చేయడంలో మేజర్ ఇరిగేషన్ గురించి మాట్లాడడం మరచిపోయారేమో కాని ఈ మైనర్ ఇరిగేషన్ ప్రతి ఒక్కరు స్పష్టముగా వారి ఉపన్యాసములో ప్రస్తావించారు. ఎందుకంటే ఈ మైనర్ ఇరిగేషన్ ఇప్పుడు అసలు ఈ నీరు అనే దానికి పెద్ద నీరు కానివ్వండి, చిన్న నీరు కానివ్వండి మధ్య తరహా నీరు కానివ్వండి ఈ పృథ్వి జల వాయురాకాశ తేజోభవ, ఈ పంచ భూతాలతో సమానమైనది ఈ నీరు అనేది. మన మనుగడకు, మరి మన మనుగడకే కాకుండా మనతోపాటు సహజీవులుగా ఉన్న జంతుజాలానికి గాని అసలు మానవుడి మనుగడకే ఈ నీటి ప్రాధాన్యత చాలా ఎక్కువగా ఉంది. ముఖ్యముగా చెప్పాలంటే మేజరు ఇరిగేషన్ ప్రాజెక్టులు

ఉండకూడదు అనేది కాదు నా ఉద్దేశం. శ్రీకాకుళం, చిత్తూరు, ఆదిలాబాదు, అనంతపురం జిల్లాలు-ఈ బాగా వెనుకబడిన ప్రాంతాలలో, వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాలలో చిన్న చిన్న కుంటలు ఉండి 2, 3, 5 ఎకరాలు టాంక్ బెడ్స్ ఉంటే ఒక నాలుగైదు సార్లు నిండితే కాని పంట పండే దానికి వీలులేని ప్రాంతాలలో ఈ మైనరు ఇరిగేషన్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఉంది. తక్కిన ఇరిగేషన్ సోర్సెస్‌తో పోల్చుకుంటే ఈ మైనరు ఇరిగేషన్ సోర్సెస్ అనేవి నూక్ విండ్ కార్నర్, మారుమూల ప్రాంతాలలో బాగా వెనుకబడిన ప్రాంతాలలో అస్తృతంగా విస్తరించి ఉన్నాయి. మరి చెప్పాలంటే ఈ వేళ ఈ బడ్జెటులో పొవైడ్ చేసిన ఈ మొత్తం చాలా తక్కువ మొత్తం. ఆ విషయంలో మాత్రం గౌరవసభ్యులతో ఏకాభిప్రాయం నాది, అందులో బేభిప్రాయం ఏమీలేదు. కాని ఒక్క బడ్జెట్‌లో లేనందువల్ల మనము ఖర్చుపెట్టలేము అంటే అది వేరే విషయం. మనము గత సంవత్సరములలో అనుభవం చూస్తే బడ్జెటు లేని విషయాలలో కూడా మనము ఇన్‌కర్ అవుతున్నాము. దాని యొక్క ఆధికతర ప్రాధాన్యతను బట్టి కానివ్వండి లేకుంటే అప్పటి అవసరాలను బట్టి కానివ్వండి అది చేయవలసి ఉంటుంది. అంతేకాకుండా ఈ విషయంలో ముఖ్యమంత్రిగారికి ఒక నోట్ పంపించి ఈ విషయాన్ని మనవి చేయడం జరిగింది. వారు కూడా నేను చెప్పిన విషయానికి ఒప్పుకున్నారు. కాని మరి కేంద్ర ప్రభుత్వానికి ఎడ్రెస్ చేశాము. ఒక ఆశ ఉంది. కనీసం ఐదారు కోట్ల రూపాయలు ఈ మైనరు ఇరిగేషన్ స్కీమ్సుకు రాబట్టే దానికి అవకాశం ఉంది, లేకపోతే మాత్రం గౌరవసభ్యులకు కూడా తెలుసు, మనం గత సంవత్సరం స్పిల్ ఓవర్ కమిట్‌మెంటును అధిగమించలేము, కొత్త స్కీమ్సు చేపట్టే దానికి అవకాశం ఉండదు. ముఖ్యమంత్రిగారు కూడా ఈ విషయంలో సుముఖంగా ఉన్నారు. ఎందుకంటే మనందరికన్నా వారు బాగా వెనుకబడిన జిల్లాకు, ఏ విధమైన నీటి వసరులు లేని, ఎటువంటి ప్రాధాన్యత లేని ఒక వెనుకబడిన జిల్లాకు చెందిన వారు. ఈ మైనరు ఇరిగేషన్‌కు ఆ రంగారెడ్డి జిల్లాలో అంత ప్రాధాన్యతా ఉంది. అందుకోసం నాకు చాలా ఆశగా ఉంది. తప్పకుండా కనీసం ఐదారు కోట్ల రూపాయలు ఈ బడ్జెటుకు ఇచ్చేదానికి కేంద్ర ప్రభుత్వం నుంచి కానివ్వండి, మన ప్రభుత్వ వనరుల నుంచి కానివ్వండి చేర్చేదానికి ప్రభుత్వం తీవ్రంగా పరిశీలన చేస్తున్నది. మిత్రులు చాలా మంది చిత్తూరు జిల్లా నుంచి, తెలంగాణా ప్రాంతములోని అదిలాబాదు జిల్లా నుంచి ఇంతకు ముందు సైక్లోన్ పద్దు క్రింద చేపట్టిన బిల్లులు ఇవ్వలేదని కానివ్వండి అక్కడ ఇంకా చాలా పర్కున్స చేపట్టవలసిన అవసరం ఉందని చాలా విషయాలు ప్రస్తావించారు. ముఖ్యంగా టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యులు నారాయణస్వామిగారు అక్కడ బాహుదా నది మీద చేపర వద్ద ఒక ఆనకట్ట కట్టాలని చెప్పారు. ఆ విషయం ఇంతకు ముందే పరిశీలన చేస్తే దానిమీద ఉండే టాంక్సు తాలూకు నీటిపారుదల కాస్త దెబ్బతినే అవకాశం ఉందన్నారు, అది పరిశీలనలో ఉంది. శివరామకృష్ణారావుగారు కడప జిల్లా విషయాలు కొన్ని

ప్రస్తావించారు. రాచేరు, నందిపల్లి స్కీమ్సు గురించి చెప్పారు. అవి త్వరలో నే ఇన్ వెస్ట్ గేట్ చేసి ఫిజిబిలిటీని బట్టి వాటిని చేపట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

లచ్చన్నగారు కొన్ని ఇరిగేషన్ స్కీమ్సు విషయం ప్రస్తావించారు. గోపాలసాగరం, దామోదర సాగరం, కళింగసాగరం—ఇందులో ఈ గోపాల సాగరం ఎస్టిమేట్ తయారైంది. దామోదర సాగరం, కళింగసాగరం రెండూ కూడా యస్.ఇ, విశాఖపట్నం ఇన్ వెస్టిగేషన్ లో ఉన్నాయి. తరువాత గుండా మోలిగడ్డ విషయంలో ఇప్పటికి రు. 21 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. తదుపరి కార్యక్రమం కూడా చేపట్టడం జరుగుతుంది. గుండామోలిగడ్డ విషయంలో జియాపూరు అనకట్టకు 21 వేల రూపాయలు ఈ సంవత్సరం ఎస్టిమేట్ ప్రిపేరు చేయడం జరిగింది. టెండర్సు కూడా పిలిచారు. వర్క్సు కూడా ఈ సీజనులో చేపట్టడం జరుగుతుంది.

కొన్ని జిల్లాల్లో చూస్తే—అదిలాబాదు జిల్లాలో 5 శాతం మాత్రమే నీరు ఇవ్వగలిగాము, అనంతపురం జిల్లాలో 15 శాతం, కర్నూలు జిల్లాలో 9 శాతం నీరు మాత్రమే ఇవ్వగలిగాము. ఖచ్చితముగా ఈ ప్రాంతాలలో మైనరు ఇరిగేషన్ వర్క్సు టేకప్ చేయవలసిన అవసరం ఉంది. ఆ విషయం కూడా ప్రభుత్వ దృష్టిలో ఉందని మనవి చేస్తున్నాను.

మిత్రులు శ్యామలరావుగారు ఒక విషయం ప్రస్తావించారు. విశాఖపట్నం ఇరిగేషన్ యస్.ఇ సర్కిల్ కు, వంశధారా రెగ్యులరు డివిజన్ టాగ్ చేసే విషయం అన్నారు. ఇందులో ఒక యస్.ఇ ఇమ్మని కాని, ఒక యస్.ఇ వద్దని కాని యస్.ఇల నుంచి మాకు రిపోర్టులులేవు. కాని కొంతమంది ప్రజా ప్రతినిధులు ఆ ఇరిగేషన్ డివిజన్ ను విశాఖపట్నం సర్కిల్ నుంచి డిలిట్ చేసి వంశధార ప్రాజెక్టుకు టాగ్ చేయమనే విషయం ఉంది. ఈ విషయంలో కాస్త ఆలోచించవలసి ఉంది. ప్రభుత్వం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. కాని యస్.ఇల జోక్యం ఇందులో ఏమీ లేదని మనవి చేస్తాను.

ముఖ్యంగా ఈ లిఫ్టు ఇరిగేషన్ కార్పొరేషన్ విషయంలో కూడా సభ్యులు ఒక రెండు విషయాలు ప్రస్తావించారు. పది రూపాయలు ఇన్ వెస్టిగేషన్ ఛార్జెస్ కలక్టు చేస్తున్నారు. చేయకూడదన్నారు. అందులో 75 శాతం ఇనిస్టిట్యూషనల్ ఫైనాన్సు వస్తాయి. 25 శాతం షేర్ కేపిటల్, కాబట్టి ఆ 10 శాతం కాని కలక్టు చేయలేకపోతే ఇన్ వెస్టిగేషన్ ఛార్జెస్ ఉండవు. అందుకోసం ఆ విధంగా చేయడం జరుగుతోంది. రు. 300 వాటర్ రేటు కాస్త హెవీ వాటర్ రేటు అంటున్నారు. ప్రభుత్వం కనుక సబ్సిడైజ్ చేయగలిగితేనే కాని లేకపోతే వారు చేయడానికి ఏమీలేదు. సబ్సిడైజ్ చేసే విషయం ప్రభుత్వం ఆలోచించవలసి ఉంటుందని మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా సభ్యులు కొన్ని కట్ మోషన్సు పెట్టారు. వారికి మనవి చేసేది ఏమంటే—అసలే ఈ బడ్జెటు డెఫిసిట్ ఫైనాన్సెన్‌లు ఉన్నాయి. డబ్బు లేదంటే దానికి కట్ మోషన్సు అంటే అది సమంజసం కాదు. వారు పుట్ మోషన్సు అంటే బాగుండేది. ఇందులో కట్ అంటే అది ఏ విధంగా బాగుంటుందని మనవి చేస్తాను. మిత్రులు గోవిందరావుగారు శారదా రివర్ సిస్టం గురించి చెప్పారు. శారదా రివర్ సిస్టం అనేది క్రాస్ బండింగ్సు, మరి కేవలం గ్రెయిన్స్ ద్వారా సరఫరా అవుతోంది. దీనికి పెర్మనెంట్ ఆనకటలు కట్టవలసిన అవసరం ఉంది. ఆ విషయం తప్పకుండా ప్రభుత్వం పరిశీలన చేస్తుందని మనవి చేస్తాను.

ఇకపోతే కట్ మోషన్స్‌లో కొన్ని విషయాలు ప్రస్తావించారు. ఎర్ర 12-50 p. m. గొండ పాలెం తాలూకాలోని చావలమడుగు చెరువుకు సప్లై ఛానలు విషయం చెప్పారు. దీనికి తొమ్మిది లక్షల ఎస్టిమేట్ తయారై వుంది. త్వరలోనే వర్క్ టేకప్ చేయబడుతుంది. అట్లాగే మార్కాపురం చెరువుకు సప్లయి ఛానలు సిమెంటు లైనింగు చేయమన్నారు. ఈ మధ్యనే సైక్లోన్‌వల్ల దెబ్బతిన్న టాంక్స్ 25 లక్షల రూపాయల వర్క్ టేకప్ చేయబడింది. ఫండ్స్ ఎవలెబిలిటిని బట్టి ఈ సిమెంట్ లైనింగ్ విషయంకూడా ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవిచేస్తున్నాను ఇకపోతే అనకాపల్లి తాలూకాలో పేరంటాలపాలెం కాలువ విషయం చెప్పారు. దానిమీద ఇంతవరకు 16 వందల రూపాయలు ఖర్చుజరిగింది. ఫండ్స్ ఎవలబిటీని బట్టి తక్కిందికూడా చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగావుంటుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా మరొక విషయం ప్రస్తావించారు. పంచాయతీరాజ్ డిపార్టుమెంటుకు స్వాధీనంచేసిన చెరువును తిరిగి పి. డబ్ల్యు. డి. డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫర్ చేయాలన్నారు. ఒకసారి దానిని పూర్తిగా రెస్టోర్ చేసి పంచాయతి రాజ్ డిపార్టుమెంటుకు అప్పగించడం జరిగింది. దానిని తిరిగి ట్రాన్స్‌ఫర్ చేయాలంటే ఏదైనా టెక్నికల్‌గా అబ్జక్షన్ రావచ్చు. ఇకపోతే మిత్రులు కొల్లాపూర్ ఎం. ఎల్. ఏ. గారు మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్ విషయంలో అబ్జెక్షను చెపుతున్నారని అన్నారు. ఇదే విషయాన్ని మిత్రులు గోవర్ధనరెడ్డిగారు కూడా రెండు, మూడుసార్లు ప్రస్తావించారు. ఈ విషయంలో టెక్నికల్‌గా ఏదో హైడ్రో క్లియరెన్స్ అని అన్నారు. అది ఎగ్జామిను చేయవలసివుంటుంది. అది టెక్నికల్ మేటర్ కాబట్టి దానిని ఎగ్జామిన్ చేయవలసివుంటుందని మనవిచేస్తున్నాను. ఇకపోతే మిత్రులు వివరించిన తక్కిన విషయాలను కూడా ప్రభుత్వం పరిశీలించి కేంద్ర ప్రభుత్వంనుండి నిధులు తీసుకొనిగాని లేక మన రాష్ట్ర ప్రభుత్వం నిధులనుంచి పనులు చేపట్టడానికి, వనరులను సమకూర్చుకొనడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవిచేస్తూ ఈ కట్ మోషన్స్‌ను ఉపసంహరించుకొని బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ వి. బి. తిరుమలయ్య:—అధ్యక్షా, రంగారెడ్డి జిల్లా వికారాబాదు

తాలూకాలోని కుంచెటిపల్లి ప్రాజెక్టు సర్వే అయింది. ఎస్టిమేట్స్ ఎస్. ఇ వద్దకుపోయాయి. దానివిషయం ఏమైందన్న సంగతి మంత్రివర్యులు చెప్పలేదు మంత్రిగారికి అంతా ఆంధ్రనే జ్ఞాపకం వస్తుంది కాని తెలంగాణా జ్ఞాపకం రావడంలేదు. 8 ప్రాజెక్టులు కర్ణాటకకు పోతాయని సర్వే అయింది. అది రిజెక్టు చేసారని అన్నారు. ఏది నిజమో, ఏది అబద్ధమో మంత్రిగారు ఒక్క విషయంకూడా చెప్పలేదు.

శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి:—అధ్యక్షా, విజయనగరం జిల్లాలోని గజపతి నగరం తాలూకాలో నాకు జ్ఞాపకం వున్నంతవరకు ఆంధ్రి రిజర్వాయర్‌కు స్వర్గీయ సంజీవయ్యగారు శంఖుస్థాపనచేసారు. వారు చనిపోయిన తరువాత మళ్ళీ కృష్ణమూర్తి నాయుడు గారు కూడా శంఖుస్థాపన చేసారు. దాని విషయం సెంట్రల్ వాటర్ బోర్డు కమీషనుకు 1979వ సంవత్సరంలో పంపించారు. 5,400 ఎకరాలు దాని క్రింద సాగు చేయడానికి అవకాశం ఉంది. విజయనగరానికి వాటర్ సప్లయి అవుతుంది కాని దాని విషయం బడ్జెట్‌లో ప్రస్తావించలేరు. దానిని ఏం చేస్తారో మంత్రిగారు సెలవిస్తారా? ఆ విషయం మంత్రిగారికి కూడా తెలుసు.

శ్రీ కె. నర్సింహారెడ్డి:—అధ్యక్షా, మల్కాపూర్ చిక్కడి చెరువు గురించి ఎస్టిమేటు తయారై వుంది. అది కృష్ణా బేసిన్ అని అపారు. అ విధంగా చిన్న చిన్న వాటిని ఆపకూడదు. ఎందుకంటే అక్కడ గడ్డ భూములు వున్నాయి. వాటికి చిన్న ప్రాజెక్టులు ఉండాలి. కాబట్టి మల్కాపురం విషయం ఏమైనా చెపుతారా?

శ్రీ కె. పాపయ్య:—అధ్యక్షా, నల్లగొండ జిల్లాలోని రామన్నపేట తాలూకాలో మూసా పల్లి టాంకు బ్రీచ్ అయింది. దానిని రిపేరుచేయ వలసిందిగా రెండు సంవత్సరాలనుంచి మంత్రిగారిని అడుగుతున్నాను. కనీసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో అయినా దానిని ఇంక్లూడ్ చేయడానికి ప్రయత్నించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. బి. సిద్ధయ్య:—అధ్యక్షా, పర్క్యులేషన్ టాంక్సు జిల్లాకు ఒకటి చొప్పున మొత్తం 21 చెరువులు మంజూరు చేయబడ్డాయి. మరొక విషయం ఏమిటంటే చిన్న నీటి వసరుల విషయంలో నిధుల వంపిణికి జిల్లాలకు ఎస్టిమేట్సు తయారుచేస్తున్నారు. ఏ జిల్లాలలోనైతే మేజర్ ఇరిగేషన్, మీడియమ్ ఇరిగేషన్ సౌకర్యాలు లేకుండా వున్నాయో అటువంటి మెట్ట ప్రాంతాలలో ఈ ఊట చెరువులకోసం, మైనర్ ఇరిగేషన్ వనరులకోసం ఎక్కువగా నిధులను కేటాయించడానికి పూనుకొంటారా? ఇకపోతే కొత్త చెరువులు వేసుకోనడానికి ఇన్వెస్టిగేషన్ చేయడానికి స్పెషల్ డివిజన్సు పెడుతున్నారు. ఇప్పుడు పుత్తూరుకు ఒకటి, నగరికి ఒకటి ఇచ్చారు. ఇంతవరకు వాటికి కావలసిన జీపులు మొదలైనవి సమకూర్చలేదు. కాబట్టి జీపులు మొదలైన సౌకర్యాలు త్వరలో సమకూరుస్తారా?

శ్రీ బి. సమ్మయ్య:—అధ్యక్షా, వరంగల్ జిల్లా, పరకాల తాలూకా చిట్యాల బ్లాకులో దాదాపు 25 సంవత్సరాలనుండి రిపేర్ లేకుండా వున్న చెరువులు ఉన్నాయి. వాటిని గురించి ప్రభుత్వ దృష్టికికూడా తీసుకురావడం జరిగింది. సర్వేకూడా చేయడం జరిగింది. కాని లోటు బడ్జెటువల్ల వాటిని తీసుకోవడంలేదని చెపుతున్నారు. కాబట్టి మంత్రిగారు దానిని పరిశీలించి ఇప్పటికైనా ఆ చెరువుల మరమ్మత్తు చేయడానికి ఆర్డర్స్ ఇస్తారా? ఇకపోతే జూకల్ మాటు అని, కొత్తపల్లి ఎస్. ఎమ్. మాటు అని రెండు మాటలు వున్నాయి. దాదాపు ఐదు, పది లక్షలతో అవి అవుతాయి. కాని 10 సంవత్సరాలనుండి పెండింగులో వున్నాయి. కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా దయచేసి వాటిని తీసుకొంటుందా?

శ్రీ పి. గోవర్థన్ రెడ్డి (ముంగొండ) :—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు హైడ్రాలజికల్ క్లియరెన్సు విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు. ఇప్పుడు క్లియర్‌గా వాళ్ళు పాలసీ డిసిషన్ తీసుకోవాలి. మైనర్ ఇరిగేషను ప్రాజెక్టుస్ స్టాప్ కాకుండా వుండేందుకు కావలిస్తే నాగార్జునసాగర్, కృష్ణాడెల్టా మొదలైన వాటిదగ్గర ఎడిషనల్‌గా ఇంకా ఆయకట్టు పెంచకుంటా ఆ పనులను ఆపివేసినాసరే మైనర్ ఇరిగేషను టాంక్సు తీసుకోవాలని నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఇకపోతే మేజర్ ఇరిగేషనులో కావలసివుంటే ఎకరానికి ఐదు రూపాయలు పెంచైనాసరే లిఫ్టు ఇరిగేషనుకు సబ్సిడి ఇచ్చి లిఫ్టు ఇరిగేషను క్రింద వున్న రైతులపై ఎక్కువ భారం పడకుండా చూడాలి. ఇకపోతే ఇరిగేషను డిపార్టుమెంటులో సర్వే ఛార్జెస్ అని ఇస్తున్నారు. అదేవిధంగా సర్వే గురించి సపరేటుగా కొంత గ్రాంటు మన ట్రైబల్ కార్పొరేషనుకు ఇస్తే బాగుంటుందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ జయరాములు :—అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి తాలూకా కానాయపల్లె వాగులో పికెటియల్ కట్టేందుకు రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వానికి మనివిచేస్తున్నాను. అది సర్వే అయిందికాని ఎప్పుడు తీసుకొంటారో తెలియదు. ఈ సంవత్సరందానిని తీసుకొని పని ఆరంభిస్తారా? అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ సి. హెచ్. శ్యామల్‌రావు:—అధ్యక్షా. ముద్‌వలస రిజర్వాయరు వాటరును చీపురుపల్లికి తరలించడానికి ఒంటిగడ్డకు ఒక లింకు చానల్ ఏర్పాటు చేయాలని వారు మంత్రిపదవిని స్వీకరించిన సందర్భంలో చెప్పారు. ఆ ఒంటిగడ్డ లింకు చానల్ పరిశీలన ఎంతవరకు వచ్చింది? ఇక రెండవ విషయం ఏమిటంటే ఈ మైనర్ ఇరిగేషన్ టాంక్సు విషయంలో చాలామటుకు ఇంతకుముందే మనం హరిజనులకు, గిరిజనులకు, ఇతర బలహీనవర్గాలవారికి లీజ్ పట్టాలు ఇచ్చాం. ఇప్పుడు వాటిని వెకేట్ చేయమని కలెక్టరుగారు ఇబ్బంది పెడుతున్నారు. పట్టాలు ఇచ్చి వారిని తొలగిపోమ్మనడం చాలా అన్యాయం. వాళ్ళు ఎలా

తొలగిపోతారు? వాళ్ళు సాగుచేసుకొంటున్నారు. ఇకపోతే వంశధార సర్కిల్‌ని ఎటాచ్ చేసే విషయంలో చాలామంది శాసనసభ్యులు చెప్పారు. పరిశీలిస్తామన్నారు. పరిశీలించడంఏమిటి? తప్పనిసరిగా చేస్తామని ఒక ఎస్యూరెన్సు ఇవ్వవచ్చుకదా?

శ్రీ సి. జంగారెడ్డి:—అధ్యక్షా, లాండ్స్ రైతులవి, టాంక్సు ప్రైవేటు వ్యక్తులవి. వాళ్ళు ఇష్టంవచ్చినపుడు నీళ్ళు ఇస్తున్నారు. ఇష్టంలేనప్పుడు ఇవ్వడంలేదు. కాబట్టి వాటిని తీసుకొనడానికి ప్రభుత్వం ముందు ప్రతిపాదనవుందా?

శ్రీ జి. శ్రీ రాములునాయుడు :—అధ్యక్షా, మిత్రులు రంగారెడ్డి జిల్లాలోని కుంచెటిపల్లి ప్రాజెక్టు విషయంచెప్పారు. నేను నా ఉపన్యాసంలో అన్ని జిల్లాల విషయం ప్రస్తావించాను. తెలంగాణాను ప్రస్తావించకపోవడంగాని, ఆంధ్రను ప్రస్తావించడం అని కాదు. నేను అదిలాబాదు, రంగారెడ్డి మొదలైన జిల్లాల గురించి ప్రస్తావించాను. బహుశా వారు నా ప్రసంగాన్ని సరిగా వారు అర్థం చేసుకోలేదేమో. తప్పకుండా వారు చెప్పిన కుంచెటిపల్లి ప్రాజెక్టు విషయం ఇన్వెస్టిగేట్ చేయిస్తాను; ఆ ప్రాజెక్టును త్వరలోనే సాంక్షన్ చేయడానికి ప్రయత్నంచేస్తాననికూడా మనవి చేస్తున్నాను. ఇకపోతే మిత్రులు పాపయ్యగారు రామన్నపేట తాలూకాలోని మూసానపల్లి టాంక్ విషయం చెప్పారు. దాని విషయంలో ఇంతకుముందే నాకు రిప్రజెంటేషన్ ఇచ్చారు. అది ఇన్వెస్టిగేషను చేయడానికి పంపించాను. సిద్ధయ్యగారు పర్క్యులేషను ట్యాంక్సు విషయాలు చెప్పారు. ఈ పర్క్యులేషను టాంక్సు ఇప్పటికే జిల్లాకు ఒకటి చొప్పున ప్రొవైడ్‌చేసే దానిని ఒక పైలెటుస్కీముక్రింద టేకప్ చేయడం జరిగింది. ఎక్కడైతే వెల్ ఇరిగేషను వుందో అక్కడ ఈ వెల్ ఇరిగేషనులో పర్క్యులేషను టాంక్సువల్ల మంచి ఫలితాలు వస్తాయని ఒక ఆలోచనవుంది. కాబట్టి తప్పకుండా వర్షపాతం తక్కువగావున్న ప్రాంతాలలో, వెల్ ఇరిగేషను ఎక్కువగావున్న ప్రాంతాలలో పర్క్యులేషను చేపట్టడానికి ప్రభుత్వం పరిశీలిస్తుందని మనవి చేస్తు న్నాను. రామన్నపేట తాలూకాలో చుక్కటి చెరువు అన్నారు. అది కూడ టేకప్

1-00 p. m. చేసేదానికి ప్రయత్నం చేస్తామని చెప్పాను. సమ్మయ్యగారు వరంగల్ జిల్లాలో చిట్యాల బ్లాక్‌లో జాకల్ మాట విషయం మరొక మాట విషయం చెప్పారు. ఈ మాట విషయం కూడ తప్పకుండా శాంక్షన్ చేసే దానికి ప్రయత్నం చేస్తాము. These are all subject to the availability of funds మనం ఎస్టిమేట్ వేసి, ఇన్‌వెస్టిగేట్ చేయడం పెద్ద బాధ లేదు. వర్క్ టేకప్ చేసి పూర్తి చేయాలంటే డబ్బు కావాలి. స్పిల్ ఓవర్ కమిట్‌మెంట్స్ మీట్ అయ్యేదానికే ఈ సంవత్సరం ఉండే ప్రొవిజన్ చాలదు. రాయలసీమలో 450 స్కీమ్స్ ఉన్నాయి. ఒకటి రెండు నెలలలో ఇన్‌వెస్టిగేషన్ అయిపోయే పరిస్థితిలో ఉన్నాయి. అవన్నీ టేకప్ చేయాలంటే 150 కోట్ల రూపాయలు కావాలి. శాంక్షన్ చేయడానికి బాధ లేదు. అవి టేకప్ చేసి పని పూర్తి చేయాలంటే రు. 150 కోట్లు అవుతుంది.

అవన్నీ పరిశీలన చేసే దానికి ప్రభుత్వానికి ఏ విధమైన అనాసక్తి లేదు. ఆసక్తితో ఉన్నాము. ఉన్న చిక్కల్లా ఫండ్స్. మిత్రులు శ్యామలరావుగారు చెప్పారు. వంశధార సర్కిల్ కోసం రెగ్యులర్ డివిజన్, కన్‌స్ట్రక్షన్ డివిజన్ టాగ్ చేయడం ఎంతవరకు అభిలషణీయమో పరిశీలించవలసి వున్నది. తప్పకుండా పరిశీలన చేస్తాము. జయరాములుగారు చెప్పినది వనపర్తి తాలూకాలో వున్నది. ఇన్‌వెస్టిగేషన్ కాకపోతే ఇన్‌వెస్టిగేషన్ చేయిస్తాము. ఇన్‌వెస్టిగేషన్ అయితే శాంక్షన్ చేయిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. సీతారామయ్య :— మైనర్ ఇరిగేషన్ నీరు పేరు వేరని కలర్స్ రికగ్నైజ్ చేయలేరు గదా ? వాటికి ఏమైనా నారమ్స్ ఉన్నాయా ? ఆంధ్రప్రాంతంలో వేరే నారమ్స్, తెలంగాణ ప్రాంతంలో వేరే నారమ్స్ అయితే ఒకటే నారమ్స్ ఎందుకు చేయకూడదు ?

శ్రీ జి. శ్రీరాములునాయుడు :— 200 ఎకరాల పైన అయితే ఆంధ్ర ఏరియాలో రెగ్యులర్ పి. డబ్ల్యుడి. క్రింద ఉండాలి. తెలంగాణలో 100 ఎకరాల వరకు పంచాయితి రాజ్ వ్యవస్థ క్రింద. 100 ఎకరాలు దాటినవి రెగ్యులర్ పి. డబ్ల్యుడి క్రింద ఉండాలని వున్నది. ఇవన్నీ యూనివర్సల్‌గా చేస్తూ ఒక జి. ఒ. ఇస్యూ చేశారు కాని కొన్ని రిప్రజంటేషన్స్ వచ్చిన దృష్ట్యా అది వేస్ట్ చేసినారు. ఇవన్నీ యూనివర్సల్‌గా చేయాలనే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి—ప్రైవేట్ టాంక్స్ ఉన్నాయి. వాటిని ఎక్వయిర్ చేయడానికి ప్రభుత్వం ఏమి చేస్తున్నది ?

శ్రీ జి. శ్రీరాములు నాయుడు :— గౌరవసభ్యులు వారి రిప్రజంటేషన్ వ్రాత పూర్వకంగా ఇస్తే తప్పకుండా పరిశీలన చేయిస్తాను.

శ్రీ ఎన్. ఎస్, ఎన్. రెడ్డి :— ఆంధ్ర రిజర్వాయర్ ఇన్‌వెస్టిగేట్ చేయిస్తాము అన్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్‌కు వెళ్లి వచ్చినది. వెంటనే వేగం కంప్లీట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. పాపయ్య :—రామన్నపేట ఇన్‌వెస్టగేషన్ అని చెప్పి ఆ ప్రశ్న మంత్రిగారు దాట వేశారు. గండి మరమత్తు చేయవలసివుంది. ఆ ఫైల్ వారి దగ్గర సిద్ధంగా వున్నది. శాంక్షన్ చేస్తామని వారు వాగ్దానం చేయాలి.

Mr. Deputy Speaker :— 'Subject to availability of funds' he has already promised.

Now, I put the cut motions to vote. The Question is :

To reduce the allotment of Rs. 16,05,03,000 for Minor Irrigation by Rs. 100/.

ప్రకాశం జిల్లా మార్కాపురం తాలూకాలోని వెంకటరెడ్డి చెరువును జిల్లా పరిషత్తు పరిధినుండి తప్పించి పి.డబ్ల్యు.డి చెరువుగా మార్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 16,05,03,000 for Minor Irrigation by Rs. 100/.

ప్రకాశం జిల్లా మార్కాపురం తాలూకాలోని బొమ్మలాపురం ఘంట వాని పల్లె చెరువులకు శాంక్షను మంజూరుచేసి వెంటనే పనులను ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 16,05,03,000 for Minor Irrigation by Rs. 100/.

ప్రకాశం జిల్లా ఎర్రగొండ పాలెం తాలూకాలోని చాపలమడుగు చెరువువె సప్లైలో చానలు పని వెంటనే ప్రారంభించక వాయిదా స్తునిరసనగాందుకువేకు

The cut motions were negatived.

Mr. Deputy Speaker:—The question is :

To reduce the allotment of Rs. 89,37,43,000 for Multipurpose River projects by Rs. 100/.

కృష్ణా జలాలను మిట్టకందాల డీప్ కట్ ద్వారా మళ్లించి, శ్రీశైలం ఎడమ కాల్వద్వారా కొర్తికనులను ద్వారా కంభంచెరువుకు, సప్లయి చేసి, నాగార్జున సాగర్ ద్వారా పారుదలగాని భూములకు పొదలి, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, పోరుమామిళ్ల బద్వేలిలలో నీరు సప్లయి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 89,37,43,000 for Multipurpose River Projects by Rs. 100/.

రాయలసీమకు కృష్ణానది జలాలను మిట్టకందాల డీప్-కట్ ద్వారా మళ్లించి, శ్రీశైలంకుడి కాల్వ, శ్రీశైలం ఎడమకాల్వల ద్వారా నీటిని వ్యవసాయమునకు, మంచినీటికి సరఫరా చేయుటలో జరుగుచున్న జాప్యమునకు నిరసనగా

The cut motions were negatived.

Mr. Deputy Speaker:—The question is:

To reduce the allotment of Rs. 195,36,07000 for Irrigation by Rs. 100/.

ప్రకాశం జిల్లా మార్కాపురం చెరువుకు సప్లయి చానలు సిమెంటు లైనింగ్ చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 195,36,07,000 for Irrigation by Rs. 100

For not taking the repair work of Perantalepalem Channel, Anakapalli Taluk, Visakhapatnam District particularly at the tail-end position during the last 10 years.

To reduce the allotment of Rs. 195,36,07,000 for Irrigation by Rs. 100.

For not taking up repairs of the head -sluice Kunchala cheruvu situated in the village of Pishinkada Ankapalli Taluk, Vishakapatnam District so far.

To reduce the allotment of Rs. 195,36,07,000 for Irrigation by Rs. 100.

For failure to sanction the Rangabolugedda minor Irrigation scheme in Visakhapatnam district even after spending 3-4 lakhs on the scheme and despite the fact that the scheme is essential for flood relief.

For not taking lift Irrigation schemes such as usulcur, vyyandana munugodu etc. for irrigating tailend lands of Nagarjuna Sagar of Settenapalli Taluk.

To reduce the allotmennt of Rs. 195,36,07000, for Irrigation by Rs. 100.

For not proper maintenance and repairs of Guilapalli Arumbaka gangaichervu Rajole Nedimipalli Kollipuram channels in Repalle Taluk of Krishna Western delta.

To reduce the allotment of Rs. 195,36,07,000 for Irrigation by Rs. 100.

లోయర్ మానేరు డాం నుండి లిఫ్టుద్వారా గ్రామాలకు వ్యవసాయ నీటి సరఫరా పథకము రూపొందించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 195, 36, 07' 000 for Irrigation by Rs. 100.

శింగరయ్య ప్రాజెక్టు నిర్మాణము చేపట్టనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 195, 36, 07, 000 for Irrigation by Rs. 100.

రామంచలో లిఫ్టు ఇరిగేషన్ పథకము ప్రారంభించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 195, 36 07, 000, for Irrigation by Rs. 100.

For not providing a permanent bridge across upputeru straight cut in Chinagollapalem village in Bandar Taluk Krishna District.

The cut motions were negateoved.

Mr. Deputy Speaker : The question is:

To reduce the allotment of Rs. 108, 47,35,000 for powei Development by. Rs.100

For failure to extend electrification to some of the hamlets Anakapall Taluk, Visakhapatnam District througe the Rural Electrical Corporation Anakapall.

To reduce the allotment of Rs. 108,47,35,000 for Power Develo- ment by Rs.100

For not taking for electrification of 2 Villages from each M.L.A in 1979-80

To reduce the allotment of Rs.108,47,35,000 for Power Develop- ment by Rs.100

రైతులకు సరిగా సరఫరాచేయనందున కరంటు బిల్లులను మాఫీ చేయ లేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.103,47,35,0 00 for Power Develop- ment by Rs.100,

స్పెషల్ స్కీము రూరల్ ఎలక్ట్రిఫై మంజూరి అయిన అన్నిగ్రామాలలో పని ప్రారంభించ నందుకు నిరసనగా

The cut motions were negatived.

Mr. Deputy Speaker:— The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 89,37,43,000 under Damand No XLIV—Multipurpose Reiver Projects.

"That the Government be granted a sum not exceeding Rs. 195'36,07,000 under Demand No. XLV- Irrigation."

That the Government be granted a sum not exceeding Rs. 108,47,35,000 under Demand No. XLVI- Power Development.

and

That the Government be granted a sum not exceeding Rs. 16,05,03,000 under Demand No.XXXV. m inor Irrigation.

The Motions were adopted and Demands granted.

## NON—OFFICIAL BUSINESS:

## NON-OFFICIAL BILLS

### The Andhra Pradesh Assembly Secretariat (Independence from the Executive) Bill, 1980.

Sri P. Janardhan Reddy: Sir,:—I beg to move:

That leave be granted to introduce the Andhra Pradesh Assembly Secretariat (In dependence from the Executive) Bill, 1980.

Mr. Deputy Speaker:—Motion moved.

The question is:

The leave be granted to introduce the Andhra Pradesh Assembly Secretariat (Independence from the Executive) Bills, 1980.

The Motion was adopted and the Bill was introduced.

### THE ANDHRA PRADESH LEGISLATURE PROCEEDINGS (PROTECTION OF PUBLICATION) BILL, 1979 (L.A.Bill No. 29/1979)

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—అధ్యక్షా, భాట్టం శ్రీరామమూర్తిగారు ఒక మంచి బిల్లు ప్రవేశ పెట్టినారు. అసెంబ్లి సభ్యులు ఏది మాట్లాడినా సభలో వారిపైన యిమ్యూనిటి ఈ నాడు ఉన్నది. ఇక్కడ జరిగిన ప్రొసీడింగ్స్ రిపోర్టు చేసే ప్రెస్ మెన్‌కు, ఆ న్యూస్ పేపర్స్‌కు యిమ్యూనిటి లేకుండా ఉండడం. సమంజసమైన విషయం కాదు. ఈ విషయాన్ని 1950 లో ఇందిరాగాంధిగారి భర్త ఫిరోజ్ గాంధీగారు గుర్తించి ఈ ప్రొసీడింగ్స్‌ను పరిరక్షించే పద్ధతిలో ఒక లెజిస్లేషన్ తెచ్చేందుకు ఆయన ఆ నాడు కారణభూతుడైనాడు. ఈ లెజిస్లేషన్ ఎమర్జెన్సీ అంధకార సమయంలో ఇందిరాగాంధి ప్రభుత్వంలోనే తీసివేయబడింది. ఆ తరువాత జనతా ప్రభుత్వంవచ్చిన తరువాత యిది న్యాయంగా లేదని చట్టాన్ని పునరుద్ధరించడం కాకుండా కాన్‌స్టిట్యూషన్‌లోనే ప్రొవిజన్ పెట్టబడింది. కాన్‌స్టిట్యూషన్ ఆర్టికల్ 361 ఎ "Protection of Publication of Proceeding of Parliament and State Legislatures:

"No person shall be liable to any proceedings civil or Criminal in any court in respect of the publication in a newspaper of a substantially true report of any proceedings of either Houses of Parliament or the Legislative Assembly or as the case may be, either Houses of the Legislature of a State, unless the publication is proved to have been made it" జనతా ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం పట్ల ఉండే ప్రగాఢ విశ్వాసం చేత చట్ట రూపంలో ఉంటే ఏ ప్రభుత్వం వచ్చినా తీసివేయవచ్చు కాబట్టి ఈ బిల్లు యొక్క ఆవశ్యకత లేదు. భాట్టం శ్రీరామమూర్తిగారు యింత వాంఛనీయ బిల్లు తెచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ వారితరఫున నేను ఈ బిల్లును ఉపసంహరిస్తున్నాను.

Sir, I beg to move:

"That leave be granted to withdraw the Andhra Pradesh Legislature Proceedings (Protection of Publication)Bill,1979.'

Mr. Deputy Speaker: —Motion moved.

The quetion is:

"That leave be granted to withdraw the Andhra Pradesh Legislature Proceedings (Protection of Publication)Bill, 1979'.'

The Motion was adopted and the Bill was withdrawn.

## NON-OFFICIAL RESOLUTION:

re: Issuonce of "Comprehensive Family Register".

Sri R. Chenga Reddy:—Sir I beg to move "That this House recommends to the Government to issue "Comprehensive Family Register" for each family containing details regarding 'Nativity' in the 1st part, family particulars in the 2nd part, property owned in the 3rd part, joint property particulars in the 4th part, particulars of house property and tax in the 5th part, other properties in any place, shares salaries, etc., in the 6th part and also with necessary columns therein for entering sales, purchases, mortgages, agreements to sell, and all kinds of alienations and transfers of any kind in parts 2 to 6 and establish a rural bank and service Cooperative Societies for each Village with 2,000 to 5,000 population and grant all kinds of loans and supply manures etc., and render aid to weaker sections and Harijans through one channel on the basis of the Comprehensive Family Register."

Mr. Deputy Speaker:—Motion moved.

.10 p.m. శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి) :—అధ్యక్షా. ఈ తీర్మానం చాలా సమగ్రమైనది, సంపూర్ణమైనది, కుటుంబ రిజిష్టరు ఇస్యూ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని యీ తీర్మానముద్వారా కోరడం జరుగుతున్నది. ఈ తీర్మానములో చేర్చబడిన వివరణలు కూడా ప్రతి కుటుంబానికి చాలా ఉపయోగపడే విధంగా వున్నాయి. గతంలో యీ ప్రభుత్వం యీ ఫామిలీ పాస్ బుక్స్-రైతు పాస్ బుక్స్- ప్రవేశపెట్టినది. అవి రైతులకు సంబంధించి, ఫామిలీకి సంబంధించి, వారి అవసరాలకు సంబంధించి ఏమీ నమోదు చెయ్యకపోవడంవల్ల సమగ్రమైన కుటుంబ రిజిష్టరు—అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా-ఫామిలీ మెంబర్సు అందరికీ, వారు తీసుకునే అప్పులు కానివ్వండి, లేదా వారి అవసరాలను గుర్తించి, ప్రతిదీ వారి కుటుంబ రిజిష్టరులో నమోదు చేసుకోడానికి అవకాశం వుంది. ఇంతకుముందు చేసిన పాస్ బుక్సులో-రైతు పాస్ బుక్సులో-దానిలో ఇవేమీ నమోదు చెయ్యడం జరగలేదు. ఇది సమగ్రంగా, ప్రతి కుటుంబానికి వుపయోగపడే విధంగా ఉంటుంది. ఈ కాంప్రెహెన్సివ్ రిజిస్టరు వలన బ్యాంకున్నుంచిగాని, ఇతరత్రాగాని లోన్సు పొందాలంటే యిది చాలా ఉపయోగపడుతుంది. రెండు మూడు గ్రామాలకు

కలిపి ఒక బ్యాంకునుగనక యిచ్చినట్లయితే, ప్రతి ఫామిలీ ఆ బ్యాంకునుంచి ఋణ సదుపాయాన్ని ఉపయోగించుకోడానికి వీలవుతుంది. చాలా ఉచితమైన ఉద్దేశంతో దీనిని ప్రవేశపెట్టడం జరుగుతున్నది. తరువాత, గ్రామోద్యోగుల అవసరం లేకుండా, వారు ఋణసదుపాయం పొందడానికి, మార్టుగేజ్ చేసుకోవడానికి యీ రిజిష్టర్సు వుపయోగపడతాయి. ఇది బలహీనవర్గాలవారికి, హరిజనులకు, గిరిజనులకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయనే ఉద్దేశంతో దీనిని ప్రవేశపెట్టడం జరుగుతున్నది. ఈ తీర్మానాన్ని అంతా ఆమోదిస్తారని ఆశిస్తూ, ప్రభుత్వానికి సిఫార్సు చేయమని కోరుతున్నాను.

శ్రీ కె. బి. సిద్ధయ్య :— అధ్యక్షా, మిత్రులు శ్రీ ఆర్. చెంగారెడ్డి, బి. రామకృష్ణంరాజు గారలు ప్రవేశపెట్టిన యీ అనధికార తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ఈనాడు ప్రతి కుటుంబానికి ఒక సమగ్రమైన రిజిస్టరు ఇవ్వాలని యీ అనధికార తీర్మానంద్వారా ప్రభుత్వాన్ని కోరడం జరుగుతున్నది. ఇదివరకు ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకమని ఒక పుస్తకం ఇవ్వాలని నిర్ణయించింది. కొద్ది మందికి ఇచ్చింది. కాని అందులో ఏమీ వివరాలు లేవు. అంతా ఖాళీగా వుండే పుస్తకాలు ఇచ్చారు. ఆ విధంగా అది విఫలమైనందున, మరల పాస్ పుస్తకాలు ఇవ్వాలని యీ ప్రభుత్వం వచ్చిన తరువాత, మన ముఖ్యమంత్రిగారు ముందుగా యీ శాసనసభలో ఒక ప్రకటన చేశారు. ఆ విధంగానే, మన రెవిన్యూశాఖ మంత్రిగారు రైతులకు పాస్ పుస్తకాలు అని ఒక పాస్ పుస్తకాన్ని విడుదల చేయడం జరిగింది. ఆ పుస్తకాన్ని విస్తృతపరచడం కొరకు, ఆ పాస్ పుస్తకం కుటుంబంలోని అందరికి వుపయోగపడేటట్లుగా, ప్రతి కుటుంబానికి అటువంటి పుస్తకం లభించేటట్లుగా, యీ తీర్మానంలో అనేక సూచనలు చేయడం జరిగింది. ఇంతకుముందు వున్న దాని ప్రకారం, పట్టా దారుకుపాస్ పుస్తకం అన్నప్పుడు, కుటుంబంలో చాలామంది పట్టాదార్లువుండవచ్చు కాబట్టి ఒక్కొక్కరికి ఒక పాస్ పుస్తకం అనే విధంగా వుంది. ఆవిధంగా కాకుండా, ఒక కుటుంబంలో వుండే అందరికి కలిపి ఒకే పుస్తకాన్ని ఇవ్వాలని ఇందులో కోరడం జరుగుతున్నది. రైతు పాస్ పుస్తకం అన్నది పట్టా వున్నవారికి; ఆస్థి వున్నవారికి మాత్రమే అది వర్తిస్తుంది, కాని, ఈ తీర్మానంలో కోరేదేమంటే—భూములు వున్నా, లేక పోయినా, వారు ఉద్యోగులు కానివ్వండి, మరొకరు కానివ్వండి, కంపెనీలలో వాటాలు వుండేవారు కానివ్వండి, మరొకరు కానివ్వండి, యీ రాష్ట్రంలోవుండే ప్రతి కుటుంబానికి ఒక పాస్ పుస్తకం, అన్ని వివరాలు సమగ్రంగా తెలిపేది ఇస్తూ చేయమని కోరడం జరుగుతున్నది. రైతు పాస్ పుస్తకం మామూలు కాగితాలపై ముద్రించి ఇచ్చారు. ఆ విధంగా కాకుండా, ప్రభుత్వం కాగితంపైన ప్రభుత్వం ముద్ర రాజముద్ర కలిగిన పుస్తకాలు ఇవ్వడం చాలా అవసరం. తీర్మానంలో పుస్తకంలో వుండవలసిన ఆరు భాగాలను పేర్కొన్నారు. మొదట నివాసం. ఆతని జిల్లా, తాలూకా మొదలయిన వివరాలు. పుస్తకం తెరవగానే అతను ఏప్రాంతంవాసియో తెలుస్తుంది. రెండవది కుటుంబ వివరాలు, కుటుంబ యజమాని, సంతానం ఎంతమంది, ఆ కుటుంబ చరిత్ర, భూమి వుంటే ఎవరెవరికి

ఎంతెంత హక్కు వుంది, ఆ వివరాలన్నీ ఉన్నప్పుడు లోన్ కావాలంటే మంజూరు కావడం సులభమవుతుంది. లేకపోతే ఆ వివరాలు కొరకు వి.యం. దగ్గరకు, కరణం దగ్గరకు పోవలసి వస్తూ ఉంటుంది. సర్టిఫికేట్స్ కోసం. మూడవ విభాగంలో ఆస్థి వివరాలు, ఉమ్మడి ఆస్థి వివరాలు, సర్వే నెంబర్లు, విస్తీర్ణం, సబ్ డివిజన్‌కు మదింపు చాలా అవసరం, ఒకరికి పదెకరాలుండవచ్చు పెద్ద విలువైన భూమి కాకపోవచ్చు, ఒకరికి ఒక చోట ఒక ఎకరంవుండవచ్చు, అది విలువైనది కావచ్చు. అందువలన దాని మదింపు కూడ అందులోవుండడం అవసరం. అంతేగాక వీటితోబాటు యీ రిజిష్టరులో ఎఫ్.ఎం.బి ప్లాన్ కూడ ఉండడం అవసరం. ఈ వివరాలన్నీ ఒకేచోట, ఒకే పుస్తకంలో యిస్తే వారికిచాలా ఉపయోగకరంగా ఉంటుంది. లోన్స్‌కు ఇతరత్రా వుపయోగపడుతుంది. మూడునుంచి ఆరు భాగాలు అమ్మకాలు కొనుగోళ్లు, తనఖాలు యీ వివరాలన్నీ యీ పాస్‌బుక్‌లో నమోదుచేయ్యాలని కోరడం జరుగుతున్నది. ఈ తీర్మానం తీసుకురావడం

1-20 p. m. చాలా సంతోషదాయకం. ఎగ్రిమెంటు టు సెల్ కాని తనఖాలు కాని రుణాలు కాని మొత్తం ఈపుస్తకంలో సమగ్రంగా ఉండేట్లు తీసుకురావలసిన అవసరంఉంది. ప్రస్తుతంలోన్సు రకరకాల ఏజన్సీల ద్వారా లభ్యం అవుతున్నాయి. తాలూకా స్థాయిలో సమితి స్థాయిలో భూమి అభివృద్ధి బ్యాంకుల ద్వారా రకరకాలుగా లోన్సు అనేక ఏజన్సీల నుండి ఇవ్వడం జరుగుతున్నది. సంపాదించుకోగలిగిన వారు అనేక చోట్లనుండి సంపాదించుకోగలుగుతున్నారు. లేనివారు ఎక్కడా దొరక్కుండా ఉన్నారు. ఈ పద్ధతి కాకుండా రెండు వేలు-ఐదు వేలు మధ్య జనాభా గలిగిన గ్రామానికి ఒక గ్రామీణ బాంకును పెట్టి ఇన్ని రకాలైన ఛానెల్సును రద్దుచేసి ఆ ఒక్క ఛానెలు ద్వారా అప్పులు ఇప్పిస్తే ఎన్నో విధాలుగా, మేలుగా ఉంటుంది. ఈ కుటుంబానికి ఇంత ఆస్థి ఉంది, ఇంత అప్పు ఇస్తున్నాం అని క్లియర్‌గా తెలుస్తుంది. పాస్ బుక్కు ద్వారా లోన్సు మంజూరు చేసే పద్ధతి పెడితే సులభంగా ఉంటుంది, కావలసినవారికందరికి దొరుకుతుంది. ఎరువులు కావాలంటే సమితి ఆఫీసుకు పోవడం, మరొకటి కావాలంటే మరొక చోటికి పోవడం అనే పద్ధతి కాకుండా, రైతులు అనేక పర్యాయాలు అనేక చోట్లకు అనేక అవసరాలకు తిరగడం కాకుండా, అక్కడనే డీసెంట్రలైజ్‌చేసి, గ్రామీణబ్యాంకు, దానితో బాటు సహకార సేవా సంఘం వంటివి పెట్టి అక్కడి రైతులకు జనానికి కావలసిన ఎరువులు, ఇతర వస్తువులు పంచే పద్ధతి ఏర్పాటు చేస్తే బాగుంటుంది. గ్రామీణ ప్రాంతం ఆర్థిక దుస్థితిలో ఉంది. ఈ విధంగా చేస్తే అందరికి అందుబాటులో ఉంటుంది. ఈ విధంగా పాస్ బుక్కు ఇస్తే ఎవరికి సహాయం చేయాలో మనకు నిర్దుష్టంగా తెలుస్తుంది. ఎవరో అట్టడుగున ఉండి సహాయం పొందడానికి అవకాశం లేకుండా ఉన్న వారికి సహాయం అందించడానికి వీలుంటుంది. సంఘంలో ఉన్న అనేక దురలవాట్లు నశించడానికి కూడా అవకాశం ఉంది. మిత్రులు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానాన్ని ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

---

శ్రీ ఎం. బాగారెడ్డి:—అధ్యక్షా, ఈ తీర్మానానికి సంబంధించిన గౌరవనీయులైన మంత్రిగారు ఇక్కడ లేరు. దీనిపై చర్చ పోస్టుపోన్ చేసి తరువాత ఐటంకు వెడితే బాగుంటుంది.

Mr. Deputy Speaker:—Postponed.

Sri S. Jaipal Reddy:—Why, Sir. He is very much in Town. Now also he was seen here. Whether the Office does not inform the Minister about this or the Minister does not care the House? What is the matter we want to know?

Mr. Deputy Speaker:—He should be here as long as the House is sitting. There is no doubt about it.

It is about 1.30 p.m. and let us postpone this discussion. The same Resolutions will be taken up on the next non-official day. Now, there are few minutes left over. Mr. Janga Reddy can speak for few minutes and later he can continue his speech on the next non-official day.

శ్రీ సి. జంగారెడ్డి:—అధ్యక్షా, మిత్రులు ప్రవేశపెట్టిన తీర్మానం బాగానే ఉంది. ప్రభుత్వ పక్ష సభ్యులనుంచి అటువంటి తీర్మానం రావడం ముదావహం. పాస్‌బుక్కు అనేవి ఎన్ని రోజుల నుంచో రైతులు కోరుకునే విషయం. ప్రభుత్వం ఇటీవల ఒక పాస్ బుక్ ఇష్యూ చేసింది. అందులో ఏ విషయాలున్నప్పటికి పట్వారీలు బాగుపడుతున్నారు. రికార్డు ఆఫ్ రైట్స్ క్రింద తెలంగాణాలో ఉన్న కాసరపహాణీ ప్రకారం నెం. 11 కాలంలో పట్టాదారుగా తమ పేరు వస్తుందని ఆశపడి ఎప్పుడో అమ్ముకున్న పట్టాదారులకు డబ్బులు ఇచ్చి చేసుకున్నారు. ఇటీవల ఆర్డినెన్సు వల్ల ఉత్తరువు వచ్చిందేమిటంటే—పాస్‌బుక్‌లో ఎంట్రీ వల్లనే రైతు ప్రాపర్టీ క్రింద గుర్తించడానికి వీలులేదని ప్రభుత్వం గుర్తించింది. అటువంటప్పుడు దీనివల్ల వచ్చేది ఏమిటో నాకు అర్థం కావడం లేదు. వెనుక నైజాం కాలంలోను హైదరాబాదు ప్రభుత్వ కాలంలోనూ ఇస్తుండే పావురీ బుక్ వంటిదే ఇది కూడా అనుకోవలసి ఉంది. పావురీ బుక్ అంటే లాండ్ రెవిన్యూ రిసీటుగా కాగితం ఇచ్చే బదులు ముద్ర కొట్టి రసీదు ఇవ్వడం అవుతుంది. ఇండివిడ్యుయల్ రైతుకు ఇచ్చిన రిసీటు బుక్కు మాత్రమే. ఇందులో ఎన్నో అక్రమాలు జరుగుతాయి. చెన్నారెడ్డిగారు పెట్టిన దానివల్ల చాలా ఫలితాలుంటాయి. ఇప్పుడు అప్పు కావాలంటే అభివృద్ధి బ్యాంకుకు పోతే కనీసం 15 రోజులు పడుతుంది. నాలాంటి వానికి మూడు సంవత్సరాల క్రితం వెడితే ఇంతవరకు కాలేదు. రకరకాల కారణాలు చెబుతారు. రైతుకు మాత్రం సకాలంలో అప్పు దొరకదు. ఇందులో ప్రాపర్టీ ఎంత ఉంది, రేటు ఎంత ఉంది, ఎంతవరకు అప్పు ఇవ్వవచ్చును. ఇదివరకు ఎంత అప్పు తీసుకున్నాడు ఇవన్ని రిజిస్టరైవుటాయి కనుక ఎప్పుడు వడితే అప్పుడు కావలసిన అప్పును తీసుకోడానికి వీలుగా ఉంటుంది. ఆంధ్రలో దస్తావేజులు కుదవ పెట్టుకుని

అప్పుఇచ్చే పద్ధతి ఉంది. తెలంగాణాలో ఆ పద్ధతి లేదు. దొరికే వానికి అన్ని బ్యాంకులలోను అన్ని చోట్ల దొరుకుతుంది. ఒకే నంబరుమీద అన్ని బాంకుల నుంచి తెస్తారు. కరువు వస్తే అందరూ వచ్చి ఇంటి ముందు కూర్చుంటారు. దొరకని వానికి అసలే దొరకదు. పాస్ బుక్కు పెట్టి ఒక బాంకుకు ఎటాచ్ చేస్తే బారోయింగ్ పవర్ బట్టి లోను తీసుకోగలుగుతాడు. ఈ నాడు అప్పు కావాలంటే రైతు నానా అవస్థలు పడుతున్నాడు. అబద్ధాలాడితే కాని దొరకదు. బిడ్డ పెండ్లి చేయాలి. ఆ కారణం చెబితే ఏ బాంకు అప్పు ఇవ్వదు. బావికి ఆయిల్ ఇంజను మోటారు అంటే అబద్ధం చెప్పాలి. వాటికి రసీదులు పుట్టించడానికి కొంత కమీషను ఖర్చు పెట్టాలి. ఎరువు పేరుమీద తీసుకోవాలంటే సూపర్ వైజరు వాళ్లతో దొంగవ్రాతలు వ్రాయించాలి. పాస్ బుక్కుసిస్టం పెడితే తనకు నిర్ణయించిన బారోయింగ్ పవర్ కు లోబడి అప్పు తేలిగ్గా తెచ్చుకోగలుగుతాడు. ఎక్కువ భూమి ఉన్నవాడు ఎక్కువ అప్పు తీసుకుని మిత్తికి తిప్పుతాడంటే మాగ్జిమం లిమిటు పెట్టండి. అంతకు మించితే పర్సన్ అడిగి స్పెషల్ పర్మిషన్ తీసుకోవాలని పెట్టవచ్చును. ఈ విధంగా రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది కనుక ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను.

## ANNOUNCEMENT

re: Extension of Time for Filing Nominations to Financial Committees.

Mr. Deputy Speaker:—"I have to announce that the last date for the withdrawal of the nominations to the three Financial Committees
1-30 p. m. is extended up to 1-30 p.m, on Wednesday, the 26th March, 1980."

The House now stands adjourned till 8.30 a.m., tomorrow.

(The House, then adjourned to meet again at 8.30 a.m on 22nd March, 1980.)

CONTENTS—(Contd.)

Annual Financial Statement (Budget) for 1980-81.
Demands for Grants:

Multipurpose River Projects, Irrigation, Power Development, Minor Irrigation.

Non-Official Business:

re: (1) The Andhra Pradesh Assembly Secretariat (Independence from the Executive) Bill, 1980.

re: (2) The Andhra Pradesh Legislature Proceedings (Protection of Publication) Bill, 1979.

Non-Official Resolution:

re: Issuance of "Comprehensive Family Register".

Announcement:

re: Extension of Time for Filing Nominations to Financial Committee.